ఆంధ్ర సచిత్ర వారపత్రిక



14-3-69

40 పైసలు

సవ్యమైన పెంపకానికి రక్ష బోర్న్‌విటా శక్తి!



ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటలల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు.

రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో, పాలు, మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము, మరి దీనిని తయారుచేసేవారు—క్యాడ్‌బరిస్



శక్తి, ఉత్సాహం—మరియు రుచికోసం క్యాడ్‌బరిస్ బోర్న్‌విటా!



డేటైమ్
డేట్ టైమ్
లక్ష్మీస్
బాలరీనా
వాయిల్స్

నిత్యం ధరించేందుకు, అన్ని సందర్భాలకు అనుగుణమైనవి. అందమైనవి. లక్ష్మీస్ బాలరీనా వాయిల్స్.

తేలికైనవి. ముడతలు పడనివి, అద్భుతమైన డిజైన్లు.

లక్ష్మీస్ బాలరీనా వాయిల్
బాలరీనా—వాయిల్స్‌లో సాటిలేనిది.

ది
లక్ష్మీ మిల్స్
కంపెనీ లిమిటెడ్
కోయంబుత్తూరు

ప్రశస్తమైన వస్త్రాలకు పెట్టింది పేరు

విక్రయానికి ఏజెంట్లు:
వెంకటేశ్ వస్త్రాలయ
మద్రాసు-1
రాఘకో స్వదేశీస
కోయంబుత్తూరు.
రిటెయిల్ షో రూమ్:
17/93 ఓపనకర స్ట్రీట్
కోయంబుత్తూరు.

Criterion - LM2139/TE

దొంగుజాడల్లో నడుస్తూ యెంతో నిష్పాదయత కలిగిన యిల్లాలు. ప్రేమ వివాహమా? అని వ్రాశారు శ్రీ రామ్మూర్తిగారు. "కాదండి."

మంచితనం, మానవత్వం వీటికి మారు పేరుగా బొంబాయిలో ముప్ఫై సంవత్సరాలు వుండి ముంజంజ వేసిన మా మామగారూ, అత్తగార్లకు నేను నా కృతజ్ఞతలు యేవిధంగా తెలుపుకున్నా సరిగావు శ్రీ రాజా తండ్రి కోరికని గుర్తు చేసిన వెంటనే సగోత్రం అనే విషయానికి ప్రాధాన్యత యివ్వకుండా కన్యాదానం చేసిన మా అన్నయ్య (భవానీశంకరం) శ్రద్ధ తీసుకురాకపోయినట్లయితే యిద్దరిపట్లా కృతఘ్నత చూపినట్లే అవుతుంది. ద్రావిడులందరూ (నాకు తెలిసిన) ఈ ప్రశ్నవేసి, మా అత్తనీ, మామయ్యనీ, శ్రీ రాజానీ పత్రికాముఖంగా పరిచయం చేయగల్గే అవకాశం కల్పించారు నా కృతజ్ఞతలు.

అమూల్యమైన పత్రికలో యీ కొంచెం వేసినాకు వచ్చే ప్రశ్నలకి సమాధానం యివ్వగలిగే అవకాశాన్ని కల్పించిన పత్రికా సంపాదకులకు నా మనః పూర్వక కృతజ్ఞతాంజలి.

— శిఖా వెంకటరమణ.

వ్యాసాలు

నేను వ్రాసిన "కాన్వెంటు చదువులే క్రమబద్ధమైనవి" అన్న వ్యాసాన్ని విమర్శిస్తూ వ్రాసిన ఉత్తరాలని నాలుగింటిని, ఒక వ్యాసాన్నీ (యింతవరకూ) చదివాక యిది వ్రాస్తున్నాను.

మనలో చాలామంది ఒకప్రక్క ఇంగ్లీషు చదువులని విమర్శిస్తూనే మరొకప్రక్క మన పిల్లలని కాన్వెంట్స్‌లో చేర్పిస్తున్నాం. ఈ విషయం 'ఎడ్మిషన్' జరిగేరోజు కాన్వెంట్సులో వున్న 'క్యూ' (పేరెంట్స్) చూస్తే తెలుస్తుంది! నాలుగేళ్ళ క్రితం లక్నోలో ఆచార్య కృపలానీగారు ఇల్లస్ట్రేటెడ్

> ## రచయితలకి మనవి
>
> కొందరు తాముచేసిన ఫలానా రచనలు సిద్ధంగా ఉన్నవనీ, పరిశీలనకి పంపవలసిందీ లేనిదీ తెలుపవలసిందని రాస్తున్నారు.
>
> రచనలు సిద్ధంగా ఉన్నవారు ఈ విధంగా కనుక్కోకుండానే మాకు వాటిని పరిశీలనకోసం పంపవచ్చును! వ్రాత ప్రతులకి సంబంధించిన నిబంధనలు తరచు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తూనే ఉంటాము.
>
> అసంపూర్ణ రచనలని గురించి మాకు రాయవద్దని మనవి!
>
> సంపాదకుడు
>
> ఆంధ్రసచిత్ర వారపత్రిక

ఉత్తరాలు

వీక్లీలో ఆర్టికల్ వ్రాస్తూ ఈ పొలిటీషియన్స్, ఈ గవర్నమెంటు ఉద్యోగులు వీళ్ళంతా బేసిక్ విద్యా విధానాన్ని పైకి తెగమెచ్చుకుని, ప్రసంగిస్తూ వుంటారు. కానీ వీళ్ళే నా దగ్గరకి వాళ్ళ పిల్లలకి ఫలాని పబ్లిక్ స్కూల్లో లేదా కాన్వెంటులో సీటుకోసం రెకమెండ్ చెయ్యమని అడుగుతూ 'యూ సీ, దీస్ స్కూల్స్.....' అని మొదలు పెడ్తారు రహస్యంగా' అని అన్నారు నేను చెప్పిన కాకాహోటల్—రెస్టారెంట్ సామ్యం ఎవరు గ్రహించక పోయినా ఒక్క సోదర పాఠకుడు గ్రహించారు!

ఆ నన్ ఆపాప తలని అలా గోడకేసి బాదటం దారుణం! కొంతమంది చేతికి ఆరోవేలుకూడా వుంటుంది. అయితే చేతికి ఎన్ని వేళ్లన్న ప్రశ్న వస్తే దానికి జవాబు అయిదనే. ఆరోవ్రేలు సృష్టిలో అరుదు కాబట్టి!

మన భారతీయులకి విశాలదృక్పథం వుందన్నారు మత విషయాల్లో అందరూ. 'క్రిస్టియన్స్ నడిపే పాఠశాలలైతే మరీ ఘోరం' అని జానకీదేవిగా రన్న మాట ఎంతవరకూ మతసామరస్యానికి దోహదం చేస్తుందో మన అంతరాత్మలకి బాగా తెలుసు!

నేను వ్రాసినది అతిచిన్న గ్రామాల్లో వున్న ఎలిమెంటరీ స్కూళ్ళన్ని గురించి, తాలూకా, జిల్లాలో వున్న వాటిగురించీను ఆరు సంవత్సరాల క్రితం, అనంతపురం జిల్లాలోని రెండు ఎలిమెంటరీ స్కూల్సులో పాలపిండితో తయారు చేసిన పాలు త్రాగి నలభైమంది చని పోయారు కారణం ఆ పాలలో బల్లి చచ్చిపడి వుండింది ఎవరో అంతదూరం నుండి శ్రమతీసుకుని, ఏర్‌టైట్ కంటెయినర్స్‌లో, ప్యాక్‌చేసి పంపించిన పాలపిండిని, సరిగ్గా కాచి, పొయ్యలేని ఈ తత్వాన్నేమనాలి? అలాంటి చోటికి పిల్లలని పంపటానికి మనసెలా ఒప్పుతుంది?

కాన్వెంటు చదువులు అందరికీ అందని ద్రాక్షపళ్ళే ఎవరు కాదన్నారు? "అదే డబ్బు యిక్కడా పోస్తే అది మధ్య నున్నవాళ్లు స్వాహా చెయ్యకుండా వుంటే. ....." ఇది యిప్పట్లో జరుగదేమో!

ఇందుమతీ పట్నాయక్.

ముఖచిత్రం

కె ఆర్. విజయ ముఖచిత్రంతో వెలువడిన 21—2—69 వ సంచిక నాకెంతో నచ్చింది.

కథలలో జి. చిరంజీవి గారి 'తెరలు' అద్భుతంగా ఉంది. పుణ్యానికి పోతే పాపం ఎదురయినట్లు, పాపం పార్వతి జీవితం లో చిగురిస్తున్న ఒక్క చిగురు కమల పెళ్లి ప్రస్తావనతో మాడి పోయింది.

వై. ఎస్. కుమార్ బి. ఎస్ (విజయవాడ)

మనవి

అనివార్య కారణాలవల్ల ఈ వారం "జయలలితతో ఇంటర్వ్యూ" వెయ్యలేక పోతున్నాము. సం॥

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 14—3—'69

కీలకనామ సం॥ ఫాల్గుణమాసం బహుళ ఏకాదశి

సంపుటము : 61 సంచిక : 29

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టివీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం
నటి షావుకారు జానకి


కిరసనాయిలు ధర హెచ్చింది కట్టెలు, కుంపట్లే గతి!
బడ్జెట్లూ— ప్రజలు
చిన్నగ్రేడియో ఇప్పుడు కొనుక్కోలేము
ఎరువుల మీద పన్ను
'టీ'కి పన్నుతో దుకాణి పంచదార ధర పెరిగింది!
ఇది హంసతూలికా తల్పం కాదు!
బీహార్ సంయుక్త మంత్రివర్గం
రెట్టింపు మెజారిటీ
నిక్సన్
నేను నీ తోనే వున్నాను

కాంగ్రెసుపార్టీని ఉద్ధరించేవారెవరు?

ప్రధాని గుల్జారీలాల్‌నందా కాంగ్రెసుని పునరుద్ధరించటానికి నిశ్చయించుకున్నారు. కాంగ్రెసు పార్లమెంటరీ సభ్యులలో పురోగమనవాదులతోసహా అటువంటి కొందరితో ఆయన ఒక సమావేశం ఫిబ్రవరి 26 వ తేదీకి (ఈలేఖ 25 న వ్రాయబడినది) ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశంలో ఈమధ్య జరిగిన ఎన్నికల ఫలితాలనీ వాటి పరిణామాలనీ పరిశీలిస్తారుట. పరిశీలించి, దేశాన్ని సమైక్యంగా ఉంచటానికి తీసుకుపోగలిగినబలం కాంగ్రెసుకి ఎలా వస్తుందో తెలుసుకుంటారుట.

అమ్రోహా, ఫరూకాబాదు, రాజకోట్

తాము 1962 నుంచీ కాంగ్రెసుని హెచ్చరిస్తున్నట్లు లాలాగారు సెలవిచ్చారు. అప్పుడే తాము కాంగ్రెసుపార్టీకి కావలసిన సూచనలని చేశామన్నారు. అమ్రోహా, ఫరూకాబాదు, రాజకోట్‌లలో కాంగ్రెసు ఓడిపోవడం గురించి ఆయన తయారుచేసిన నివేదికని అందరికీ పంపించారు కాని దానిమీద చర్చ అంటూ జరగలేదు. 1967 ఎన్నికలమీద వారు మరొక నివేదిక వంటిది తయారుచేశారు. దానిని అందరికీ పంచారు. దాని విషయమయి కూడా సరయిన చర్చ ఎవరూ తీసుకొనలేదని లాలాగారు అంటున్నారు.

మరిచిపోయిన దేశం

1967లో జరిగినది ఘోరమయిన అనుభవం అన్నారు శ్రీ నందా. అంతకన్నా ఘోరం ఆయనని దేశం మరిచి పోవటమే (వారు రెండుసార్లు భారతదేశానికి ఏక్టింగ్ ప్రధాన మంత్రిగా పని చేశారు) లాలా గుల్జారీలాల్ నందా కార్మిక నాయకులుగా ప్రారంభించారు. ఐ. ఎన్. టి. యు. సి.ని సృష్టించారు. తర్వాత ప్రణాళికా సంఘం సభ్యులయ్యారు. ఆ తర్వాత కాబినెట్ స్థాయి మంత్రి అయ్యారు. మళ్లీ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులయ్యారు, ఆ తర్వాత ఆంతరంగిక వ్యవహారాల మంత్రిగా శ్రీయుతులు నెహ్రూ, లాల్ బహదూర్‌ల తర్వాత ఏక్టింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారు.

సాధువులు, మహాత్ములు

ఆయన పురోగమన వాది. అందుచేతనే 'సాధువుల, మహాత్ముల' వెంట తిరుగుతారు. ఇటువంటి వారిని రష్యాలో తిండిపోతులంటారు. గోసంరక్షణ ఉద్యమంలో ఇరుక్కుని పదవిచ్యుతి పొందారు. మూడవ పంచవర్ష ప్రణాళికకి శ్రీ నందాగారు 'సాధువుల, మహాత్ముల' ఆశీర్వాదాన్ని ఇప్పించారు అందుకనేనేమో మనదేశం వీరిలాగే యాచనకి పూనుకుంది. (ఇక జోస్యుల సంగతి సరేసరి. వారి ఆస్థాన జ్యోతిష్కులు హవేలీరామ్ పేరు పార్లమెంటులో కూడా మోగింది.)

మార్వారీలకి అభయం

లాలాజీ పెద్ద సోషలిస్టు. అందుకనే అప్పటి ఆర్థికశాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు కొంత సోషలిస్టు నాటకం ఆడటం మొదలుపెట్టగానే బాబూ సత్యనారాయణసిన్హాతో కలిసి కలకత్తాకి వెళ్లి అక్కడి మార్వాడీ సేట్లకి అభయం ఇచ్చారు. విమానాశ్రయంలోకి దిగగానే ఒక బిర్లా కారు ఎక్కి వెళ్లిపోయారు — పశ్చిమబెంగాలు కాంగ్రెసు ముఖ్యమంత్రిని పట్టించుకోకుండా.

ఎవరో అన్నారు: సోషలిజం అంటే ఎవరికీ స్వంతంకాని ఉత్పత్తి, అహంకారం లేని కార్యాచరణ, ఏ ఒక్కరి ఆధిపత్యం లేని అభివృద్ధి, అని. మరోవిధంగా చెప్పాలంటే భూమి, పెట్టుబడి సామాజికం అవటమే దీనికి కార్మికుల ఐకమత్యం అత్యవసరం.

మనదేశంలో కార్మికోద్యమాల చరిత్రని పరిశీలిస్తే యూనియన్ల మధ్య విరోధాలకి లాలాజీ ఎంత సాయపడ్డారో తెలుస్తుంది.

లంకాషయిర్‌కి లాభమా?

బ్రిటిషువారు కార్మికోద్యమాలని నెలకొల్పినప్పుడు వారిని ఎందరో ఖండించారు. ఇక్కడ నిర్ణయించబడ్డ వేతనాలు మరీ ఎక్కువ, అందువల్ల లాంకాషయిర్ మిల్లులకి లాభం అన్నారు. ఈ విమర్శలు ఉద్యమానికి అడ్డుపడలేదు. సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సభ్యులలో ఒకరయిన శ్రీ జోషీ పార్లమెంటులో 'లేబర్' తరఫున సభ్యులు కూడా అయ్యారు. కాలక్రమేణ 'ఇండియన్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్' అనే అఖిల భారత సంస్థ ఒకటి ఏర్పడింది. ఇంతలో భారత కమ్యూనిస్టు పార్టీ ఈ సంస్థని చేజిక్కించుకుంది. వారిని ఆ సంస్థ నుంచి తప్పించి వెయ్యటానికి ప్రయత్నించే బదులు లాలాజీ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనే సంస్థని సృష్టించారు. జయప్రకాశ నారాయణగారు హింద్ మజదూర్ సభ అనే సంస్థని నెలకొల్పారు. ఈనాడు ఒక్క స్వతంత్ర పార్టీని మినహాయించి ప్రతి పార్టీకి ఒక కార్మికశాఖ ఉంది. ఇంకొక విధంగా చెప్పాలంటే శ్రీ నందా కార్మికోద్యమంలో చీలికలకి ఎంతో తోడ్పడ్డారు.

బొమ్మరిల్లు

లాలాజీ పరిపాలనా దక్షత ఏమాత్రంగా ఉంది? వారు ఢిల్లీ మెట్రోపాలిటన్ కవున్సిల్ అనే బొమ్మరిల్లుని కూడా సృష్టించారు.

చైనా దురాక్రమణ తర్వాత శ్రీ నందా గారికి మూడవ పంచవర్ష ప్రణాళికని ఎలాగయినా రక్షించాలనే పట్టుదల ఏర్పడింది. అభివృద్ధి అంటేనే రక్షణ అనే నినాదాన్ని లేవదీశారు. దీని ఫలితంగా పన్నుల భారం అధికం అయింది— 600 కోట్ల రూపాయలు. ఈ భారం మనమీదనుంచి ఇంకా తొలగలేదనే అనాలి

నెహ్రూ నినాదాలు

కాంగ్రెసు అపజయాన్ని పరిశీలిస్తే,

కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, సంయుక్త సోషలిస్టుపార్టీల సోషలిజమ్ అర్థం లేకుండా పోయిందని తేలిపోతుంది సోషలిస్టు పార్టీల గాలితీసి వెయ్యటానికి శ్రీ నెహ్రూ సోషలిజమ్ వినాదాలు లేపారు. ఆయనకి కమ్యూనిజమ్ అంటే ఎప్పుడూ ఇష్టం లేదు మిశ్రమయిన ఆర్థిక పరిస్థితి ఉండాలని ఆయన నమ్మారు. సరే, సోషలిజమ్ తర్వాత ప్రణాళికలు వచ్చాయి. వీటివల్ల మనుష్యులమధ్య తారతమ్యాలు పెరిగాయి. భారత ప్రణాళికల పితరులు తాతా, బిర్లాలు. 'డిఫెసిట్ ఫయినాన్సింగ్' అనే ఉపాయం ద్వారా ద్రవ్య సృష్టికి తోడ్పడినవారూ వీరే. మూడు ప్రణాళికల తర్వాత భారత దేశంలో 'పెద్ద వ్యాపారు'లనే తెగ ఏర్పడింది. ఇక కాంగ్రెసు ఏమొహంతో సోషలిజమ్ గురించి మాట్లాడగలదు? లాలా గుల్జారీలాల్‌నందా మంత్రిగా ఉండి ఉంటే శ్రీమతి గాంధి విధానాలను పొగడే వారే.

భావి కర్తవ్యం?

ఈ మధ్య జరిగిన ఎన్నికల ఫలితాలని పరిశీలిస్తే — పశ్చిమ బెంగాలులో కమ్యూనిస్టులని మినహాయించి — ప్రజలకి పార్టీల మీద నమ్మకం పోయిందని తెలుస్తుంది. మదరాసులో ద్రా. ము. క; కేరళ, బెంగాలులో కమ్యూనిస్టులు కాంగ్రెసుకన్నా ఎక్కువ ప్రజాదరణ కలిగి ఉన్నాయి లాలాజీ ఇప్పుడు కాంగ్రెసు కమ్యూనిస్టు సిద్ధాంతాలని స్వీకరించాలంటారా?

కొత్త వర్గం, లేక వర్ణం

నెహ్రూగారు వర్ణ, వర్గ రహిత సమాజం గురించి కలలు కన్నారు. ఈ సమాజంలో వి ఐ పి. లేక అతి ముఖ్య వ్యక్తి అనబడేవారి వర్గం ఒకటి ఏర్పడింది. వీరిని దేశంలోని పేద ప్రజలంతా పోషిస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నంత కాలం లాలాజీ అ. ము. వ్య. లే బ్రిటన్‌లో ఒక కార్మికుడు తన ప్రధాన మంత్రిని చూడాలంటే అది అంత అసాధ్యమయిన పనికాదు. మన దేశంలో ఒక ఉపమంత్రి గారిని ఎవరయినా చూడాలంటే అది పెద్ద పని. సాధారణంగా సైకిలే ఎక్కటానికి నోచుకోనివారు మంత్రులు కాగానే దిగుమతి అయిన పెద్ద కారులో తప్ప ప్రయాణం చెయ్యమంటున్నారు. ప్రతి రోజూ పత్రికా సమాచార కేంద్రం ఎన్నో అవిష్కరణలకి ఆహ్వానాలని వివిధ విలేఖరులకి పంపుతూ ఉంటారు. ఇటీవలే న్యూఢిల్లీలో ఒక టికెట్టు ఆఫీసుని ఒక అ. ము. వ్య. ఆవిష్కరించారు. రిపబ్లిక్ దినోత్సవం నాడు దీపాల కోసం ఢిల్లీలో 32 లక్షల రూపాయలని ఖర్చు చేశారు. ఇది ఎవరి సొత్తు?

లాలాజీ ఈ వేడుకలు వద్దని ఎప్పుడయినా అన్నారా? (వాటిలో పాల్గొన్నారు)

జయప్రకాశనారాయణగారు భారతదేశం సమస్యలని సమావేశాలద్వారా పరిష్కరిద్దామని చూస్తున్నారు. శ్రీనందా పురోగమనవాదుల సహాయంతో ఈపని చేద్దామని చూస్తున్నారు. శుభం! ●

ఆటలు

అధికారులు వాస్తవికదృష్టితో పథకాలని రూపొందించాలి

లాహోర్‌లో పాకిస్తాన్ ఏర్పాటు చేస్తున్న అంతర్జాతీయ టోర్నమెంట్‌కి ఒక బృందాన్ని పంపాలన్న ఇండియన్ హాకీ ఫెడరేషన్ తీర్మానాన్ని భారత ప్రభుత్వం నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి. ఆ పర్యటనని ఆమోదించక పోవడానికి పాకిస్తాన్‌లోని కల్లోల పరిస్థితులే కాక బృందంలోని సభ్యుల ఎన్నిక కూడా కారణం అనాలి.

ఒలింపిక్స్‌లో ప్రపంచ హాకీ బిరుదుని ఇండియా పోగొట్టుకుని యింకా అయిదు నెలలు కూడా కాలేదు. అప్పుడే జాతీయ బృందాన్నొకదాన్ని తయారు చేయడం, అందులో ఇంతకుముందు ఒలింపిక్ పోటీలలో పాల్గొన్న ఉత్తమశ్రేణి ఆటగాళ్లు లేకపోవడం, కొత్త బృందానికి శిక్షణ, తదితర సదుపాయాలు సంతృప్తికరంగా లేవని ప్రభుత్వ వర్గాల అభిప్రాయం.

బృందం ఎన్నిక ఎంతో పకడ్బందీగా జరగాలి ఏది ఏమైనా జట్టు పరిస్థితి అసంతృప్తికరంగా ఉందని ప్రభుత్వం అభిప్రాయ పడటం ఒకందుకు మంచిదే అయింది.

ఇండియా కొత్త బృందాన్ని తయారు చేయడానికి వ్యవధి పడుతుంది ఇంత తక్కువ వ్యవధిలో అతి స్వల్పమైన తర్ఫీదుతో మరొక అంతర్జాతీయ పోటీకి ఇండియన్ హాకీ ఫెడరేషన్ ఇంకో బృందాన్ని పంపడానికి తొందర పడటం మంచిది కాదు.

హాకీలో ఇండియా పాకిస్తాన్‌లు పోటా పోటీలుగా ఉంటాయి. ప్రస్తుతం పాకిస్తాన్‌లోని పరిస్థితి యిలాంటి పోటీకి అనుకూలంగా లేదు. క్రికెట్ పర్యటనని కూడా రద్దు చేసుకునేందుకు చర్చలు జరుగుతున్నాయి.

పాకిస్తాన్‌కి హాకీ పర్యటనని రద్దు చేయడానికి, పర్యటనకి మేనేజర్‌గా ఎన్నికైన స్క్వాడ్రన్ లీడర్ భోలా కూడా తమ ఆమోదాన్ని తెలిపారు. సరైన తర్ఫీదు, కావలసినంత సమయం లేకుండా అంతర్జాతీయ పోటీలకి సన్నాహాలు చేయటం అన్నది కాలాన్ని, శ్రమని వ్యర్థం చేయడం తప్ప మరొకటి కాదు. కాబట్టి ఆటలకి సంబంధించిన అధికారులు వాస్తవిక దృష్టితో ఆలోచించి పథకాలని రూపొందించాలి.

— కె ఎస్ నరసింహన్

వినయవతి ఆఖ్యాయిక



క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమల రామచంద్ర

మృగాంకదత్తుడు చెప్పిన మంత్రగుప్తుని కథను మంత్రి కుమారులంతా విన్నారు. చిత్రకథుడు మృగాంకదత్తునితో ఇలా అన్నాడు '

దేవ, సంపదలకు స్థానమయిన తక్షశిల అనేనగరం ఉన్నది. దానిని చంద్రాక్షుడనే రాజు పాలించేవాడు. అతడు ధర్మానికే భూషణం. మనిషి అతని భార్య పేరు అచలప్రభ. ఆమె అచలలాగ క్షమాగుణం గలది.

అతనికి కుమారులు లేరు. అందువల్ల అతడు పుత్రకాముడై శ్రీదేవిని నిత్యం నూటఎనిమిది తామరపూలతో పూజించి, ఆ పూలతో హోమం చేశాడు. ఈ విధంగా వ్రతంగా నూటఏడు నాళ్ళు హోమం చేశాడు. నూట ఎనిమిదవనాడు శూరుడయిన ఆరాజు తన హృదయపద్మాన్ని గుండె నుంచి చీల్చితీసి హోమాగ్నికి సమర్పించాడు.

ఖడ్గధారమీద నివసించే శ్రీదేవి అతని సాహసానికి సంతోషించి అతనికొక కుమారుణ్ని అనుగ్రహించింది. అతడు సకల రాజులకు శిఖరుడవుతాడని చెప్పింది. శ్రీదేవి వరంతో పుట్టిన అతనికి తండ్రి పుష్కరాక్షుడు అని పేరు పెట్టాడు పెద్దవాడు కాగానే తండ్రి అతని తన స్థానంలో నెలకొల్పాడు. అప్పుడు అతను సిరిచేతి అద్దంలాగ సిరి ప్రతిబింబంతో వెలిగిపోయాడు.

పుష్కరాక్షుడు ఒకనాడు వేటకు వెళ్ళాడు ఒకచోట ఒక వింతను చూచాడు. ఒకపాముల జంట, దానిపక్కనే ఒక ఒంటె కనిపించాయి. ఒంటెను చూచి పాములజంట భయపడిపోతూ వుంది అతనికి ఎందుకో పాములజంట భయం పోగొడదామని దయ పుట్టింది. విల్లు ఎక్కుపెట్టి ఒంటెమీదికి ఒక బాణం ప్రయోగించాడు

ఆ ఒంటె ఒక దివ్య పురుషుడు. బాణం తగులగానే ఒంటెరూపం వదలి గగనచారిరూపం వచ్చింది. అతడు రాజుతో ఇలా అన్నాడు: "పుష్కరాక్ష, నీ అనుగ్రహంవల్ల నేను శాపం నుంచి విముక్తి పొందాను. నీ ఉపకారానికి ప్రత్యుపకారంగా నీకొక మేలు కలిగిస్తాను.

''రంకుమాలి అనే విద్యాధరునికి తారావళి అనే విద్యాధర వనిత భార్యగా వుండేది. ఆమె అమృతకిరణుడైన చంద్రునికి రోహిణిలాగ ప్రియురాలు ఆమె అతనిని స్వయంగా వరించింది. దానికి ఆమె తండ్రి కోపగించి 'నీకు భర్తతో వియోగం కలుగుగాక!'అని శాపమిచ్చాడు. ఆమె ఆ శాపంతో మందనుంచి విడిపోయిన పెంటిలేడిలాగా అడవులలో తిరిగింది.

"అలా తిరుగుతూ తిరుగుతూ సురభికాననం ప్రవేశించింది. అక్కడ ఆమె తుమ్మెద రూపం ధరించి, ఝుమ్మంటూ రొదచేస్తూ తిరిగింది ఆ రొదలు ఆమె వియోగ విలాపాలా అన్నట్టువుండేవి. ఆమెలో దాగిన భర్తబీజం ఒక నేరేడు పూవుమీదికి జారింది. నేరేడు పండులో కన్యకగా రూపొందింది

''విజితాసువు అనే ఒక మహాముని ఒకనాడు ఆ సురభిఅరణ్యానికి పళ్ళు దర్భలకోసం వచ్చాడు అతనికి బాలిక రూపొందిన నేరేడుపండు దొరికింది. మొదట ఆశ్చర్యపడ్డాడు. తర్వాత దయ కలిగింది ఆ పండు

లోని బాలికను తన కుమార్తెలాగా పెంచాడు. ఆమెకు వినయవతి అని పేరుపెట్టాడు.''

''వినయవతి యుక్తవయస్కురాలయింది ఒక మారు నేను ఆ దారిని ఆకాశమార్గంలో వెళ్ళుతూ, ఆ ముని ఆశ్రమంలో నవ యవ్వనురాలయిన వినయవతిని చూచాను. ఆచక్కని కళ్ళు గలదానిని అపహరించుకొని పోవడానికి ప్రయత్నించాను, పొగరుతో.

''విజితాసువు ఇది చూచాడు. 'ఓయీ, నీవు రూప గర్వంతో నా కుమార్తెను అపహరించదలచావు నీవు వెంటనే ఒంటెగా మారిపో' అని శపించాడు నేను అతని కాళ్ళమీదపడి శాపాంతం ప్రసాదించమని వేడుకొన్నాను.

''పుష్కరాక్షుడనే రాజు నిన్ను బాణంతో కొడతాడు. అప్పుడు నీకు స్వస్వరూపం వస్తుంది. అతడే వినయవతికి భర్త అవుతాడు'' అని ముని శాపవిమోచనం తెలిపాడు. 'నాకు ఈ విధంగా నీనుంచి శాపం తీరింది నీకు శుభం కలుగని!' అని అంటూ అతడు ఆకాశానికి ఎగిరి వెళ్ళిపోయాడు.

పుష్కరాక్షుడు అడవినుంచి పట్టణానికి తిరిగి వెళ్ళాడు. విద్యాధరుడు చెప్పిన వినయవతిని తలుచుకొని అతనికి ఒళ్ళు తపించి పోయింది. రాజ్యభారాన్ని మంత్రులకు అప్పగించి మునికన్యకను వెదుక్కుంటూ అడవులకు బయలు దేరాడు.

విజితాసువు ఎక్కడవున్నాడో అతనికి తెలియదు. ఎంతోకాలం వెదుకుతూ పోయాడు. గౌరీదేవి వరంతో సముద్రం కూడా దాటి సిద్ధ తపోవనం చేరి అక్కడ విజితాసు మహామునిని దర్శించి, అతనికి నమస్కరించాడు. మహాముని ఇలా అన్నాడు.

''పుష్కరాక్ష, ఈమె పూర్వజన్మలోను నీ భార్యే. మన్మథుని విజయపతాకవలెవున్న ఈమెను స్వీకరించు ఈమె పూర్వజన్మ వృత్తాంతం చెబుతాను విను.

పూర్వం తామ్రలిప్తిలో ధర్మసేనుడనే వర్తకుడు వుండేవాడు అతని ఇంట్లో ఒకమారు దొంగలు పడి అతనిని బాగా చితకగొట్టి ఉన్న ధనమంతా తీసుకొని పారిపోయారు దొంగల దెబ్బలకు అతని దేహం జర్జరీభూతమయింది అతనికి దీర్ఘవ్యాధి పట్టుకుంది. ఇక బతికే ఆశ వదలుకుని, భార్యతోపాటు అగ్ని ప్రవేశం చేశాడు. అగ్ని ప్రవేశం చేసేటప్పుడు ఆకాశంలో ఎగురుతున్న హంసల జంట అతనికి కనిపించింది అతడు దానిపైనే చూపు నిలిపి, దానినే ధ్యానం చేసుకుంటూ ప్రాణాలు వదిలాడు.

ప్రాణాలు వదలిన పిదప వెంటనే రాజహంసల జంట అయిపోయారు. అంతిమసమయంలో దేహం, జీవనూ వేరవుతున్నప్పుడు మనస్సు ఏ వస్తువుల మీద లగ్నమవుతుందో, ఆరూపం జీవులకు వస్తుంది సుమా!

ఆరాజహంస తన ప్రియురాలితోపాటు తామరలు విచ్చిన సరోవరాలలో అలల ఉయ్యేలలో ఊగుతూ ఒయ్యారంగా తిరిగేది. బంగారు తామరల తూళ్ళ మధ్య దూరి మెడవంచి తామర తూళ్ళతో గోక్కుంటూ మెడవంపులతో మరింత అందం చిలకరించేది. వాన కాలంలో మేఘాలు, గాలులువల్ల అవి విడిపోతూ, మళ్ళీ దైవవశాత్తు కలుసుకుంటూ, అవి ఇలా విషామృతాలమధ్య ఎంతోకాలం గడిపాయి.

ఒకమారు ఒక బోయవాడు వలపన్నాడు. మగ రాజహంస పొరపాటున ఆ వలలో చిక్కుకుంది హంసి ఇది చూచింది. తన ప్రియతముణ్ణి విడిపించుకొనడానికి ఒకడపాయం చేసింది

దగ్గరలో ఒక కోతి చెట్టుమీద నిద్రపోతూంది. దాన్ని లేపి వలతాడులాగిపారేసేటట్టు చేయాలి. వల తాడును వేటకాడు చెట్టుకు బిగించి కట్టాడు. వేటకాడు దగ్గరవుంటే ఇది కుదరదు అందుకోసం అతనిని దూరంగా వెళ్ళేట్లు చేయాలి. ఇలా హంస ఆలోచించి, దూరంగా ఎగిరిపోయి ఒక రాజకుమారుని మణి హారాన్ని ముక్కుతో కరచుకొని వచ్చింది వేటకాడు చూస్తుండగా దూరంగా దానిని జారవిడిచింది.

వేటకాడు మణిహారం చూచాడు. దానిని తీసుకొందామనే ఆశతో అక్కడికి వెళ్ళాడు. ఇంతలో హంస నిద్రపోతున్న కోతికళ్లను చంచువుతో పొడిచింది. ఆ దెబ్బకు తాళలేక కోతి నిప్పు మంటలు కమ్ముకున్నట్టు బొబ్బరిస్తూ ఏమీతోచక, కలువ రేకులు తెంపివేసినట్టుగా వలతాటినీ, వలనూ ముక్కలు ముక్కలుగా చేసింది.

రాజహంస వలనుంచి తప్పించుకొంది. రాజహంసి దానిని కలుసుకొన్నది. వేటగాణ్ణి మోసగించింది. రెండూ మరొక తామరకొలనుకు వెళ్లి తలదాచుకొన్నాయి.

హంసి జారవిడిచిన రత్నహారాన్ని తీసుకొన్న వ్యాధుడు దానిని అమ్ముదామని సమీపంలోవున్న నగరానికి వెళ్లాడు. రత్నహారం పోగొట్టుకొన్న రాజపుత్రుడు దూరంనుంచే చూచాడు, రత్నహారాన్ని చేతో పట్టుకొని వస్తున్న వ్యాధుడిని అతనికి సందేహం కలిగింది వ్యాధుడు ఇది కనిపెట్టాడు అతని కాళ్ళు తడబడ్డాయి చేతిలో వున్నది దొంగ సొత్తు కదా! రాజకుమారుడు సందేహంగా ఎరిగే అతనిని పట్టుకొని, రత్నహారం పరిశీలించాడు, అది తనదేనని తెలిసింది. లోభంతో ఉన్నది కూడాపోతుంది ఇది లోకసహజం. రాజకుమారుడు అతనికి కారాగారవాస శిక్ష విధించాడు

మరొక తామరకొలను చేరిన హంసల జంటలోని హంస ఒక కమలాన్ని ముక్కున కరచుకొని ఆకాశంలో ఎగురుతూ వెళ్ళుతూంది. దానిని ఒక బోయ చూచాడు. విల్లు ఎక్కుపెట్టి బాణం వదిలాడు ఆ దెబ్బకు హంస చంచువునుంచి కమలం జారి గంగా తీరంలో కుండాదుడనే మహాముని పూజచేస్తున్న శంభులింగంపై ఛత్రంలాగ పడింది. హంస ప్రాణాలు కోల్పోయి కిందపడింది దానిని వేటకాడు తీసుకొనిపోయాడు హంసి కుండాదుని సమీపంలో పడింది కుండాదుడు ఆ హంసిని శివునికి నైవేద్యంగా సమర్పించాడ

''పుష్కరాక్ష మహారాజా, ఆ హంసవు నీవే. నీవు పట్టుకొన్న తామరపూవు శివార్చనకు ఆకాశం నుంచి పడడంవల్ల నీవు ఈ జన్మలో మహారాజువయ్యావు. శివునికి నివేదించడంవల్ల నీ పెంటెఅయిన హంసి విద్యాధరి అయింది ఆ విద్యాధరియే ఈ కన్య వినయవతి, అంత్యకాలంలో ప్రాణులు ఏమి భావిస్తారో వారిగతి తర్వాత తత్సదృశంగానే వుంటుంది. దీనికి మరొక దృష్టాంతం చెబుతాను విను

ఏకలవ్య అనే నగరం వుంది. దానిలోని స్వయం భూదేవాలయంలో ఏణికర్ణుడనే ముని జపంచేస్తూ వుండేవాడు. ఆ దేవాలయంలో రూపవతి అనే దేవదాసి వుండేది ఆమె మంచి యవ్వనంలో వుండేది. తదనుగుణంగా విలాసాలు వుండేవి. ఆమె సవిలాసంగా దేవాలయానికి వస్తూ, స్వయంభూదేవునికి చామర సేవ చేసేది. ఆ చామరాల గాలికి ముని అక్షమాలలు చెదరిపోయేవి. అతడు కనుబొమలు ముడిపెట్టి కోపంతో భయంకరంగా చూచేవాడు.

''రూపవతి ఒకమారు అతనితో ఇలా అన్నది 'మహామునీ ఏకాగ్రతతో జపం చేయి. శుభాశుభ విషయాలపై బుద్ధిపోయి, మునులకు మనస్సు వికారం కావడం, ఈ సంసారంపై భ్రాంతి కలుగడం వుంటూనే వుంటాయి. నీ నిర్మలం, స్వచ్ఛం అయిన మనస్సును క్రోధమనే పొగతో నల్లగా అయ్యేటట్టు చేయవద్దు. జపయజ్ఞంలో వున్న వాడివి, దానిలోనే మనస్సు లగ్నం చేయి

''నేను పూర్వ జన్మలో వణిక్పుత్రికను. కన్యగా వున్నప్పుడు జన్మ పర్యంతం బ్రహ్మచారిణిగా వుంటానని ప్రతిజ్ఞ చేశాను. నాకు యవ్వనం వచ్చింది. ఆ నవ యవ్వనంలో ఒకనాడు మేడమీద విహరిస్తూన్నాను. ఒక బ్రాహ్మణ యువకుడు వీధిలో పోతున్నాడు. అతనిపేరు కమలాకరుడు. నా మనస్సు అతని మీదే లగ్నమైంది మన్మథుడు బాణ పరంపరతో నన్ను చితకకొట్టాడు నేను మన్మథునికి వశురాలయ్యాను కాని, బ్రహ్మచారిణిగ వుండాలనే సంకల్పాన్ని [illegible] మరింత దృఢ నిశ్చయం చేసుకొన్నాను

'కాని, కామమనే క్షయరోగం నన్ను పీడించింది నేనుతండ్రి ఆదేశంపై గంధవతీనది తీరంలో నివసిస్తూ, మరణించి [illegible] సర్వజ్ఞురాలినయ్యాను కామచింతనతో వేశ్యనయ్యాను [illegible] అంత్యకాలంలో ఏ చింత అంటితే దానికి తగినట్టు [illegible] కలుగుతుంది సుమా!''

[illegible] మనస్సుతో [illegible] ఏణికర్ణ మహామునికి పూర్వజన్మ జ్ఞానం గల ఆ దేవదాసి మాటలు విని ఆశ్చర్యం కలిగింది

విజితాసుమహాముని ఇలా పూర్వ జన్మ వృత్తాంతాలు తెలిపాడు. వినయవతి తండ్రి అయిన రంకు మాలిని తన ఆశ్రమానికి పిలిపించాడు. మెరిసిపోతున్న కళ్ళతో మరింత అందంగా కనిపించే వినయవతిని పుష్కరాక్షునికి ఇచ్చి వివాహం చేశాడు

పుష్కరాక్షునికి విద్యాధరి అయిన వినయవతితో పాటు ఆకాశంలో చరించే రథంకూడా లభించింది. అతడు ప్రియురాలితోపాటు ఆ రథ మెక్కి తక్ష శిలా నగరం చేరాడు మంత్రులనుంచి తన రాజ్యం స్వీకరించాడు

''రాజ కుమార, పుణ్యవంతుల కోరికలను దైవం ఈ విధంగా తీర్చడం ప్రపంచంలో వుండనేవుండ నీ కోరికనుకూడా శివుడు పూరిస్తాడు ''

చిత్రకథుడు చెప్పిన కథలను మృగాంకదత్తుడు విన్నాడు ఆశ్చర్యపడ్డాడు శశాంకవతి ప్రఖ్యాత గుణాలనే లెక్కపెడుతూ గడిపాడు

(ఇంకా వుంది)

ఒక వారం విపరీతం



పాలాక్షుడు

నేరస్తులని శిక్షించే హక్కు

నిద్రపోతున్న ఒకామె మెడలోని గొలుసు దొంగిలించబోయిన దొంగను ఆమె భర్త, సోదరుడు పట్టుకుని, ఒక లాంతరు స్తంభానికి కట్టి, వాచ బాది, వాణ్ణి రోడ్డుమీద పారేశారట. ఇది కంచెర్ల పాలెం గ్రామంలో 17వ తేదీన జరిగింది నేరస్థులను శిక్షించే హక్కు పౌరులకు లేనప్పుడే యిలాంటి దొమ్మీలు జరుగుతుంటే ఆ హక్కేదో మీదే అంటే యిక చెప్పగలమా! నాయనోయ్!

* * *

గండరాజు అప్పరాజు అనే అతని చావు సహజమైనది కాదని అనుమానించి, పోలీసులు అతని శవాన్ని త్రవ్వి బయటకు తీశారు శవానికి ఎడమ చేయి, రెండు కాళ్ళూ లేవు. ఈ సందర్భంలో కొండమ్మ అనే ఆమెను, ఆమె భర్త ముత్యాలయ్యను అరెస్టు చేసింది చట్టం. తన భార్యతో అప్పరాజుకు అక్రమ సంబంధం వుందని అనుమానించి ముత్యాలయ్య అప్పరాజును ఒక తోటకి (నల్లవాని చెరువు) రప్పించి దారుణంగా హత్య చేశాడని పోలీసు కథనం ఇది విజయనగరానికి చెందిన ఒక గ్రామంలో జరిగింది

* * *

గరికపాడులో ఒకాయన తన భార్య శీలాన్ని శంకించి, ఆమెను, అనుమానించిన కర్ల నారాయణ అనే వ్యక్తినీ పొడిచి చంపేసి, తనూ పొడుచుకుని చనిపోయాడట. అనుమానం నీడ లాంటిది. అది పుడితే యిక మనని వదలదు.

* * *

వరంగల్‌లో ఒక ఆసుపత్రిలో వార్డుబోయ్‌గా వుంటున్న వాసుదేవ్ అనే వ్యక్తి తన భార్యను చంపి, తనూ ఆత్మహత్య చేసుకోబోయాడట. అతన్ని పట్టుకుని ఆసుపత్రిలో చేర్చారు.

* * *

అనంతపురం కమలానగర్‌లో ఒక హోటలు నుంచి బయటకు వస్తున్న లింగారెడ్డి అనే అతన్ని కొందరు హత్యచేసి, శవాన్ని జీపులో వేసుకుని పరారై పోయారట. పోలీసు సోదాలో జీపూ, శవమూ కూడా దొరికాయి.

నిస్పృహ, నిరాశ, విరక్తి

“జీవితం మీద విరక్తి చెందాము. జీవించి సుఖపడగలమనే ధైర్యం నశించింది. కనుక మేము విషం తాగి చనిపోతున్నాము. దీనితో మా యిరుగు పొరుగులకు సంబంధం లేదు” అని చీటి రాసి పెట్టి మరీ ఒక కుటుంబ పెద్ద తన 28 ఏళ్ళ భార్యకు, 4 ఏళ్ళ, 2 ఏళ్ళ పిల్లలకు విషం పట్టించి, తనింత తాగి చనిపోయాడట. ‘మా శవాలను ఒకేచోట పాతి వెయ్యండి. సామానుగ్రా మిగిలి వుంటే అవి దయతో మా చెల్లెలి కివ్వవలెను, అని కూడా రాశాడట. ఆ 35 ఏళ్ళ కుమారస్వామి అనే అతను ఇది సేలంకి చెందిన అమ్మాపేటలో జరిగింది. నిస్పృహ నిరాశగా మారి నిరాశ ఉద్రేకాన్ని తెస్తే యిక ఆవేశంలో మనిషి మరేదీ చెయ్యలేనప్పుడు చేయగలిగింది ఆత్మహత్యే !

అసభ్యవస్త్రధారణపై విక్షేపం

స్త్రీలు శరీరానికి హత్తుకు పోయేలాటి వస్త్రాలను, అర్ధనగ్నంగా శరీరాలను ప్రదర్శించడానికి వీలయ్యే బట్టలను, పొట్టి గౌనులను, లాగూలను తొడగరాదని, తొడిగితే యిక తాము సహించేది లేదని, లుసాకాలో పౌరులు ఆ రకం వస్త్రాలను ధరించిన స్త్రీల మీద విరుచుకుపడి, వారి బట్టలను బ్లేడులతో అక్కడక్కడ కుట్లు తెగేలా



కోశారట ఆ స్త్రీలు పోలీసులకు రిపోర్టిస్తే “మీ శరీరానికి ఏవిధమైన గాయమూ లేని కారణాన్న యీ విషయంలో మేము ఏమీ చేయలేము” అన్నారట. ఒకే ఒకవారం గడువులోగా స్త్రీల వేషధారణ మారాలి అని పట్టుపట్టిన పురప్రముఖులను సమావేశపరచి, విచారిస్తానని గవర్నర్ అన్నారట—

దెయ్యాన్ని వదల్చడానికి...!

బెర్నాడెట్ట్ అనే 17యేళ్ల అమ్మాయికి దెయ్యం పట్టిందని అనుమానించి, ఆ దెయ్యాన్ని వదల్చడానికి జోసఫ్ స్నారర్ అనే హోలీ ఫాదర్ భార్యా సమేతంగా ఆ అమ్మాయిని బాదారుట వారిద్దరికి మరో నలుగురు సహాయం చేసే సరికి తన్నులపాలైన్నై బెర్నాడెట్ట్ మరణించిందట. అరెస్టయిన సిరు ఆరుగురూ తమకు అలాంటి వుద్దేశ్యం లేదని కేవలం దెయ్యాన్ని తరమడానికి పొటు ఎద్దామని అన్నారట. ఇది జూరిచ్‌లో జరిగింది

* * *

వారంరోజులు నదీ గర్భంలో వున్న 29 ఏళ్ళ పెదారో అనే యువకుడు నేటినుంచి సురక్షితంగా బయటికి వచ్చి చాలా బాగుందన్నాడట. ప్లాస్టిక్ కాప్సుల్ వంటి దానిలో యితన్నిపెట్టి అతనిలోని మానసిక మార్పులను రికార్డు చేశారట. ఎన్నికలలో గెలిచిన జనసంఘ అభ్యర్థి త్రివేణీ సహాయ్‌కి మేకులతోనూ, ముళ్ళతోనూ గుచ్చిన దండ వేస్తే ఆయన “రాజకీయాలు పుష్పమాల వంటివి కావనీ, మేకులు, ముళ్ళు వంటివ”ని తనకు తెలియ చెప్పడానికి అలాటి మాల వేసినందుకు హర్షం వెలిబుచ్చారట. ఉల్లి చేసినమేలు తల్లైనా చేయలేదని, వో సూక్తి వుంది ఇది పచ్చియదార్థమని శాస్త్రం చెపుతోంది కుమ్ములో పెట్టిన ఉల్లిపాయ (నిప్పుమీద కాల్చినది) రక్త ప్రసరణకు చాలా సహాయం చేస్తుందని ఇంగ్లండ్‌లో న్యూకాజిల్ యూనివర్సిటీ చెప్పింది. రోడ్డు ప్రమాదాలన్నీ మానసికస్థిరత్వంలేని


మోటారు ప్రమాదాలు వల్ల జరుగుతున్నాయని కారు నడిపేవారి మనస్సు నిర్మలంగా ఉండాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషను అభిప్రాయ పడింది. వివాహం కాని ఒకవ్యక్తి ఎక్కువ వాహన ప్రమాదాలను తేడనీ, వివాహితులు భగ్న ప్రేమికులు, కుటుంబ బాధలున్నవారూ ఎక్కువ ప్రమాదాలను చేస్తున్నారని తాము చేసిన పరిశోధనల ద్వారా బలపడిందని చెప్పింది

* * *

బ్రిటన్ దేశం సంవత్సరానికో పావు అంగుళం చొప్పున దిగిపోతోందని బ్రిటన్‌లో వున్న హైడ్రాలిక్ రిసర్చి స్టేషను టెక్నాలజీ శాఖ శాస్త్రవేత్తలు చెప్పారు. వంద సంవత్సరాలకి ఒక అడుగు భాగం చొప్పున భూమి దిగిపోతోందని, రాను రాను బ్రిటన్ సముద్రగర్భంలో కలసిపోతుందేమో నన్న భయాన్ని వారు వెలిబుచ్చారు.

* * *


శరీర వ్యాయామాన్ని గురించి బోధన చేసే 41 ఏళ్ళ బ్లిట్జీ బ్లాడ్‌గెట్ అనే ఆమె విపరీత



[illegible] లావు అయిన కారణాన్న ఆమెను ఉద్యోగం లోంచి తీసివేశారట. 5 అడుగుల 7 అంగుళాలు ఎత్తున్న యీమె జనవరి 68—నాటికి 253 పౌనుల బరువున్నదట. జూన్‌లో 211 పౌనులకు దగ్గి, యిటీవల 195 పౌనులకు తగ్గిందట పాపం!!

తరుణోపాయం!

కుటుంబనియంత్రణకి గర్భస్రావం కన్నా తరుణోపాయం లేదని యుగోస్లావ్ ఫెడరల్ గవర్నమెంటు నిర్ణయం మీద కాథలిక్ అధికారులు ఆక్షేపణలు తెలిపారట. ప్రతియేడూ 4 లక్షల గర్భ స్రావాలు జరుగుతున్నాయట. భారతదేశంలోనూ యీ గర్భ స్రావాన్ని చట్టబద్ధం చేయడానికి వివిధ రాష్ట్రాల అభిప్రాయాలను సేకరిస్తోందట కేంద్ర ప్రభుత్వం. కేరళ మాత్రం తన అనంగీకారాన్ని ప్రకటించిందట.



ఎగరలేని పక్షుల్లో ఇది చాలా ప్రసిద్ధి చెందింది. పేరు దీని ప్రతివారు వినే ఉంటారు 'జూ'లో చాలామంది చూసే ఉంటారు. స్వభావ సిద్ధంగా అరేబియా, ఆఫ్రికాల్లోని ఎడారుల్లో నివసిస్తాయి. ఇప్పటి పక్షులన్నిటిలోనూ పెద్దది ఇదే—ఎనిమిది అడుగుల ఎత్తుంటుంది. మెడ చాలాపొడవు. కాళ్ళుకూడా పొడవుగా ఉండడంవల్ల ఇంత ఎత్తు కలిగిఉన్నాయి. రెక్కలు ఈపక్షిసైజుకు చిన్నవే అయినా నిజానికి పెద్దవే. ఎగరలేకపోయినా నేలమీద పిటిపరుగే, ఎగిరినంత వేగాన్ని, ఉపయోగాన్ని ఇస్తుంది. పరుగులో రెక్కలు విప్పుకొని, పరుగువేగాన్ని సుకరం చేసుకొంటాయి. ఒక్కొక్కఅడుగు 25 అడుగుల దూరం వరకు వెయ్యగలుగుతుంది. అందుకే గంటకు 25-30 మైళ్ళదూరం పరిగెట్టగలదు. కాళ్ళకు రెండే రెండు వేళ్ళు. బలమైన ఈకాళ్ళతో తంతే మోస్తైన దెబ్బ తగులుతుంది.

పొడవైన మెడమీద ఈకలు తక్కువగా ఉన్నా శరీరంమీద మాత్రం ఈకలు ఎక్కువగా ఉంటాయి. ఆడదాని ఈకలు శరీరం అంతా బూడిదరంగువి కాని మగదాని శరీరంమీద నల్లని ఈకలున్నాయి కాని రెక్కలకు తోకకు మాత్రం స్వచ్ఛమైన తెల్లని ఈకలుంటాయి ఇవి చాలా విలువైనవి. అమెరికాలో వీటిని ప్రత్యేకం పెంచి, ఈకలు సేకరించేవారు. ఇప్పుడు వీటి మోజు తగ్గినట్టుంది.

ప్రతి మగ ఉష్ట్రపక్షి 3, 4 ఆడ పక్షులతో కలిసి ఉంటుంది. ఆ ఆడవన్నీ ఒకేచోట గుడ్లు పెడతాయి, మగ ఉష్ట్రపక్షి కూడా గుడ్లు పొదుగుతుంది ముఖ్యంగా రాత్రుళ్ళు. గుడ్డు $1\frac{1}{2}$ కిలోల బరువుంటుంది. అంటే సుమారు 18 కోడిగుడ్ల ప్రమాణం ఉంటుంది. పిల్ల బయటకురాగానే తల్లితో పరిగెడుతుంది.

భయంవేసినా, ఒకరి దృష్టినుంచి తప్పించుకొని పోవాలన్నా ఉష్ట్రపక్షి ఇసుకలో తల దూర్చుకొంటుందనేది నిజంకాదు 'ఉష్ట్రపక్షి నైజం' అనేది తప్పుగా వాడుకొంటామన్న మాట: కనబడకుండా ఉండేదానికి నేలమీద తల ఆన్చుకొని పడుకొంటుంది. అంతే.

—జమ్మి కోనేటిరావు

ఒకవివాహం విపరీతం

వివాహం చేసుకున్న నూతన వధూవరులకు కేరళ ప్రభుత్వం కుటుంబ నియంత్రణకు సంబంధించిన ఒక పుస్తకం బహూకరిస్తోందట. మొదటి సారి కాన్పుకు వచ్చిన స్త్రీలకు కూడా యీ పుస్తకం యిస్తున్నారట. ఇంతకన్నా ఈ పథకాన్ని అమలులో పరచే అవకాశాలు మంచివి వుండవని ఆ ప్రభుత్వం అభిప్రాయపడిందట.

*　　*　　*

జపానులో ఒక ప్రదేశంలో ఆడవారి కరువు ఏర్పడిందట. పెళ్ళి కావలసిన పురుషులు తమకు స్త్రీలు దొరకనందున అలానే వుండిపోయే ప్రమాదం



వస్తోందట. కనుక ఒక పెళ్ళి సంబంధం నిశ్చయిస్తే అలా పెళ్ళి చేసిన వానికి ప్రభుత్వమే కొంత ధనం బహూకరిస్తామని ప్రకటించిందట. ఆ ప్రదేశంలో ప్రతి 200 మందిలో నూట డెబ్బయి మంది మగవారేనట! ఫెంటాస్టిక్!


*　　*　　*

రైల్వే ప్రమాదాలు 1965—66 లో ఆరు వేల చిల్లరవి, 66—67 లో, 5,889 అవి 67—68లో 5,502 అవీ యిలా ప్రమాదాల సంఖ్య తగ్గడం కేవలం, తాము తీసుకుంటున్న శ్రద్ధ కారణమని ఆ శాఖ విశదీకరించింది.

*　　*　　*

మన దేశంలో ప్రతీ రెండు గంటలకూ ఒక పోస్టాఫీసు నెలకొల్పుతోందట ప్రభుత్వం—మీరు నమ్ముతారా!

గేయకథ



అనగ వినగా యాచకుడొక్కడు
రామాపురపు గ్రామ వీధులా
వీనుల విందుగ పాడుచు శ్రోతల
మోదజలధిలో ముంచుచు నుండెను.

చూచుట కాతడు చూపరికాడు
దుస్తుల జూస్తే అతుకులబొంతే
దేహం కూడా యెముకలగూడే
కానీ కంఠమో? కోయిలదంటే!

కుంటుచు నడుచుచు కూలుచుపోవుచు
కడప కడపకును కమ్మగ పాడుచు
'అమ్మా అన్నం' అంటూ వాతడు
సంజవేళలో తిరుగుచు నుండెను.

శ్రావ్యంబైన సంగీతంబును
కోయిల కంఠపు కమ్మని గీతాల్
వినుచూ జనులు తన్మయులగుచు
కావో—అన్నమో దానంజేసిరి.

పాటలపైనా మమతను గల్గిన
గానప్రియుడా యాచకు బిలిచి
వీను లలరగను వినిన వెంటనె
ఆత్మ తృప్తిగా అన్నం బెట్టెను.

పలువిధంబుల పిండివంటలు
ఎన్నడు యెరుగని అతడు ఆశతో
గబగబ తినగా కడపటిలోనా
మామిడిటెంకాతని గొంతున బడెను.

ఊరగాయ్ ముక్క గొంతులో పడగా
ఊపిరియాడక యాచకుడపుడు
గిలగిల తన్నుక క్రిందబడగనె
స్పృహదప్పి వాడు నిశ్చలుడాయెను.

సంగీత ప్రియుడు బిక్షకు నెత్తుక
వైద్యుని యింటికి వెళ్ళి స్వయముగ
వరహా యొక్కటి వానికి యిచ్చి
జబ్బు కుదర్చుమటంచును కోరెను.

లోనికి వెళ్ళి వచ్చేలోపుగ
గోడకానిన బిక్షకు డప్పుడు
నేలకు బడగనె వెంటనె వైద్యుడు
నాడిని చూడగ ఆడనేలేదు.

ఆతడు దానికి యెంతో భయపడి
మామిడితోటకు మోసుకపోయి
చెట్టుకు వానిని స్వయముగజేర్చి
ఇంటికి వచ్చెను అతి గూఢంగా.
కావలికాసే కామయనాయుడు
పండ్లను కోయగ దొంగ యెవ్వడో
చెట్టునప్పుడు చేరాడనుకొని
గబగబచేరి దబదబ మోదెను.
కూతలబెట్టక కూలినవానిని
దెబ్బలచేతనె చచ్చాడనుకొని
వీధిలో యుండె ఎత్తు బండపై
వానినియుంచి కామయ వెళ్ళెను.
వెంటనే అచటికి వ్యాపారొక్కడు
కొట్టును మూసీ మూటాముడియు
ఎత్తుకపోవుచు అచ్చటికొచ్చి
బరువుచేతనె భర్తీ దింపెను
మూటప్రక్కనె అటునిటు కదలని
మనిషిని జూచి దొంగని తలచీ
గజము దబ్బతో గబగబకొట్టి
కేకల్ బెట్టెను కోమటి యప్పుడు.

ఇరుగూ పొరుగూ యెంతోమంది
చేరి—అచటికి సంగతి వినుచూ
కదలకయుండిన బొందెను జూచి
శెట్టి దెబ్బకె చచ్చాడనిరి.

అందుచె వానిని చావడికీడ్చి
న్యాయాధిపతికి అంతయుజెప్పి
మరణశిక్షను ప్రజల కోర్కెపై
విధించి వెళ్ళిరి బేహారికపుడు.

భిక్షకు జంపిన పాపపు పనికి
శెట్టిగారికి మరణదండన
న్యాయమూర్తిచే నిర్ణయమాయెనని
క్షణములో దెలిసెను జనులందరికి

అపుడు తోటమా లచటికివచ్చి
భిక్షకు చావుకు బాధ్యుడ నేనే
చేసినదంతయు బేహారి కాదనె
అందుచె దండన అంతయు నాకనె

దీనిని విన్న వైద్యుడువచ్చి
నేనే బాధ్యుడ దానికంతకూ
చెట్టుకు వానిని చేర్చితి నేనని
సర్వముజెప్పి శిక్షించుమనెను.

సంగీతప్రియుడు చరచర వచ్చి
భిక్షకు చావుకు ప్రేమతోబెట్టిన
పప్పుదప్పళం కారణమంటూ
విశదంగాను వారికి జెప్పెను.

ఊరగాయ్ సంగతి యెరిగిన వెంటనె
ప్రాజ్ఞుం డొక్కడు పరుగునబోయి
వెచ్చనాముదం వేగమె దెచ్చి
భిక్షకు గొంతులో పోసెను కొంత.

కాచిన నూనె కంఠాన పడగ
ఖల్లున దగ్గుచు లేచేవతడూ
చుట్టును జేరిన జనులను చూచి
కారణ మరయక దిగ్భ్రమ చెందె.

జరిగినదంతయు ఎరిగిన వెనుకనె
పురజనులందరి ధార్మిక బుద్ధిని
ఆశుకవితలో అప్పుడు పాడగ
ఆనందించిరి అచ్చటివారలు.

మోజుతగ్గిన లాటరీలు

ఫోటోలు : ప్రభాకర్

వ్యాసం : సి. కనకాంబరరాజు



'ఒకరూపాయి ఇవ్వండి ఒకలక్ష పొందండి అంటూ, అన్నాదురై చిత్రంతోవున్నఈబ్యానర్లు రాష్ట్రంలో లాటరీ ప్రచారసాధనముగా వున్నాయి

'ఇవాళ ఖర్చుపెట్టిన రూపాయి రేపు లక్షరూపాయి అవుతుంది ఆలస్యం చేస్తే ఆశాభంగం' అంటూ మద్రాసు నగర వీధుల్లో 'డ్రా'కి ముందురోజు లాటరీ టిక్కెట్లను అమ్మజూపారు

ఇదే, ఇదివరకటి రోజుల్లో అయితే, విడుదలవకుండా టిక్కెట్లు అడ్వాన్సుగా అమ్ముడై పోతూ వుండేవి. ఎంతటి వ్యత్యాసం ?

రాను రాను లాటరీలమీద మోజు తగ్గి పోతున్నది ఇంతకు ముందున్న అలజడి ఇప్పుడు లేదు పూర్తిగా తగ్గిపోయిందనే చెప్పాలి.

'డ్రా' దగ్గరపడుతున్న కొద్దీ ఏజెంట్లలో కంగారు ఎక్కువయింది టిక్కెట్లు అమ్మకపోవడమే అందుకు కారణం టిక్కెట్టుధర రూపాయికి తగ్గించి అమ్మడానికి చూశారుకూడా ఇలా ఎవరి ఆదుర్దా కొద్దీ వారు 50నుంచి 90 పైసలకి అమ్మేశారు ఇదే టిక్కెట్టు రెండు రూపాయల వరకు అమ్మిన రోజులున్నాయి ఇప్పుడు అంత చవకైపోయింది లాటరీ !

కొందరు ఏజంట్లు ఎటూకాని స్థితిలో చాలవరకు టిక్కెట్లని తమవద్దనే వుంచుకుని అదృష్టం పరీక్షించుకున్నారు

లాటరీల్లో అదృష్టం ఎంత అకస్మాత్తుగా వస్తుందో,—అంత అకస్మాత్తుగానూ లాటరీలుకూడా ప్రజాదరణ కోల్పోతున్నాయని అనుకోవలసి వస్తున్నది

లాటరీలు వచ్చీరాగానే జన జీవనంలో ఒక రకమైన అలజడి ఆరంభమయింది అది ఎక్కువకాలం జనాన్ని ఆకట్టుకోలేక పోయిందీ అంటే ప్రజలు తమ 'వునికి'ని గ్రహించుకున్నారు అనే అర్థం

లాటరీలు వరసగా ప్రవేశపెడితే అవి అంత లాభసాటిగా వుండవని దీనివల్ల తేలిపోయింది డ్రాకి డ్రాకి మధ్య ఎక్కువ కాలవ్యవధి వున్నప్పుడు ఇవి కొంత ఆశాజనకంగా వుండవచ్చు !

తమిళనాడు ప్రజలకి 'అన్న'గా భాసించిన శ్రీ అన్నాదురై ఈ లాటరీలను ఇక్కడ ప్రచారంచేశారు ఆయన ఇప్పుడు లేరు ఆయనపోయిన విచారంవల్ల ప్రజలు తాత్కాలికంగా లాటరీపై వ్యామోహ రహితులయ్యారా ? ఆయనతోపాటే లాటరీల మీద ఉత్సాహం పోయిందా ? అనే ప్రశ్నలు కూడా ఇక్కడ ఉదయిస్తున్నాయి

హర్యానా, కేరళ, మద్రాసు, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ — ఈ ఏడు రాష్ట్రాలూ ఇప్పుడు లాటరీలను నడుపుతున్నాయి ఇంకా కొన్ని రాష్ట్రాలు ప్రవేశపెట్టాలని చూస్తున్నాయి

లాటరీలను ప్రవేశపెట్టినా ప్రవేశ పెట్టంపోయినా, హద్దూ అదుపూ లేకుండా వివిధ రాష్ట్రాల టిక్కెట్లు దేశమంతటా విరివిగా పంపిణీ అవుతున్నాయి తద్వారా లాటరీలేని లోపం తీరిపోతూనే వున్నది !

కేరళ, పంజాబు, హర్యానా మొదలైన రాష్ట్రాల టిక్కెట్లు మద్రాసులో బాగా చలామణి అవుతున్నాయి అవికూడా బహుళ ప్రచారంలో వున్నాయి మద్రాసులో లాటరీని ఉదాహరణగా తీసుకుంటే ఈ ప్రయోగం చాలవరకు చప్పబడి పోయిందనే చెప్పాలి

ఏది ఏమైనా, ప్రభుత్వం లాటరీ విధానికి ప్రజలు పాఠం చెబుతున్నారు ●



ప్రారంభంలో లాటరీ టిక్కెట్లకోసం ఎండా వానా అనకుండా ఇలా పడిగాపులుపడి వుండేవారు.

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

డి. కె. ఆర్, విజయనగరం

వైజాగ్ పెళ్ళి సంబంధానికి వెళ్ళాము. నేను అక్కడ ఉండగానే ఆ అమ్మాయి మంచిదికాదని నా పేరున ఒక ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం నేను చదివి నవ్వుకొన్నాను. కాని అమ్మాయి తల్లిదండ్రులు దుఃఖించారు. ఇప్పుడా అమ్మాయిని చేసుకోమంటారా?

పోయిజన్ లెటర్సు వ్రాయడంలో జంతుజాతి మనుషులకి వో విషపుటానందం కల్గుతుంది కాబోలు. అటువంటివాటికి గురిఅయిన కన్నె తల్లితండ్రులు బాధ పడ్డంలో ఆశ్చర్యంలేదు. గాని ఉత్తరంచూసి నవ్వేసి వూరుకోకల్గిన మీరు చేసుకోనా అంటూ అడగడం ఆశ్చర్యంగా ఉంది నాకు. ఎందుకు చేసుకోకూడదు?

నిరంజన్, న్యూఢిల్లీ

సిటీ బస్సులో ప్రయాణం చేస్తూంటే ఆవిడ ఇచ్చిన నోటు చెల్లదని కండక్టరు జగడం పెట్టుకున్నాడు. 'మీ కభ్యంతరం లేకపోతే ఆ నోటు నా కివ్వండి నేను వేరేది యిస్తాను' అన్నాను. 'షటప్ మీ పని మీరు చూసుకోండి మిమ్మల్ని ఎవరూ అడగలేదు' అందా అమ్మాయి. సహృదయంతో సహాయం చేయపోయిన నా పట్ల అలా అనాగరికంగా ప్రవర్తించడం సమంజసమా?

ఆధునిక పతివ్రత తమ్ముడూ! నోటు కండక్టరుకి చేతో యిచ్చిందా ఏ కర్రతోనైనా అందించిందా?! ఇంకా నయం టిక్కట్టడిగితే 'ఆడదాన్ని పలకరిస్తావా?' అని జగడం వేసుకుందికాదు. కొందరు నాగరికులం అనుకుంటూ ఇలాగే అనాగరికంగా ప్రవర్తిస్తారు తమ్ముడూ! బాధపడ్డం అనవసరం.

పి. హెచ్. పి, నిడదవోలు

కలం స్నేహం చెయ్యాలంటే ఏ సంస్థకు రాస్తే ఎడ్రసు పంపుతారు?

ఆదివారం దినపత్రికలు జాగ్రత్తగా చూస్తే అటువంటి చిరునామాలు సేకరించి సరఫరాచేసే సంస్థలపేర్లు చాలా దొరుకుతాయి.

ఎస్. డి, సీలేరు

నిజంగా 'సంస్కారం' అంటే ఏమిటో?

మన దైనందిన ప్రవర్తనే సంస్కారం సోదరీ. అది వేరే ఎక్కడో ఉండదు. అవసరానికి వాడుకుందామని దాచలేనిది ఈ సంస్కారం అన్నది....

జి. ఆర్. ఎల్, మంచిర్యాల

నాకు నా స్నేహితులు సిగరెట్టు కాల్చడం అలవాటు చేశారు.

బాగుంది. అంత పసివారా మీరు!

వి. వి. ఆర్. బి, కొత్తూరు

రామంగారూ మీరిచ్చే జవాబులు చదువుతూంటే మగవాళ్ళెవరూ ప్రశ్నలడగరని పిస్తూంది. మరీ అంత విపరీతం అయిన పక్షపాతం పనికిరాదు.

అవ్వ! ఇదేం అన్యాయం భద్రంగారూ, ఫిఫ్టీ—ఫిఫ్టీ ఉంటూం టేనూ!

టి. వి. ఆర్, ఖమ్మం

డిటెక్టివ్ కథలు రాయాలంటే ముఖ్యంగా తీసుకోవలసిన జాగ్రత్తలేమిటి రామలక్ష్మిగారూ.

డిటెక్టివ్ కథ అని నిర్వచించాలంటే ముఖ్యంగా మూడు లక్షణాలుండాలన్నాడు— కాసెల్స్ లిటరరీ ఎన్‌సైక్లోపేడియాలో (1) నేరంచేయడం. (2) దానిని ఒక్కరో పలువురో చేసారనడానికి అవకాశం ఉండడం. (3) డిటెక్టివ్ (ఎమెచూరుగాని, ప్రొఫెషనల్‌గాని) దాన్ని పరిష్కరించడం అంతేకాదు డిటెక్టివ్ కథకి హంగులు కూడా పది చెప్పాడు (1) ప్లాటుకి అవసరం అయితే తప్పించి ఇద్దరిచేత విభిన్నమైన స్టేటుమెంటు చేయించకూడదు. (2) అత్యావసరమైన వివరాలు చివరిదాకా దాచకూడదు. (3) విలన్‌చేతనైనా, నమ్మకస్థుడుకానివాడిచేతనైనా తప్పించి కావాలని తప్పుడు ఆరోపణలు చేయించకూడదు. (4) కథలో వాడినప్పుడు లీగల్ వైద్య, మిలటరీ మొదలైన రంగాలలో తప్పు చేయకూడదు—ఆ తప్పు కదకి అవసరం అయితే తప్ప. (5) ఒకటిగాని ఎక్కువగాని పరిశీలకి క్లూలు యివ్వాలి. (6) వాటి ఉనికిని నిరూపించకల్గితే ఎన్ని తప్పుడు క్లూలైనా ఇవ్వవచ్చు (7) పాత్రలు వాస్తవానికి దగ్గిరగా ఉండాలి. విలన్ విషయంలో ఉత్ప్రేక్షలు పరవాలేదు. అసలు విలన్ మంచివాడిగా ప్రవేశించి చివరికి తేలడం, కథని తప్పుదారిపట్టించి ఆలోచనలు రేకెత్తించేవాడు దానికి తల్లకిందులుగా, దుష్టుడిగా ప్రవేశించి మంచివాడవడం జరుగుతుంది. (8) మంచి శైలి, తగినంత హాస్యం ఉండాలి. (9) కొసమెరుపు ఉండాలి. (10) బలవత్తరమైన కారణంఉంటే తప్పించి కథ ఎప్పుడూ నేరగాణ్ణి కైదు చేయడంతోగాని, అతగాని కన్‌ఫెషన్‌తోగాని ముగియగాలి....ఇంటరెస్టింగుగాఉంది కదూ?

వి. ఎస్. ఆర్, విజయవాడ

ఎంతో చనువుగావుండే వాళ్ళు ఇప్పుడు నన్ను దూరం చేస్తున్నారు. కారణం అంతు పట్టకుండా ఉంది...ఏం చెయ్యమంటారు?

అతి చనువు అసహ్యానికి దారితీయక పోవచ్చును గాని ఎడ్మిరేషను తగ్గించుతుందన్నది మటుకు నిజం. అదే జరిగి ఉంటుంది.

డి. టి. ఎస్. కాకినాడ

కొందరు అసహ్యంగా 'ఏరా' 'ఒరే' 'ఓసే' అంటూంటారు...వీళ్ళని మార్చడం ఎలా అక్కయ్యా.

మార్చడం ఎందుకు చెల్లెలా—చిన్నప్పుడు, ప్రేమతో సన్నిహితంగా ఉన్నప్పుడు కవిగారు, యుద్ధంలో 'పన్నెనుమా 'రా' చెప్పుట అన్నారు ఎప్పుడూ వినలేదా?

ఎమ్. ఎస్. ఎన్, భువనేశ్వరం

ఆంధ్రలో ఏదో ప్రాంతంలో చింతపొడి తింటారని విన్నాను. మీరెప్పుడేనా విన్నారా? అదెలా చేస్తారు?

బాగా ముదరని చింతాకు బాగా ఆరబెట్టి—నువ్వులు, ఎండుమిరపకాయలు, ధనియాలు దోరగా వేయించి, తగినంత ఉప్పువేసి అన్నీ కలిపి పొడిగా దంచుతారట. ఇది చాలా రుచిగా ఉంటుందనీ, నెయ్యి కంటే మంచినూనె వేసుకుంటే బాగుంటుందనీ, తడి తగల కుండా నిల్వచేస్తే ఎన్నాళ్ళైనా ఉంటుందనీ, ఇది రాయలసీమవారి ప్రత్యేకత అనీ 'నుడి నానుడి' కర్త శ్రీ తిరుమల రామచంద్రగారు చెప్పారు. చేసి చూడండి నాగమ్మగారూ, వంట వండడానికి బద్ధకం వేసినప్పుడు ఇలాంటి నిల్వ ఉండే నాలుగు రకాల పొళ్ళూ ఉండడం హాయి కదూ?

జి. ఎల్. ఎస్, శ్రీకాకుళం

మీ నవలలో వర్ణించిన బంగాళాలాంటి దాన్నెక్కడేనా చూశారా లేక పూర్తిగా కల్పనేనా?

అది నిజానికి రెండు బంగళాలు కలిపి వర్ణించాను. రాజమండ్రిలో చిత్రాంగి మేడ కాబోలు (?) గోదావరి నానుకుని ఉంటుంది. పూర్వం దాన్లో రైల్వే ఇంజనీరుగారుండేవారు ఇప్పుడేకార్యాలయం పెట్టారో మరి. అదీ, ఇక్కడే గూఢూరు దగ్గిరలో ఒక పల్లెలో వో సంపన్నుల పాత కాలపు ఇల్లూ కలిపి ఏకం చేశాను.


సిరుల శ్రేణి సింగరేణి

"సింగరేణి", ఆంధ్రప్రదేశ్‌కు ప్రకృతి ప్రసాదించిన 'సిరుల శ్రేణి' దీన్ని 'కోల్ క్యాపిటల్ ఆఫ్ ది సౌత్' అని కూడా వ్యవహరించవచ్చు

సింగరేణి బొగ్గుగనులు ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, ఎల్లందు, కరీమ్‌నగర్ జిల్లాలోని రామగుండం (గోదావరి ఖని) ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి ప్రాంతాలకు విస్తరించి వున్నాయి.

బొగ్గు త్రవ్వకం మొదటిసారిగా 1889 సంవత్సరంలో ఎల్లందులో ప్రారంభించబడింది. దీన్నే రాక్షసి బొగ్గు అని కూడా అంటారు తర్వాత 1928లో బెల్లంపల్లిలోనూ, 1937లో కొత్తగూడెంలోనూ, 1961లో రామగుండంలోనూ యీ బొగ్గు త్రవ్వకాలు ప్రారంభించబడ్డాయి

పైన పేర్కొన్న ప్రదేశాలలో వున్న 22 గనుల నుండి సాలీనా 41 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు త్రవ్వుతున్నారు దీని విలువ సుమారు రూ 1640లక్షలు (పదహారు వందల నలుబది లక్షలు) యీ గనుల్లో 32,000 మంది కార్మికులు పని చేస్తున్నారు కొన్ని గనులలో ఆధునిక యంత్రాల ద్వారా బొగ్గు త్రవ్వబడుతోంది




గనినుండి కార్మికులు బయటికి వస్తున్న దృశ్యం

ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలలో బొగ్గు త్రవ్వకాలకుగాను 878,78 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని సింగరేణి కౌలుకు తీసుకొంది యీ ప్రాంతాల్లో వేయి అడుగుల లోతున 1240 మిలియన్ టన్నుల బొగ్గు నిధులున్నట్లు అంచనా.

సింగరేణి గనులలో పని చేయు (భూగర్భంలో) కార్మికుని కనీస వేతనం రూ 180 లు. యిదిగాక నెలకు 10 శాతం బోనస్, ఇన్‌సెంటివ్‌తోపాటు, ఉచిత నివాసము, ఉచిత వైద్యము, సాలుకో పర్యాయం స్వస్థలానికి పోయి రావటానికి ప్రయాణపు ఖర్చు యిస్తారు. సాలీనా 4 శాతం లాభాల బోనస్ కూడా యిస్తున్నారు.

సింగరేణి బొగ్గు మన రాష్ట్రావసరాలనే గాక, యితర రాష్ట్రాల వారి అవసరాలను కూడా తీరుస్తోంది. ముఖ్యంగా భారీ పరిశ్రమలకు, రైల్వేలకు, విద్యుత్ కేంద్రాలకు.

—యం. కె. మూర్తి



త్రవ్విన బొగ్గుని తట్టలలో నింపుతున్న దృశ్యం



జీతాలరోజున ఆనందంగావున్న కార్మికులు

ఎమెస్కో పాకెట్ బుక్స్ మార్చి విడుదలలు

POCKET BOOKS EMESCO

ఎమెస్కో వారు ఇంతవరకు, ప్రఖ్యాత ఆంధ్ర రచయితల రచనలు 70 ప్రచురించారు- ఆధునిక సాహిత్యంలో అనర్ఘరత్నం! చిలకమర్తి ప్రహసనాలను ఈ నెల సగర్వంగా సమర్పిస్తున్నారు. ఎమెస్కో పాకెట్ బుక్స్ మీ దగ్గరలో వున్న బుక్ షాప్ లేక న్యూస్ ఏజంటు వద్దగాని దొరుకుతాయి.. లేవంటే తెప్పించి పెట్టమనండి- అదీ కాదంటే మాకు వ్రాయండి. ఒకో ప్రతి వెల రు 2/- నాలుగూ ఒకేసారి తెప్పించుకుంటే పోస్టేజి ఉచితం. ఎనిమిది రూపాయలూ ముందే మనియార్డరు పంపాలి విడిగా కావాలంటే ఒకో ప్రతికి పావలా పోస్టేజీ అదనం. ఇదీ పుస్తకం ఖరీదూ ముందుగా మనియార్డరు పంపాలి. రిజిష్టరు పోస్టయితే ప్యాకెట్ కి 80 పై. అదనం.

పుస్తకాలు కొనండి-చదవండి చదివించండి- మీ ఇష్టమైనవారికి కానుకగా ఇవ్వండి

ఎమెస్కో పాకెట్ బుక్స్ తో మీ ఇంట చక్కటి స్వంత గ్రంథాలయం నెలకొల్పండి.






చిలకమర్తి ప్రహసనములు

చిలకమర్తి లక్ష్మీనరసింహము


లలితహాస్యధోరణిలో సంఘ దురాచారాలను వ్యంగ్యంగా విమర్శించే మనోహర రచన



మైదానం

చలం

దినము తరువాత దినము ఆమెకు తోసుకువచ్చిన వివిధ వర్ణరాగ సుందర అనుభవాల అద్భుత వర్ణన



హాటక్ హోం

శార్వరి

భార్యాభర్తల అన్యోన్యమనే ఏర్ కండిషనింగ్ లో ఒదిగించిన కొంత అగ్ని సుందరమే!



ఆనా వీలర్ - జీవనరాగం

సౌరిస్ - రెండు నవలికలు


బాధల అంతు కనుక్కోవాలి ప్రేమను పట్టిబంధించారు

పుస్తక విక్రేతలకు ఆకర్షణీయమైన టరమ్స్

వివరాలకు నేడే వ్రాయండి

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

రాష్ట్రపతి రోడ్. సికింద్రాబాద్



'ఈమధ్యను నువ్వు చవటాపురం వెళ్ళావుకదా! అక్కడ విశేషాలేమిటి?' అని చిదంబరాన్ని ప్రశ్నించాడు చూడామణి.

'విశేషాలేమీ లేవు. అక్కడ ఒక హొటలు పేరుమాత్రం చిత్రంగా ఉంది" అన్నాడు, చిదంబరం.

'రైలుస్టేషనుకు దగ్గరగా ఉన్న హొటలేనా?'

'అదే, అదే'

'ఆపేరుకు ఒక కథ ఉందిలే' అన్నాడు చూడామణి.

ఏమిటా కథ? అని తంత్రరావు, చిదంబరం కూడా ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'చవటాపురంలో అప్పారావు అనే కుర్రవాడు ఉండేవాడు. అతనికి తల్లిదండ్రులు అతని చిన్నతనంలోనే చనిపోయారు. అందుచేత మేనమామ అతన్ని పెంచాడు. అప్పారావు స్కూలుఫైనలు వరకు చదివాడు అతను మేనమామతో యిలాగ అన్నాడు.

'మామయ్యా! యేదైనా వ్యాపారం చేయాలని నాకు ఉద్దేశం ఉంది. కాబట్టి పెట్టుబడికి కొంత డబ్బు కావాలి.'

'ఓరి వెర్రివాడా!' అంటూ మేనమామ అతనికి యిలాగ ఉపదేశించాడు.

'తెలివైన వాడికి వేరే పెట్టుబడి యెందుకు? ఇది వరకు యిలాగే ఒక కుర్రవాడు వ్యాపారానికి పెట్టుబడి కావాలని ఒకషావుకారును అడిగాడు. ఆ షావుకారు వ్యాపారపు పెట్టుబడికి గాను ఒక యెలుకను యిచ్చాడు. ఆకుర్రవాడు దానితోనే వ్యాపారం చేసి ధనవంతుడు అయ్యాడుకదా! అందుచేత తెలివైనవాడికి వేరే పెట్టుబడి అవసరంలేదు. అయినా నువ్వు అడిగావు కాబట్టి చెపుతున్నాను. ఊరు అవతల వున్న మన తోటలో కాలంతో నిమిత్తం లేకుండా సంవత్సరం పొడవునా పువ్వులు పూసే కొత్తరకం కనకాంబరం మొక్కలుఉన్నాయి కదా! ఇవ్వాళ పూసిన కనకాంబరం పువ్వులనే నువ్వు పెట్టుబడిగా తీసికో.'

మేనమామ అన్న మాటలను వినగానే అప్పారావుకు పట్టుదల వచ్చింది. ఏమైనా సరే ఆకనకాంబరం పువ్వులతోనే వ్యాపారం చేసి డబ్బును సంపాదించాలనుకొన్నాడు అప్పారావు. తరువాత అతను ఊరు బయటను ఉన్న తోటవైపు బయల్దేరాడు.

కనకాంబరం మొక్కలు ఉన్న తోట వద్దకు వెళ్ళ డానికి ఒక మామిడి తోట ప్రక్కగా వెళ్ళవలసి ఉంది. అప్పారావు ఆమామిడితోట పక్కనుంచి వెడుతుండగా, మామిడితోటలో ఒక ఆసామీ ఉరిపోసుకోడానికి సిద్ధంగా ఉన్నట్లు కన్పించాడు. వెంటనే అప్పారావు మామిడి తోట లోనికి వెళ్ళాడు. ఆ ఉరిపోసికొంటున్న ఆసామి వెంగళ్రావు అని అప్పారావుకు తెలిసి ఉన్నవాడే.

'ఏమిటి వెంగళ్రావు? యింతటి అఘాయిత్యానికి పూనుకొన్నావు? వ్యాపారంలో బాగానష్టం వచ్చిందా? లేకపోతే భార్యాపిల్లలు యెవరైనా చనిపోయారా? నువ్వు ఉరిపోసికోవలసినంత కష్టం యేమిటి వచ్చిందని' అని అప్పారావు వెంగళ్రావును ప్రశ్నించాడు.

"ఏంకష్టం వస్తే మాత్రం చెప్పినందువల్ల ప్రయోజనం యేమిటి? నువ్వేం ఆర్చేవాడివా? తీర్చేవాడివా?" అంటూ వెంగళ్రావు నిట్టూర్చాడు.

'అలాగకాదు. అసలు యేం జరిగిందో చెప్పు. నావల్ల జరిగేదేమైనా ఉంటే, తప్పకుండా చేస్తాను. అయినా చెప్పినందువల్ల నీకు నష్టం కూడా యేమీ లేదుకదా!' అని అప్పారావు బలవంతం చేయగా వెంగళ్రావు చెప్పడం ప్రారంభించాడు.

'వ్యాపారంలో నష్టం వచ్చినా, భార్యాపిల్లలు చనిపోయినా, ఉరి పోసికొనేటంతటి బలహీనమైన మనస్సు నాదికాదు.'

'ప్రఖ్యాత సినిమా నటి కనకవల్లి నాఅభిమాన తార. ఇప్పటికి సుమారు అయిదు సంవత్సరాల నుంచి ఆమె పటాన్ని ధూపదీపనైవేద్యాలతో పూజ చేస్తున్నాను. ఆమెకు కనకాంబరం పువ్వులంటే చాలా యిష్టం. ఈమధ్యను ఒక పత్రికా విలేఖరితో మాట్లాడుతూ ఆమె యీ విషయాన్ని చెప్పింది. ఈ వేళ ఆమె పుట్టినరోజు. రాత్రి కనకవల్లి నాకలలోనికి వచ్చి, 'యీవేళ నాకు కనకాంబరం పువ్వులదండ వెయ్యవా?' అంటూ నన్ను ప్రతిమాలింది.

'ఈ వేళ ప్రొద్దుట్నుంచి కనకాంబరం పువ్వులకోసం వెతికాను. ఇది కనకాంబరంపువ్వులు పూసే కాలంకాదు. అందుచేత యెక్కడా కనకాంబరం పువ్వులు దొరకలేదు. నా అభిమానతార

కనకవల్లి స్వయంగా నాకలలోనికి వచ్చి కోరిన చిన్న కోరికను తీర్చలేక పోయిన తరువాత నాజీవితం వ్యర్థం. అందుచేతనే ఉరి పోసికొంటున్నాను' అని వెంగళ్రావు తన విషాదగాధను అప్పారావుకు చెప్పాడు.

'సరే, నువ్వు చెప్పింది బాగానే ఉంది. నీకు యెవరైనా యిప్పుడు కనకాంబరం పువ్వులను యిస్తే నువ్వు యెంత యిస్తావు?'

'నాకు అంతటి అదృష్టమా? పేదకు పెన్నిధి దొరికినట్లుగా నాకు కనకాంబరం పువ్వులు దొరుకుతాయా? నాకు రాజ్యంలేక పోయింది కాని ఉన్నట్లయితే కనకాంబరం పువ్వులకోసం అర్ధరాజ్యాన్ని యివ్వక పోయేవాడినా? ప్రస్తుతం నాదగ్గర డబ్బు యేమీ లేదు కాని చేతిని ఉన్న అరకాను యెత్తు ఉంగరాన్ని కనకాంబరం పువ్వుల నిమిత్తం యిచ్చి వేస్తాను. అంతే కాకుండా నాకు యింతటి మహోపకారాన్ని చేసిన వ్యక్తికి నేను యావజ్జీవితం రుణపడి ఉంటాను.' అంటూ వెంగళ్రావు తన సంతోషాశ్చర్యాలను వెలిబుచ్చాడు

అప్పుడు వెంగళ్రావును అప్పారావు తన మేనమామగారి తోటలోనికి తీసికొనివెళ్ళాడు అక్కడ ఉన్న కనకాంబరం పువ్వులను అప్పారావు వెంగళ్రావుకు యిచ్చి అతనివద్ద ఉన్న ఉంగరాన్ని తీసి కొన్నాడు. సరియైన సమయంలో తనకు కనకాంబరంపువ్వులను యిచ్చి తన ప్రాణాలను రక్షించినందుకుగాను వెంగళ్రావు అప్పారావుకు యెన్నో కృతజ్ఞతలు తెలిపి యింటికి బయలు దేరాడు.

అప్పారావు ఉంగరాన్ని అమ్మగా అతనికి యాభై రూపాయలు వచ్చాయి. ఆడబ్బుతో యేమి వ్యాపారం చేయడమా? అని అప్పారావుఆలోచిస్తుండగా అతనికి ఒక ఆలోచన వచ్చింది.

'కేవలం యాభై పైసలు ఖరీదు చేసే కనకాంబరం పువ్వులకు వెంగళ్రావు యాభై రూపాయల ఉంగరాన్ని యిచ్చి వేశాడు. సినిమానటి అయిన కనకవల్లి మీద వెంగళ్రావుకు గల మోజే దానికి కారణం. ప్రజల్లో యిటువంటి వెంగళ్రావులు చాలా మంది ఉన్నారు. అందుచేత ప్రజలకు సినిమా తారలమీద ఉన్న మోజును తను యెందుకు వాడుకో కూడదు? అని అప్పారావు ఆలోచించగా ఒక ఉపాయంతట్టింది

వెంటనే అప్పారావు చవటాపురంలో కనకవల్లి అభిమాన సంఘాన్ని స్థాపించాడు. తన దగ్గర ఉన్న డబ్బుతో రశీదు బుక్కులు కరపత్రాలు అచ్చు వేయించాడు. మనిషి ఒక్కింటికి నెలకు పావలా చందా చొప్పున ఆడవాళ్ళను మగవాళ్ళను కూడా కనకవల్లి అభిమాన సంఘంలో సభ్యుల్నిగా చేర్చాడు అప్పారావు ఇటువంటి సంఘాలకు సాధారణంగా స్థాపకులే అధ్యక్షులుగా ఉంటారు. కాబట్టి చవటాపురంలో కనకవల్లి అభిమాన సంఘాన్ని స్థాపించిన అప్పారావే సదరు సంఘానికి అధ్యక్షుడు అయ్యాడు.

ఆసంఘ సభ్యుల్లో యెక్కువగా మాట్లాడే సభ్యుల్ని కార్యవర్గ సభ్యులుగా అప్పారావుని నియమించాడు. యమ్మెల్యేలకు, యమ్మెల్సీలకు సినిమా తారల అభిమాన సంఘాలంటే ప్రత్యేకాభిమానం ఉంటుంది. కాబట్టి ఆ ఊరి యమ్మెల్యే యేదో ఒకవిధంగా తీరుబడి చేసికొని సదరు సంఘానికి యథావిధిగా ప్రారంభోత్సవాన్ని జరిపాడు. ఆవిషయాన్ని రాష్ట్రంలో గల దిన వార, పక్ష మాసపత్రిక లన్నీ ఫోటోలతోసహా, ప్రముఖంగా ప్రచురించాయి

తాము కనకవల్లి అభిమాన సంఘాన్ని స్థాపించిన సంగతిని అప్పారావు కనకవల్లికి తెలియజేశాడు అందుకు సాక్ష్యంగా ప్రారంభోత్సవ సమయంలో తీసిన ఫోటోలను కూడా పంపించాడు. అభిమానసంఘం ఆఫీసులో రోజూ పూజలుచేయడానికి ఒకపెద్ద ఫోటో ఉండాలి కాబట్టి మంచి పోజులో తీయించుకొన్న పెద్ద ఫోటో ఒకటి పంపవలసిందిగా అప్పారావు కనకవల్లిని కోరాడు

తన అభిమాన సంఘాన్ని స్థాపించినందుకు కృతజ్ఞతను తెలియ జేస్తూ కనకవల్లి అప్పారావుకు ఉత్తరం రాసింది ఆఉత్తరంతో పాటు ఒక ఫోటోను కూడా పంపించింది.

'ఆసమయంలో ఒకమంత్రివర్యుడు చవటాపురంలో పర్యటన చేస్తున్నాడు ఆమంత్రి పుంగవుని చేత అభిమాన సంఘ కార్యాలయంలో కనకవల్లి పటాన్ని ఆవిష్కరింప జేశాడు అప్పారావు

ఆపటానికి పూలదండలు వేయడం హారతులివ్వడం అభిమాన సంఘ సభ్యులకు నిత్యవిధి అయింది. కనకవల్లి నటించిన ప్రతిసినిమాకు మొదటి రోజునే మొదటి ఆటకు యీ అభిమాన సంఘ సభ్యులు హాజరు అయ్యేవారు. సినిమా ప్రారంభంలో చూపించే పేర్లలో కనకవల్లి పేరు వచ్చినప్పుడు యీ అభిమాన సంఘ సభ్యులు తెరకు హారతు లిచ్చి, కొబ్బరికాయలు కొట్టి కనకవల్లి యెడల తమకు గల భక్తి శ్రద్ధలను వెల్లడించేవారు. సినిమాలో కనకవల్లి కన్పించినప్పుడల్లా యీ అభిమాన సంఘ సభ్యులు చప్పట్లు కొట్టి, యీలలు వేసి, కనకవల్లికి ప్రజల్లో గల పలుకు బడిని తెలియ జేసేవారు.

అదే కాలంలో అమృతవల్లి అనే మరొకనటి ఉండేది. ఆమెకు కూడా చవటాపురంలో అభిమాన సంఘం వెలిసింది. కనకవల్లి నటన గొప్పదా? అమృతవల్లి నటన గొప్పదా? అనే విషయంలో యీ రెండు సంఘాలవారికి తరుచుగా వాదాలు జరుగుతుండేది. ఒకటి రెండుసార్లు యీ వాదాలు కొట్లాటలు, పోలీసుకేసులవరకూ కూడా వెళ్ళాయి.

ఇలాగ కొద్ది రోజులు గడిచేసరికి కనకవల్లి నటించిన "ముసుగులో గుద్దులాట"అనే సినిమా విడుదల అయింది. అది ఆమెనటించిన యాభయ్యవ చిత్రం. మామూలుగానే కనకవల్లి శృంగార సన్నివేశాల్లో చాలా దారుణంగా నటిస్తుంది. అందులో యిది ఆమెకు స్వర్ణోత్సవ చిత్రం కాబట్టి మరింత విజృంభించి నటించింది.

ఆసినిమాకు ప్రివ్యూయేర్పాటు చేశారు. కొంతమంది మంత్రులు కూడా బంధుమిత్రపరివార సమేతంగా ఆప్రివ్యూకు వచ్చి కనకవల్లితో తమకు గల సాన్నిహిత్యాన్ని వెల్లడించారు. సినిమాలో కనకవల్లి కన్పించినప్పుడల్లా ప్రేక్షకులు కేకలు వేసి, యీలలువేసి, నానాగందరగోళం చేశారు

'కనకవల్లి నటనను చూసి ప్రేక్షకులు హాహాకారాలు చేస్తున్నా'రని మర్నాడు అమృతవల్లి ముఠాకు చెందిన పత్రికలు రాశాయి.

కనకవల్లి నటనను చూసి ప్రేక్షకులు మెచ్చుకొని "ఆహా" "ఆహా" అన్నారు. అందుచేత సదరు కేకలు ఆహాకారాలేగాని హాహాకారాలు యెంతమాత్రం కావని కనకవల్లి ముఠాకు చెందిన పత్రికలు రాశాయి.

ఆసమయంలో 'స్మిత్' అనే అమెరికన్ కుస్తీ వస్తాదు ఒకడు యిండియాలో పర్యటన చేస్తున్నాడు అతను ఒకసారి కనకవల్లి నటించిన "ముసుగులో గుద్దులాట" సినిమాను చూడడం తటస్థించింది అతను సుమారు పదిహేను సంవత్సరాలనుంచి కుస్తీలు పడుతున్నాడుగాని ఆసినిమాలో గల శృంగార సన్నివేశాల్లో హీరో హీరోయిన్లు వేసిన పట్లులాంటి పట్లును అతను యెప్పుడూ చూడలేదు. అందుచేత ఆ సినిమాను వరుసగా అయిదారు సార్లు చూసి ఆపట్లు అన్నింటిని నేర్చు కొన్నాడు స్మిత్.

తరువాత స్మిత్ అమెరికా వెళ్ళాడు. తాను కనకవల్లిని చూసి నేర్చుకొన్న పట్లను అతను అక్కడ కుస్తీల్లో ప్రయోగించాడు. ఆపట్లు మిగిలిన వాళ్ళకు తెలియవు కాబట్టి అతనికంటే బలవంతులు కూడా అతని చేతిలో ఓడి పోయారు.

అప్పుడు స్మిత్‌తో ఓడి పోయిన వస్తాదు లందరూ రహస్యంగా ఒక సమావేశాన్ని యేర్పాటు చేశారు. బహుశా స్మిత్ యీ కొత్త పట్లు నన్నింటినీ యిండియాలో నేర్చుకొని ఉంటాడు. కాబట్టి యీ పట్లు అతను ఎవరివద్ద నేర్చుకొన్నాడో తెలుసుకోవడానికి ఇద్దరు డిటెక్టివ్‌లను యిండియాకు పంపించడానికి తీర్మానించారు.

అమెరికానుంచి యిద్దరు డిటెక్టివ్‌లు యిండియాకు వచ్చి స్మిత్ తిరిగిన ప్రదేశాల్లో వాళ్ళు కూడా తిరగడం ప్రారంభించారు. కనకవల్లి నటించిన సినిమా వాల్‌పోస్టరులో స్మిత్ వేసిన పట్టు లాంటి పట్టు ఒకటి వాళ్ళకు కన్పించింది. అప్పుడు వాళ్ళుకూడా సదరు సినిమాను చూశారు ఈసినిమాను చూసే స్మిత్ ఆ పట్లు నేర్చుకొన్నాడని వాళ్ళు అమెరికా వస్తాదులకు రిపోర్టు పంపించారు.

'వెంటనే సదరు సినిమా కాపీ హొకదాన్ని కొని తీసుకొని రావలసిందిగా అమెరికా వస్తాదులు డిటెక్టివులకు డబ్బు పంపించారు. అడిటె

ముగ్గురు మూర్ఖులు

క్షీ తులు ఆసినిమా కాపీని కొని అమెరికా తీసికొని వెళ్ళారు. అమెరికా వనితలందరూ ఆ సినిమాను చూసి, ప్రతి వనితా యీ సినిమాను చూసి నేర్చుకోవలసిన పట్లు చాలా ఉన్నాయని యేక గ్రీవంగా తీర్మానించారు. ఈవిధంగా కనకవల్లికి అంతర్జాతీయ ఖ్యాతి కూడా లభించింది.

భారతదేశానికి యింతటి పేరు ప్రతిష్ఠలు తెచ్చినందుకుగాను కనకవల్లికి సన్మానం చేసి 'శృంగారంలో మదించిన యేనుగు' అనే అర్థం వచ్చే 'శృంగార మత్తేభ' అనే బిరుదును యివ్వాలని చవటాపురం కనకవల్లీ అభిమాన సంఘం తీర్మానించింది. 'శృంగార మత్తేభ' అనేది మగవాళ్ళకు యివ్వవలసిన బిరుదు. అందుచేత కనకవల్లికి 'శృంగార మత్తేభ్య' అనే బిరుదును యివ్వాలని అప్పారావు సవరణను ప్రతిపాదించాడు. ఆ సవరణకు అందరూ అంగీకరించారు. బిరుదును యివ్వడంలో మన ప్రత్యేకత యేమీ లేదు. కనకాభిషేకం కూడా చేస్తే బాగా ఉంటుందని అప్పారావు తన ఉద్దేశాన్ని వెల్లడించాడు దానికి కూడా అందరూ తమ ఆమోదాన్ని తెలిపారు.

అప్పారావు వెంటనే సదరు తీర్మానాల కాపీని కనకవల్లికి పంపించాడు. ఈ సందర్భంలో మిగిలిన విషయాలను ముఖాముఖిగా మాట్లాడడానికిగాను సంఘాధ్యక్షులు అప్పారావుగారు కూడా వస్తున్నారని ఆ ఉత్తరంలో చెప్పించాడు అప్పారావు.

తరువాత మూడు నాలుగు రోజులకు అప్పారావు, సంఘం ఖర్చుల మీద మద్రాసు వెళ్ళి కనకవల్లిని కల్సుకొన్నాడు. 'ఈ నెలలో నాకు ఖాళీ లేదు. వచ్చే నెల పదిహేనవ తారీఖున మీ కార్యక్రమం యేర్పాటు చేయండి. నేను అప్పటికైతే రాగలను' అని కనకవల్లి అప్పారావుకు చెప్పింది.

'సరేనండి' అంటూ అప్పారావు కనకవల్లి వద్ద సెలవు తీసికొన్నాడు. తీరా బయల్దేరేముందు 'పువ్వుల నిమిత్తం బంగారమో' అని మెల్లిగా కనకవల్లితో అన్నాడు.

'ఓ, అదా? బంగారపు పువ్వులు మే మే యిక్కడ చేయించి వచ్చేటప్పుడు అక్కడకు తెస్తాము' అన్నది కనకవల్లి.

'అలాగే చేయండి. కానీ మొన్న అమృతవల్లి కనకాభిషేకం చేసినప్పుడు వాళ్ళు తులానికి పది పువ్వులు తయారు చేయించారు. అందుచేత ఆ పువ్వులు మరీ నాసిగా ఉన్నాయి. మన విషయంలో అలాగ ఉండకూడదు మన పువ్వులు బలంగా ఉండాలి. తులానికి అయిదు పువ్వులు చొప్పున వంద పువ్వులు తయారు చేయించాలి ఆ పువ్వు నమూనా కూడా మన సంఘం వారు నిర్ణయించారు అని అప్పారావు కనకవల్లికి మనవి చేశాడు.

'ఇప్పుడు మళ్ళీ దీనికి బంగారం యెందుకు? ఆ కనకాభిషేకం యేదో గిల్టు పువ్వులతో చేయించుకో కూడదా?' అన్నది కనకవల్లి తల్లి.

'గిల్టు పువ్వులతో కనకాభిషేకం చేయించుకోవడానికి నా అంతరాత్మ అంగీకరించడం లేదు. వంద పువ్వులూ కాను బంగారంతో చేయించవలసిందే దీని విషయంలో నువ్వు ఆట్టే యేమీ మాట్లాడ వద్దు' అని కనకవల్లి తల్లిని మందలించింది.

'సరేలెండి నేను వచ్చే నెల అయిదారు తారీఖుల్లో యిక్కడకు వస్తాను. నేను దగ్గర ఉండి పువ్వులు తయారు చేయిస్తాను' అన్నాడు అప్పారావు

'అలాగే చేయండి.'

అప్పారావు కనకవల్లి దగ్గర నుంచి చవటాపురం వచ్చి జరిగిన సంగతినంతా కనకవల్లి అభిమాన సంఘ సభ్యులకు తెలియ జేశాడు. అప్పటి నుంచీ అభిమాన సంఘ సభ్యులందరూ రాత్రింబగళ్ళు కష్టపడి పందిరి వేయడం, దానిని అలంకరించటం వంటి పనులు చేయడం ప్రారంభించారు. కనకాభిషేకం సభకు అధ్యక్షత వహించవలసినదిగా ఒక మంత్రిని ఆహ్వానించాడు అప్పారావు.

అదే సమయంలో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో కరువు యేర్పడింది. అందుచేత కరువు ప్రాంతాల్లో ఒకసారి పర్యటన చేయవలసినదిగా ప్రతిపక్ష సభ్యులు యీ మంత్రినే కోరారు. అప్పుడు మంత్రివర్యుడు వారితో యిలాగ అన్నాడు.

'మన దేశంలో కరువు యెప్పుడూ ఉంటుంది. అందుచేత అక్కడకు వెళ్లడం అంత అవసరమైనా పరవా లేదు. కనకాభిషేకం రోజూ ఉంటుందా? అందుచేత ముందు కనకాభిషేకానికి వెళ్ళవలసినదేనని మంత్రి పుంగవుడు ప్రతిపక్షాలకు ఖచ్చితంగా చెప్పివేసి, కనకాభిషేక మహోత్సవానికి తానే అధ్యక్షత వహించగలనని అప్పారావుకు టెలిగ్రాం యిప్పించాడు.


అప్పారావు మళ్ళీ అయిదారు తారీఖులకే మద్రాసు వెళ్ళాడు. కనకవల్లి తనకు వాడుకగా వస్తువులు తయారు చేసే వీరాచారిని రప్పించి వంద బంగారపు పువ్వులు తయారు చేయడానికి యిరవై తులాల బంగారం యిచ్చింది. అప్పారావు, రెండు పూటలా వీరాచారి కొట్టు దగ్గరకి వెళ్ళి పువ్వుల పనిని తనిఖీ చేస్తుండేవాడు. తాను చవటాపురం నుంచి తీసికొని వచ్చిన బంగారపు పువ్వు నమూనా లోనే వంద బంగారపు పువ్వులను మద్రాసులో తయారు చేయించాడు అప్పారావు.

పదమూడవ తారీఖునే వీరాచారి గీటు, తూనిక వగైరాలు చూపించి వంద బంగారపు పువ్వులను కనకవల్లికి అప్పగించి వేశాడు.

రహస్యంగా అప్పుడు కనకవల్లి తన సెక్రటరీతో యిలాగ చెప్పింది. 'సరిగ్గా కనకాభిషేకం సమయంలోనే పువ్వులు ఉన్న బరిణను అప్పారావుకు యిస్తాను. అతను అభిషేకం చేస్తాడు. వెంటనే నువ్వు ఆ పువ్వుల నన్నింటినీ జాగ్రత్తగా యేరాలి. తరువాత యేమనుకొన్నా యేం ప్రయోజనం లేదు. సెక్రటరీ 'అలాగే' అన్నాడు. పద్నాలుగవ తారీఖున కనకవల్లి తన సెక్రెటరీ వగైరాలతో సహా చవటాపురం బయల్దేరింది. అప్పారావు కూడా వాళ్ళతోనే కలిసి వచ్చివేశాడు.

కనకాభిషేక మహోత్సవం మంత్రిపుంగవుని అధ్యక్షతను జయప్రదంగా జరిగింది. సభా సమయంలో రెండు మూడుసార్లు కరెంటు ఆగిపోవడం వలన లైట్లు ఆరిపోయాయి. కరెంటు ఆగిపోవడం అనేది మామూలుగా జరిగే సంఘటనే కాబట్టి దానిని గురించి యెవరూ అంతగా పట్టించుకో లేదు.

'బంగారపు పువ్వులను నువ్వు యేరాలి' అని కనకవల్లి యెప్పుడైతే సెక్రటరీతో చెప్పిందో, అప్పుడే అతనికి ఒక ఆలోచన వచ్చింది. ఆ బంగారపు పువ్వుల్లాగ ఉండే వంద గిల్టు పువ్వులను అతను కొని రహస్యంగా తనతో పాటు చవటాపురం తీసికొనివచ్చాడు. కనకాభిషేకం అయిన తరువాత



అతను పువ్వులను యిత్తి, లెక్క పెట్టగా తొంబ్బై తొమ్మిదే ఉన్నాయి. ఆ తొంబ్బై తొమ్మిది పువ్వులు తాను తీసికొని, వాటికి బదులుగా తాను తీసికొని వచ్చిన గిల్టు పువ్వులు తొంబ్బై తొమ్మిది బరిణలో పెట్టాడు. కనకాభిషేకం పూర్తి అయిపోయి, హోటలుకు వచ్చిన తరువాత అతను ఆ బరిణను కనకవల్లికి యిచ్చి వేశాడు.

ఎలాగా, అప్పారావు దూరదృష్టి కలవాడు. కనకవల్లి మళ్ళీ మళ్ళీ చవటాపురం రాదు కాబట్టి తాను పెట్టబోయే కనకాభిషేకం కాఫీ హోటలు బోర్డును అప్పుడే కనకవల్లి చేత ఆవిష్కరింప చేశాడు.

మర్నాడు సెక్రటరీతోసహా కనకవల్లి మద్రాసు చేరుకొంది. సెక్రెటరీ తాను అపహరించిన బంగారపు పువ్వులను రహస్యంగా ఒక షావుకారుకు చూపించాడు. ఆ షావుకారు ఆబంగారపు పువ్వులను పరీక్షించి 'అవి బంగారపు పువ్వులుకావు, గిల్టు పువ్వులే' అని సెక్రెటరీతో చెప్పాడు.

సెక్రెటరీ అప్పుడు యింకో షావుకారుకు ఆ పువ్వులను చూపించాడు. అతను కూడా 'అవి గిల్టు పువ్వులే' అన్నాడు. బంగారు పువ్వులు యేమైనాయని సెక్రెటరీకి సందేహం కలిగింది. సెక్రెటరీ యీ విషయాన్ని దాచుకోలేక ఒకనాడు కనకవల్లితో యిలాగ అన్నాడు.

'అమ్మా! మనం బంగారపు పువ్వులు చేయించాం, గాని యెందుకో కనకాభిషేకం జరిగిన తరువాత పువ్వులను చూస్తే నాకు అనుమానంగా ఉంది.'

'హో, అలాగా!' అంటూ కనకవల్లి బంగారపు పువ్వులను తయారుచేసిన వీరాచారికి కబురు పంపింది. వీరాచారి వచ్చి కనకవల్లి చూపించిన బంగారపు పువ్వులను పరీక్ష చేశాడు.

'అమ్మా! యీ పువ్వులు నేను తయారు చేసిన పువ్వులు కాదు. అసలు యివి బంగారపు పువ్వులే కాదు. ఇవి కేవలం గిల్టు వేసిన 'పువ్వులు' అని చెప్పాడు.

అప్పుడు కనకవల్లికి సెక్రెటరీమీదనే అనుమానం వచ్చి తనలో యిలాగ అనుకొంది. వీరాచారి బంగారపు పువ్వులను తయారుచేసి నా చేతికే యిచ్చాడు. నేను ఆ పువ్వులను సరిగ్గా కనకాభిషేక సమయంలోనే అప్పారావుకు యిచ్చాను. అతను వెంటనే ఆ పువ్వులతో నాకు అభిషేకం చేశాడు. అందుచేత అసలు పువ్వులను అప్పారావు తీసికొనడానికి అవకాశం లేదు. తరువాత యీ పువ్వులు కొంచెంసేపు సెక్రటరీవద్దనే ఉన్నాయి. కాబట్టి సెక్రెటరీయే పువ్వులను మార్చడానికి అవకాశం ఉంది. సెక్రెటరీయే పువ్వులను మార్చి వేసినట్లయితే అతనే యీ విషయాన్ని నాతో యెందుకు చెబుతాడు?'

'ఇంతలో ఆమెకు మెరుపులాగ ఒక ఆలోచన వచ్చింది. తనకు చవటాపురంలో కనకాభిషేకం చేసినప్పుడు ఒక బంగారపు పువ్వు రవికలోనికి వెళ్ళిపోయింది. హోటల్లో తాను బట్టలు మార్చుకొంటున్నప్పుడు ఆపువ్వు దిగువను పడింది. అప్పుడు తాను ఆ పువ్వును తీసి పౌడరు డబ్బాలో వేసింది. ఒక వేళ సెక్రటరీయే పువ్వులను మార్చినట్లయితే ఆ పువ్వును మార్చలేదు కదా!'

అని కనకవల్లి తనలో అనుకొని, పౌడరుడబ్బాలో తాను వేసి ఉంచిన బంగారపు పువ్వును పరీక్ష చేయమని వీరాచారికి యిచ్చింది. 'అదికూడా గిల్టు పువ్వే'నని వీరాచారి కనకవల్లికి చెప్పాడు.

'బంగారపు పువ్వులకు బదులు గిల్టు పువ్వులు యెలాగవచ్చాయో' కనకవల్లికి బోధపడలేదు ఇతలో కనకవల్లితల్లికి యీ విషయమంతా తెలిసి యిలాగ అంది.

'అమ్మాయ్! దీన్ని గురించి యెందుకు అంతగా విచారిస్తావ్? అసలు నీ జీవితమే గిల్టు బంగారం. అది అసలు బంగారం కనుకనా! పత్రికల్లో నీ గురించి వ్రాసే పొగడ్తలు, నువ్వు యిచ్చే సమాధానాలు నూటికి తొంబై వంతులు అబద్ధాలేకదా! అందుకనే అసలు బంగారపు పువ్వులుకూడా నీ శరీరం మీద పడగానే గిల్టు పువ్వులుగా మారిపోయి ఉంటాయి అందుచేత నువ్వు దాన్నిగురించి ఆలోచించడం మంచిదికాదు'

'తల్లి ఘాటుగా చివాట్లు పెట్టిన తరువాత కనకవల్లి బంగారపు పువ్వుల ప్రసక్తిని యెప్పుడూ తీసికొని రాలేదు'' అని చూడామణి కనకాభిషేకోదంతాన్ని పూర్తి చేశాడు

'అయితే యింతకూ ఆ పువ్వులు యెలాగమారి

ముగ్గురు మూర్ఖులు

పోయాయి? అని చిదంబరం ప్రశ్నించగా, చూడా మణి తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

'అప్పారావే ముందుగా వంద గిల్టు పువ్వులను కొన్నాడు. తరువాత మద్రాసులో పేరాచారివేత అదే ఆకారంలో బంగారపు పువ్వులను చేయించాడు. కనకాభిషేకం సమయంలో తావాలను కొన్నప్పుడు లైట్లు ఆరిపోయే యేర్పాటు అతనే చేయించాడు. బంగారపుపువ్వులు ఉన్న బరిణను కనకవల్లి తన చేతికి యివ్వగానే తన జేబులో ఉన్న యెర్రరుమా లును పైకితీశాడు. అది దీపాలు ఆర్పడానికి గుర్తు అని అతను తనకు విశ్వాసపాత్రుడైన స్నేహి తునితో చెప్పాడు. వెంటనే అతని స్నేహితుడు దీపాలను ఆర్పివేశాడు. ఇంకొక జేబులో ఉంచు కొన్న గిల్టు పువ్వుల బరిణను పైకితీసి బంగారపు పువ్వుల బరిణను జేబులో పెట్టుకొన్నాడు. ఆ చీకట్లో యెవరూ యీ మార్పిడిని గమనించలేదు.

తరువాత అప్పారావు ఆ బంగారపు పువ్వులను కరిగించివేసి అమ్మగా, అతనికి సుమారు మూడువేల రూపాయలు వచ్చాయి. ఆ డబ్బుతో అతను కనకాభి షేకం కాఫీ హోటలును ప్రారంభించాడు. అప్పారావు స్వతహాగా తెలివైనవాడు, పట్టుదల కల వాడు కావడం వలన కొద్ది రోజుల్లోనే అతని వ్యాపా రం అభివృద్ధి అయింది. రెండుమూడు సంవత్స రాలు అయ్యేసరికి అతను తగినంత డబ్బు గడిం చాడు.

అప్పుడు అప్పారావు బంగారంతో నూరు కనకాం బరం పువ్వులను చేయించాడు. ఆ పువ్వులను తీసి కొని అప్పారావు మేనమామ దగ్గరకు వెళ్ళి యిలాగ అన్నాడు. 'మామయ్యా! ఇదివరకు నేను వ్యాపారానికి పెట్టుబడి కావాలని అడిగినప్పుడు నువ్వు మామూలు కనకాంబరం పువ్వులను నాకు యిచ్చావు. అందుకు గాను నీకు యిప్పుడు బంగారంతో చేసిన కనకాంబరం పువ్వులను యిస్తున్నాను. ఈ పువ్వులను తీసికొని నన్నాశీర్వదించవలసినదిగా కోరుతున్నాను.'

అప్పారావు మేనమామ అతని మాటలకు సంతో షించాడు.

'నీ తెలివితేటలకు పట్టుదలకు నేను చాలా సంతోషించాను. మా అమ్మాయి కనకరత్నాన్ని యిచ్చి నీకు పెళ్ళి చేస్తాను. ఈ బంగారపు పువ్వు లను నీకే కట్నంగా యిచ్చివేస్తాను' అని మేనమామ అప్పారావుతో అన్నాడు.

తరువాత అప్పారావుకు కనకరత్నంతో వివాహం జరిగింది. అప్పారావు చాకచక్యం వలన హోటలు వ్యాపారం పెరిగింది. అప్పుడు అప్పారావు రైల్వే స్టేషను దగ్గర ఒక భవనాన్ని కట్టించి హోట లును అందులోనికి మార్చాడు. దానికికూడా 'కనకాభి షేకం కాఫీ హోటలు' అనే పేరునే ఉంచాడు. అదే నువ్వు చూసిన కాఫీ హోటలు' అని చూడామణి చెప్పడం పూర్తి చేశాడు.

'చాలా ఆలస్యం అయింది. ఇక మనం బయలు దేరవచ్చు' నంటూ చంద్రరావు లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు.

ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య



ఎవడు దరిద్రుడు?

ఆస్తిపాస్తులూ, ధనమూ లేనివాడు దరిద్రుడని అందరూ అనుకుంటారు. కాని అది యథార్థం కాదు. ధనం సంపాదించవలెననే ఆశ ఎవరికి వుంటుందో వారే దరిద్రులు. ఎలా ధనం సంపాదించడం? అనే ఆలోచనతో వారికి మనస్సు ఎంతో కలతపడుతూ వుంటుంది రాత్రి నిద్ర పట్టదు. కాని, కూలినాలి చేసుకుని, ఆ దినానికి మాత్రం సంపాదించుకుని దాన్ని అవసరాలకు ఖర్చు చేసుకుని కాలం గడుపుతున్న బీదవాడు నిర్విచారంగా గుండెల మీద చెయ్యి వేసుకుని హాయిగా నిద్రపోతాడు. అందువల్ల ఆశలేనివాడే ధనవంతుడనీ, ఆశవున్నవాడే దరిద్రుడనీ చెప్పాలి.

దరిద్రుడు—తనకింతే ప్రాప్తమని ఉన్న దానితోనే తృప్తిపడతాడు. కాని ధనవంతునికి తృప్తివుండదు. వేలసంపన్నుడు లక్షాధికారి కావడానికి ప్రయత్నిస్తాడు. లక్షలు గడించినవాడు కోటీశ్వరుడు కావడానికి నానా విధాలా ఉపాయాలాలోచిస్తాడు. ఈవిధంగా ధనవంతుల ఆశలకు అంతం లేకుండా పోతుంది.

ఒకయోగి—తనకు యిష్టం లేకపోయినా ఏలాగో శ్రమపడి కొన్ని రాగి నాణెములను సంపాదించాడు అవి తనకు కావాలనే కోరిక అతనికి లేనే లేదు. వాటిని దరిద్రులకు పంచిపెట్టాలని అతని సంకల్పం. తనవద్దవున్న నాణెములను బీదలకు పంచిపెట్టగలనని అతడు వెల్లడి చేశాడు. అందువల్ల చాలామంది బీదవారు అతనిదగ్గరకు వచ్చారు.

వారిలో ఒక్కరికీకూడా ఒక నాణెమైనా ఆయన యివ్వలేదు. బీదలకిస్తానని చెప్పి యెవ్వరికీ యివ్వకపోవడం అక్కడ చేరినవారికి ఆశ్చర్యాన్ని కలిగించింది.

యోగికి నాణేలమీద ఆశ లేక పోలేదనీ, అంచేతే యెవ్వరికీ యివ్వలేదనీ కొందరనుకున్నారు.

అతడు పిచ్చివాడనీ, అందువల్లనే ఇలా చేస్తున్నాడనీ కొందరు భావించారు.

కొందరు బీదవారు తమకు డబ్బులు యివ్వాలని ప్రాధేయపడ్డారు.


‘మీరెవ్వరూ నిజంగా దరిద్రులు కారు; మీకివి యివ్వను; పొండి’ అని అతడు వారితో అన్నాడు.


ఆ సమయంలో ఆ రాజ్యాన్ని పాలిస్తున్న రాజు ఏనుగుపైని ఎక్కి ఆమార్గంగా రావడం తటస్థించింది. మహారాజుగారు వస్తున్నారంటూ జనం ఇటూ అటూ తప్పుకొనసాగారు. అప్పుడు యోగి త్వరగా ఏనుగువద్దకు వచ్చి తన రాగినాణేలను రాజుగారు కూర్చున్న అంబారీలోకి విసిరివేశాడు.

రాజు ఆశ్చర్యపోయాడు. ప్రజల ఆశ్చర్యానికి మేరలేదు.

అప్పుడు యోగి ఇలా అన్నాడు రాజువైపు చూస్తూ—‘ఓరాజా! నేను రాగి నాణేలను నీకు యివ్వాలని అంబారీలోకి విసరివాను. నా పనికి నీవు ఎంతమాత్రమూ ఆశ్చర్యపడనక్కర్లేదు...ఇక్కడున్న వాళ్లందరిలోనూ నీవే దరిద్రుడవు వాస్తవానికి నీకెంతో ఐశ్వర్యం వున్నది. సమస్త భోగాలూ అనుభవిస్తున్నావు. అయినా నీకు తృప్తిలేదు ఇంకా ఏవిధంగా సంపద కూడబెట్టనో ఆలోచిస్తూనే వుంటావు. ఉన్నరాజ్యం వుండగా—ఆశకొద్దీ యితర రాజ్యాలను ఆక్రమించడానికే ప్రయత్నిస్తూ వుంటావు పొరుగురాజ్యంమీద దండెత్తడానికి యిప్పుడు సిద్ధంగా ఉన్నావు. అందుకోసమే సైన్యాలను సమకూర్చుకుంటున్నావు. ఇలాంటి ఆలోచనలతో నీమనస్సు నిండి వుంటుంది. ఇట్టి ఆశ వుండడంవల్లనే నీవే గొప్ప దరిద్రుడననే తలపుతో నీకీ నాణేలను యిస్తున్నాను’ అన్నాడు.

ఈ మాటలు విని రాజు సిగ్గుతో తలవంచుకున్నాడు. ●





ఏది సత్యం? ఏదసత్యం?

సి. ఆనందారామం

జరిగిన కథ

కంట్రాక్టరు సుందర్రావుగారు అయిశ్వర్యవంతుడు. ఆయన భార్య శాంతమ్మ పెద్దకొడుకు కృష్ణమోహన్ మెడిసిన్ చదువుతున్నాడు — చిన్నకొడుకు వెంకట్రావు యమ్మెస్సీ చదువుతున్నాడు. తర్వాతది కల్యాణి. ఇద్దరన్నలకీ గారాబు చెల్లి ఆమె. కల్యాణికి వరాళి తటస్థపడతాడు. అతను పేదవాడు. వాళ్ళ పరిచయం ప్రేమగా మారుతుంది. తండ్రి ఆమె కొక పెద్ద సంబంధం తీసుకువస్తాడు. కల్యాణి ఇష్టపడలేదు. కొంత డబ్బు తీసుకుని వరాళితో మద్రాసు పారిపోవాలనుకుంటుంది. వరాళి అంగీకారాన్ని కూడా తీసుకుంటుంది.

3

తన అడుగుల చప్పుడుకు తనే భయపడుతూ నిశ్శబ్దంగా అన్నీ సర్దుకుంది కల్యాణి—

చటుక్కున కల్యాణికో ఆలోచన తోచింది — తను వెళ్ళిపోయాక తలిదండ్రులు తనకోసం వెతికిస్తే ...? తనమీది ప్రేమకొద్దీ వరాళికేదైనా అపకారం తలపెడితే? లేదా వరాళి దగ్గర్నుంచి తనను బలాత్కారంగా లాక్కొస్తే ? కొన్నిక్షణాలాలోచించి కాగితం కలం తీసుకుని గబగబ ఏదో రాసి తన పరుపుమీద పైకి కనపడేలా పెట్టి గదిబయటి కొచ్చింది.

చిన్నప్పటినుండీ అతి గారాబంగా పెంచిన తలిదండ్రుల్ని మోసంచేసి పారిపోతోంది. ఏదో ఆవేశంతో కేకలేసినా ఒక్క పూట తను అలిగి అన్నం తినకపోతే తల్లడిల్లిపోయే తల్లి — తను ప్రక్కన కూర్చుంటే నేగాని ఏపూటా భోజనం చెయ్యలేని తండ్రి—రేపు - తను లేకపోయాక ఏమవుతారు ? ఎలా బ్రతుకుతారు ?

పొంగి రాబోయిన దుఃఖాన్ని గొంతులోనే మింగేసుకుంది కల్యాణి. ఒక్కసారి—చివరిసారి—తండ్రిని చూడాలని ప్రాణం కొట్టుకుపోయింది అయినా ఒకవేళ తండ్రి లేస్తే తనింక ఇల్లు కదలలేదు. తల్లీ తండ్రీ ఉన్న ఫోటో ఒకటి పెట్టెలో పడేసుకుంది. అదురుతోన్న గుండెల్ని అదిమిపట్టుకుని గడపదాటింది— అంతకుముందే వరాళి టాక్సీతో సిద్ధంగా ఉన్నాడు ఒక్కమాట మాట్లాడకుండా టాక్సీలో కూర్చుంది కల్యాణి. స్టేషన్ చేరుకోగానే డబ్బున్న తన హేండ్‌బేగ్ తీసి వరాళికిచ్చింది కల్యాణి—

'అతి పవిత్రమైన దాంపత్య జీవితం ఇలా దొంగతనంతో ప్రారంభం కావటం నాకేదో అపశ్రుతిలా ఉంది కల్యాణీ !'

తీసుకోలేక తీసుకోలేక ఆ బేగ్ అందుకుంటూ అన్నాడు వరాళి.

'అయినవారందర్నీ వదిలి మిమ్మల్ని నమ్ముకున్న నన్ను ఇలాంటి మాటలతో చిత్రహింస చెయ్యటం న్యాయమేనా ?'

కల్యాణి ఆపుకున్న దుఃఖమంతా ప్రవాహంలా బయటికొచ్చింది— వరాళి కంగారుపడి పోయాడు. కల్యాణి వెన్నుమీద చేత్తో నిమురుతూ బుజ్జగింపుగా 'ఊరుకో కల్యాణీ! ఊరుకోవూ! నువ్వేడుస్తే నాలో శక్తులన్నీ హరించుకు పోతాయి. మనసు పని చెయ్యదు. ఛ! కళ్ళు తుడుచుకో !'

అంటూనే తన చేత్తో కళ్ళు తుడిచాడు కల్యాణి తేరుకుని పైట కొంగుతో కళ్ళూ ముఖమూ తుడుచుకుంది.

వరాళివెళ్ళి మద్రాస్‌కు టికట్లు తెచ్చాడు. ట్రయిన్ వచ్చేవరకూ కల్యాణి వరాళిచేతిలో తనచెయ్యివేసి అలా కూర్చుంది మాట్లాడకుండా ... మాట్లాడించాలని వరాళి కూడా ప్రయత్నించలేదు.

ట్రయిన్ ప్లాట్‌ఫారం మీదికొచ్చాక కల్యాణిని చెయ్యిపట్టుకుని రైల్లో కూర్చోబెట్టాడు, తనూ ఎక్కి కూర్చున్నాడు —

పెద్ద అరుపుతో రైలు కదిలింది ముందుకు— కల్యాణి చటుక్కున కూర్చున్న చోట్నుంచి లేచి తలుపు దగ్గర నిలబడింది. ఆ చీకట్లో కళ్ళు చిల్చుకు చూసింది తమ ఇంటివైపు. పెద్ద ప్రహరీ గోడమాత్రం భయంకరంగా లీలగా కనిపించింది. అది కూడా కనుమరుగయ్యాక దీర్ఘంగా నిట్టూర్చి వరాళి ప్రక్కన కూర్చుని అతనిచేతిని తన చేతిలోకి తీసుకుని వరాళి భుజంమీద తలవాల్చి కళ్ళు మూసుకుంది. తనచేతిని ఆమె భుజం చుట్టూచుట్టి లాలనగా తట్టాడు వరాళి.

ఓదార్పుగా

* * *

చాలామంది శ్రీమంతుల బిడ్డల్లాగే కల్యాణికూడా ఏడు దాటాక కాని నిద్ర లేవలేదు. అంచేత ఎనిమిది గంటలవరకూ కల్యాణి లేవకపోవటం శాంతమ్మకు ఆశ్చర్యం కలిగించకపోయినా విసుగు కలిగించింది.

'అబ్బబ్బ! ఏం నిద్రలో! ఎంత ఆలస్యంగా నిద్రలేస్తే అంత నాగరికత ఎక్కువైనట్లు! మంగమ్మా! వెళ్ళి అమ్మాయిగారికి మేలుకొలుపులు పాడు!'

ఎంతమంది పనివాళ్ళున్నా భర్తకూ పిల్లలకూ స్వయంగా కాఫీలు కలుపుతుంది శాంతమ్మ. వంట వంటమనిషి చేసినా వడ్డనమాత్రం స్వయంగా చేస్తుంది.

టిఫిన్ తీసుకోవటం ముగించిన భర్తకి కాఫీ కప్పులో పోస్తోంది శాంతమ్మ. పాలి



ఏది సత్యం?...

పోయిన ముఖంతో పరుగెత్తుకొచ్చింది మంగమ్మ.

'అమ్మగోరూ! అమ్మాయిగోరు గదిలో లేరు—'

శాంతమ్మ చేతిలోంచి కాఫీకెటిల్ క్రిందపడి ముక్కలయింది. శాంతమ్మ విభ్రాంతిలోంచి తేరుకునేలోగానే యాభై యేళ్ల సుందర్రావుగారు చిన్న పిల్లాడిలా పరుగెత్తి కల్యాణి గదిలో కెళ్లారు—

ఖాళీగా ఉన్న కల్యాణి గదిలో అయోమయంగా తిరుగుతూ ఇల్లంతా దద్దరిల్లేట్లు 'కల్యాణీ!' అని పిలిచారు. ఆ పిలుపుకు ఇంట్లోఉన్న జనమంతా ఆ గదిలోకి చేరారుకాని కావలిసిన కల్యాణిమాత్రం కనపడలేదు—

'అందరూ దెయ్యాల్లా నా వైపు చూస్తారేం? బాత్ రూంలో ఉందో, తోటలో ఉందో, ఎక్కడుందో చూడండి—'

అంతరాంతరాలలో శంకను ఆశ మాటతో కప్పేస్తుండగా అన్నారు సుందర్రావుగారు.

'నాన్నగారూ! అటు చూడండి? కల్యాణి మంచంమీద ఉత్తరం...'

ఉత్తరంవైపు చూపిస్తూ అన్నాడు కృష్ణమోహన్ — వణికే చేతులతో ఆ ఉత్తరం అందుకున్నారు సుందర్రావుగారు—అందులో అక్షరాలన్నీ అలుక్కుపోయినట్లు కనిపించాయి. ఎంత ప్రయత్నించినా చదవలేక పోయారు. అందరూ ఆతృతగా తనవైపే చూస్తూ ఉండడం ఆయనకు మరింత కోపం తెప్పించింది.

'మీరంతా ఎందుకిక్కడ? పొండి!' అని అరిచారు గట్టిగా—

ఎక్కడివాళ్లక్కడకు వెళ్లిపోగానే తలుపు లేసేసుకుని పసిపిల్లాడిలా బావురుమని ఏడ్చారు—ఎంతో సేపటికికాని తనను తాను సమ్మాళించుకోలేక పోయారు. అతి కష్టంమీద కూడదీసుకుని ఆ ఉత్తరం తెరిచారు.

'పూజ్యులైన అమ్మకు, నాన్నగారికి,

కడసారి ప్రమాణాలు. చిన్నప్పటినుండీ నేను కోరినదల్లా ఇచ్చారు. స్త్రీ జీవితానికి అతి ముఖ్యమయిన వివాహ విషయంలో మాత్రం నా కోరికను త్రోసిపుచ్చారు. మీరు స్థిరపరచిన సంబంధాన్ని నేను చేసుకోలేను. నాకు ఈ జీవితంమీద విరక్తి కలిగింది - నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను —నా కోసం వెతికించకండి—

నమస్కారాలతో,
మీ కుమార్తె
కల్యాణి...'

దడదడలాడే గుండెలతో నోట మాట రాకుండా బెదురు చూపులతోనే తనను మూగగా ప్రశ్నిస్తోన్న శాంతమ్మ చేతికి కల్యాణి ఉత్తరాన్ని అందించి కుర్చీలో కూలబడి పోయారు సుందర్రావుగారు— అయోమయంగా ఉత్తరాన్ని చూస్తోన్న శాంతమ్మ చేతుల్లోంచి ఆ ఉత్తరం అందుకుని చదివి వినిపించాడు కృష్ణ—

కృష్ణ చదవటం పూర్తి కాకుండానే స్మృతి తప్పి పడిపోయింది శాంతమ్మ.

'శాంతీ!' అంటూ శాంతమ్మను రెండు చేతులతో ఎత్తుకుని మంచంమీద పడుకోబెట్టారు సుందర్రావుగారు—

కృష్ణ డాక్టర్‌కి ఫోన్ చేశాడు.

స్మృతి వచ్చిన వెంటనే సుందర్రావుగారి ముఖంలోకి చూస్తూ 'కల్యాణొచ్చిందా?' అంది శాంతమ్మ.

అందరూ ముఖాలు వాల్చుకున్నారు—

'ఏం కృష్ణా? కనపడలేదా?'

'ఈ ఊళ్లో ఎక్కడా ఆమాకీ దొరకలేదమ్మా! ఇంకా వెతుకుతాం! తప్పకుండా ఎక్కడో ఓచోట ఉంటుంది. మేం తీసుకొస్తాం! నువ్వు అధైర్య పడకు—'

'అది మొదటినుంచీ పట్టుదల పిల్ల. అన్నంతా చేసి తీరుతుంది. పాపిష్టిదాన్ని. నా నోటితోనే నా బిడ్డని 'చావమ'ని తిట్టాను, వాకిడుపుకు నేనే చిచ్చు పెట్టుకున్నాను...'

కుమిలి కుమిలి ఏడవసాగింది శాంతమ్మ.

'మీరలా హైరాన పడకూడదమ్మా!' డాక్టర్ హెచ్చరించాడు.


'చేసిన పాపానికి కనీసం ఏడవ్వొద్దంటారా? ఇంక నా బ్రతుక్కి విశ్రాంతి ఉందా? అయ్యో! దాని మేలుకోరే, అది చిర్లిగవ్వలేని వాడిని చేసుకుంటావంటే చెప్పుకోలేక పోయాను. ఆ చికాకులో చావమని తిట్టాను. అదొక్కటే గుర్తుంది దానికి— పసితనంనుంచీ దాని మారాలన్నీ ఎంత శాంతంగా సహించానో గుర్తులేదు. దానికి కాస్త ఒళ్లు వెచ్చబడితే ఎంత తల్లడిల్లి పోయేదాన్నో గుర్తులేదు. దాని కాలికి చిన్నదెబ్బ తగిలితే నామనసు ఎంత దెబ్బతినేదో గుర్తులేదు—అన్ని గుర్తులూ తుడిపేసుకుని అన్ని బంధాలూ తీసేసుకుని ఎగిరిపోయింది. ఈ బ్రతుకు చావుకంటె భయంకరం చేసిపోయింది—కల్యాణీ! నువ్వు సుఖపడలేవన్న భయంకొద్దీ ఆ పెళ్లి వద్దన్నందుకు ఇంత శిక్షా తల్లీ!'


శాంతమ్మ ఆవేదన చూస్తున్న అందరి కళ్లల్లోనూ నీళ్లు తిరిగాయి.

సుందర్రావుగారు లేచొచ్చి శాంతమ్మ పక్కన కూర్చున్నారు.

'శాంతా! ఎందుకలా కృంగిపోతావ్!

ఉరేయ్ దోశలూ ఉప్పు జాస్తిగా వుండాలు!! పిండిరుబ్బేప్పుడు కాస్త చమటు బాగా ఒడుచుకుని మరీ రుబ్బురోయ్!!





దానిని మీరే స్వయంగా వేయ వద్దు...!

Prestige ప్రెస్టిజ్ ప్రెషర్ కుక్కర్‌తో ఏదీ పాడవదు. ఎందుకంటే. అది జీవితమంతా వాడకానికి డిజైన్ చేయబడింది. ప్రెస్టిజ్ మాత్రమే మీకు అమ్మకము తరువాత సర్వీసు సదుపాయమును భారత దేశమంతటా ఇచ్చును.

నకిలీ విడి భాగములు వుంటాయి, జాగ్రత్త! శ్రమను కొని తెచ్చు కోకండి! ప్రెస్టిజ్ సర్వీసు కేంద్రములు మరియు ఆమోదింపబడిన డీలర్ల వద్ద అసలైన విడి భాగములు లభిస్తాయి.

ప్రెస్టిజ్ విడి భాగములను సునాయాసంగా తెలుసుకో వచ్చును! నీలిరంగులో 'ప్రెస్టిజ్' మరియు టిటి. ప్రైవేట్ లిమిటెడ్ అని ముద్రించబడిన పోలిథీన్ సంచీలలో అవి సీలు చేయబడి వుంటాయి.

ఉత్పాదకులు:

టిటి (ప్రైవేట్) లిమిటెడ్, బెంగుళూరు-18

పంపిణీదార్లు:

మెసర్స్. పార్కో,
16-బి. కన్నాట్ ప్లేస్,
న్యూ ఢిల్లీ.

మెసర్స్. షాలిమర్ ట్రేడర్స్
111, మహాత్మా గాంధీ రోడ్.
బొంబాయి-1.

మెసర్స్. బాలుభాయి బ్రదర్స్
87, కానింగ్ స్ట్రీట్,
కలకత్తా-1.

మెసర్స్. మహమ్మద్ ఇబ్రహీమ్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
7/8. మౌంట్ రోడ్, మద్రాసు-2.

ప్రత్యేక సర్వీసు స్టేషన్లు:

[illegible] ప్రాంతములు

1. మద్రాసు: మెసర్స్. మహమద్ ఇబ్రహీం & కంపెని ప్రైవేట్ లిమిటెడ్, 7/8, మౌంట్‌రోడ్.
2. హైదరాబాదు: మెసర్స్. మహమద్ ఇబ్రహీం & కంపెని ప్రైవేట్ లిమిటెడ్, 5-8-522, అబిడ్‌రోడ్.
3. గుంటూరు మెసర్స్. గ్యాస్ & జనరల్ ట్రేడర్స్, 4 వ లైను, బ్రాడీపేట
4. విజయవాడ: మెసర్స్ విజయవాడ గ్యాస్ కంపెని, గవర్నరుపేట సెంటర్.
5. విశాఖపట్టణం: మెసర్స్. ఆరిఫ్ షాప్ (ఏజన్సీస్), మెయిన్ రోడ్.

ఏది సత్యం?...

ఇంతవరకూ కల్యాణి పోయినట్లు జుజావు దొరకలేదు — ఎక్కడో క్షేమంగా ఉండి ఉంటుంది. తప్పకుండా వస్తుంది...'

కొన్ని గంటల్లోనే సుందర్రావుగారి ముఖంలోకి నూరేళ్ల వృద్ధాప్యం వచ్చేసింది. వణుకుతోన్న ఆయన గొంతుకలో ఏకోశానా ధైర్యం ధ్వనించలేదు.

'నేనేం కృంగిపోవటం లేదండీ ! చాలా ధైర్యంగా ఉన్నాను. మీరు దిగులు పడకండి—నాకు తెలుసు—కల్యాణి మిమ్మల్ని చూడకుండా రెండురోజులైనా ఉండలేదు —రేపు—లేకపోతే ఎల్లుండి వచ్చేస్తుంది. రాగానే సౌరికే ఇచ్చి లక్షణంగా పెళ్లి చేద్దాం ! అదిగో అలా కళ్లనీళ్లు నింపుకోకండి— మీ ఆరోగ్యం పాడయితే నేను సహించలేను — నన్ను మీ చేతులమీదుగానే దాటిపోనివ్వండి. అహ ! నేను చావను. బ్రతుకుతాను. కల్యాణి పెళ్లి చూస్తాను. ఏమండీ ! కల్యాణిపెళ్లి కెలాటి పట్టుచీర కొనుక్కోను ? ఒక్క ఆడపిల్ల. పెళ్లి ఘనంగా చెయ్యాలి. మీరు పెళ్లిఏర్పాట్లు చేసెయ్యండి—కల్యాణిరాగానే వెంటనే సౌరికిచ్చి పెళ్లిచేసేద్దాం...'

నిగ్రహించుకోలేక శాంతమ్మ చేతులతో ముఖం కప్పుకుని 'శాంతా!' అన్నారు సుందర్రావుగారు దీనంగా—

'క్షమించండి ! నన్ను క్షమించండి. మీ కల్యాణిని మీకు కాకుండా చేసినదాన్ని నేనే ! నా ఇంటికి నేనే నిప్పు పెట్టుకున్నాను—ఆ మంటల్లో కాలిపోతున్నాను—'

శాంతమ్మ నోరు గట్టిగా నొక్కారు సుందర్రావుగారు—

'కోపంలో చికాకులో లక్ష మాటలంటాం ! అంతమాత్రంచేత మన పిల్లల మీద మనకు ప్రేమ లేనట్లా శాంతా ? ఊరుకో! అయినా అమ్మాయికే అపాయమూ జరిగిఉండదు. క్షేమంగా ఉండి ఉంటుంది. వస్తుంది.'

'అవునవును. క్షేమంగానే ఉంది. వస్తుంది...' ఇద్దరికళ్లలో నీళ్లకూ ఆనకట్టలేకుండా పోయింది—

దీనంగా లోపలికొచ్చారు రామచంద్రరావుగారు.

'అమ్మాయి జాడ తెలిసిందా ?'

శాంతమ్మ సుందర్రావుగార్ల కళ్లు రెండూ ఒక్కసారిగా ప్రశ్నించాయి.

'లేదు.'

'ఖమ్మం దగ్గర ఎవరో ఆడది రైలు క్రిందపడి చచ్చిపోయిందిట ! ముఖమంతా నచ్చడయి ఆనవాలు తెలీటం లేదుట !'

సందర్భశుద్ధి తెలియని నౌకరొకడు వాగాడు. కెవ్వుమని ఆర్తనాదం చేసింది శాంతమ్మ.

వెంటనే మళ్లీ స్మృతి తప్పింది.

* * *

రిజిస్ట్రారాఫీస్‌లోంచి బయటకొచ్చి చంద్రశౌరి చేతిలో చెయ్యేసి ప్రపంచాన్నంతా గర్వంగా చూసింది కల్యాణి. అంతులేని సంతృప్తితో ఆమెకళ్లు మెరిసి పోతున్నాయి. అవధులు తెలియని ఆనందంతో ఆమె సర్వాంగాలూ పరవశిస్తున్నాయి.

ఇంటికి చేరుకోగానే కల్యాణిని అతి గాఢంగా హృదయానికి హత్తుకొని నలిపేసాడు సౌరి. అతని ఉద్రేకానికి కల్యాణి ఆశ్చర్యపోయింది. అంతకుముందు నెలరోజులుగా (రిజిస్ట్రారాఫీస్‌లో పేర్లిచ్చిన నెలరోజులకుగాని పెళ్లికాదు) ఒకే ఇంట్లో ఉంటున్నా, సాధారణ స్నేహితుడిలా మాట్లాడే సౌరినిచూసి అతనికి ఉద్రేకం చాలా తక్కువ అనుకొంది.

'కల్యాణీ ! ఈ కౌగిలి ఇలాగే ఉండిపోవాలి. బ్రతికినంతకాలం ఇలా ఒకటిగా బ్రతకాలి—'

కల్యాణిని మరింత గాఢంగా హత్తుకుంటూ అన్నాడు సౌరి.

రొప్పుతూ అతణ్ణి విడిపించుకుని దూరంగా జరిగింది కల్యాణి—

'ఇన్నాళ్లూ లేనిది ఇవాళ ఇలా కట్టలు తెంచుకుని ప్రవహిస్తుందేవిటి మీ ప్రేమ ?'

తన చేతిలో వివాహపత్రాన్ని కల్యాణి మీదకి విసురుతూ నవ్వాడు సౌరి—

'ఇదుగో ! ఇది ! ఇది కట్టలన్నీ తెంపేసింది. ఇంక నన్నెవరూ ఆపలేరు. నిన్నెవరూ రక్షించలేరు.'

కల్యాణి ముత్యాల లాకెట్ కాంతులను తన చేతులతో చిందర వందర చేసేసాడు సౌరి.

అతని హృదయంమీద శిరస్సు వాల్చిన కల్యాణి కళ్లు రమోద్పు లయ్యాయి.

'ఇంతకు మించిన రక్షణ ఏ స్త్రీ కోరు

ఉంటుంది ?' అంది మెత్తగా.

ప్రతి ఉంగంలోనూ కల్యాణి నింపు కొన్న అందాలు వసౌళి కళ్ళను చెదర గొట్టాయి. ఆ చెదిరిన కాంతులు కల్యాణి చీర జరీ అంచులలో విరిగిపోయి కల్యాణి గుండెలలో నిండుకున్నాయి. భూత భవిష్యత్తులనూ, ప్రపంచాన్నీ, చివరకు తమ అస్తిత్వాన్ని కూడా మరిచిపోయారా దంపతులు—

మెడ్రాస్‌లో బోలెడన్ని కాలేజీలు. పత్రికల్లో అంతులేనన్ని ప్రకటనలు—

వసౌళీ, కల్యాణీ చాలా ఉద్యోగాలకు అప్లై చేసారు—

'అయిదారు కాలేజీలలో పోస్టులు ఉన్నాయి. తప్పకుండా ఏదో ఒకటి వస్తుంది. నాకు ఫస్ట్‌క్లాసొచ్చింది. అసలు లెక్చరర్ అభ్యర్థులు తక్కువ. నాకూ ఏదో ఒక ఉద్యోగం దొరికిన వెంటనే మనం మీ నాన్నగారి అప్పు తీర్చెయ్యాలి...'

కల్యాణికి నవ్వొచ్చింది. తను తెచ్చిన డబ్బును అప్పు అనుకునిగాని అతను భరించలేడు. అది తీర్చాకకానీ స్థిమిత పడలేడు. తనతండ్రి డబ్బు తను తెచ్చుకుంది. పైగా తండ్రి కిదొక నష్టం కాదు. అంచేత ఇదొక పెద్ద అధర్మంకాదని అతనికి నచ్చజెప్పి ప్రయోజనం లేదు. ఏరకంగానూ ఏ కొద్దిపాటి ధర్మాతిక్రమణనూ అతనిమనసు సహించలేదు—

ఏపిటో ఈ దృఢవ్రతం?

'ఏమయిందీ ?' మెట్లెక్కి వస్తూన్న వసౌళిని ఆదుర్దాగా అడిగింది కల్యాణి.

చేతిలో ఉన్న సర్టిఫికేట్ల ఫైలు విసిరేసి కుర్చీలో కూలబడి చేతుల్లో తలదాచుకున్నాడు వసౌళి—కల్యాణి కర్థమయింది.

ఈ సారికూడా వసౌళి సెలెక్ట్ కాలేదు.

మొదట్లో మొదట్లో చాలా ఉత్సాహంగా ఇంటర్‌వ్యూల కెళ్ళేవాడు వసౌళి.

కొన్నిచోట్ల అసలు ఖాళీలు లేకుండానే ఊరికే ప్రకటించారు (సరదాకి !)

మరికొన్నిచోట్ల అదివరకే పార్ట్ టైమ్‌గా పనిచేస్తున్న వాళ్ళని ఫుల్ టైమ్ లెక్చరర్స్‌గా చెయ్యడానికి ఎడ్వర్ టైజ్ చేసారు.

మరికొన్నిచోట్ల ఒక అభ్యర్థిని దృష్టిలో ఉంచుకుని పోనీలే అని మిగిలిన వాళ్ళని కూడా ఇంటర్వ్యూలకు పిలిచారు.

ఇంకా కొన్నిచోట్ల తమకు కావలిసిన

వాడికి ఉద్యోగం ఇవ్వటం కోసమే ఉద్యోగం సృష్టించినా గుండదని ప్రకటన చేసాడు.

ఇలా పత్రికా ప్రకటనలో అతనికి కనుచూపు మేరలో కనిపించిన ఉద్యోగాలన్నీ ఎండమావులయ్యాయి.

కల్యాణి ఒక కాలేజిలో డిమాన్‌స్ట్రేటర్‌గా సెలెక్టయింది. కానీ 'నా భార్య సంపాదనమీద జీవిస్తున్నానన్న భావన సహించలేను ఒక పురుషుడిగా నా సంపాదనతో నాభార్యను పోషించటమే నా కానందం' అన్న మౌళిమాటలు గుర్తొచ్చి వచ్చిన ఉద్యోగాన్ని వదులుకుంది — మౌళికుద్యోగ మొచ్చాక కాని తనసలు ఉద్యోగ ప్రయత్నమే చెయ్యకూడదనుకొంది.

ఒక ప్రక్క కల్యాణి తెచ్చిన డబ్బు తరిగిపోతోంది. పట్టుమని పదిరూపాయలుకూడా మిగలలేదు. ఉద్యోగాలు లేవు

లెక్చరర్ ఉద్యోగానికి తప్ప మరి దేనికీ అప్లైకూడా చేయనని అన్న మౌళి చివరకు హైస్కూల్లో ఉద్యోగానికి అప్లై చేసాడు. ఆ మాస్టరుద్యోగానికి బి. ఎ. చదివినవాళ్లు ఆరుగురు, యమ్. ఏ. లు నలుగురూ ఇంటర్వ్యూకి వచ్చారు.

'మీరు యమ్. ఏ. ఫస్ట్‌క్లాస్‌లో ప్యాసయ్యారు మీకు హైస్కూల్లో ఉద్యోగం తప్పకుండా ఇవ్వచ్చు కానీ మీరు మా హైస్కూల్లోనే ఉంటారని నమ్మకమేమిటి? ఎక్కడైనా కాలేజిలో ఛాన్స్ దొరికితే వెళ్లిపోతారు. మధ్యలో మా పిల్లలు బాధపడాల్సివస్తుంది' అన్నాడు హెడ్మాస్టర్—మౌళి మాట్లాడలేకపోయాడు.

'మీరు కనీసం మూడు సంవత్సరాలు మా స్కూల్లోనే పనిచేస్తానని వ్రాసి సంతకం చేసిస్తే వెంటనే ఈ ఉద్యోగం మీకిస్తాము.'

అన్నాడు హెడ్మాస్టర్.

గతుక్కుమన్నాడు మౌళి. మూడు సంవత్సరాలు— ఈలోగా తన కేదైనా లెక్చరర్ ఉద్యోగంవస్తే చేతులారా వదులుకోవాలి

'రేపు ఆలోచించుకుని చెప్తాను' అన్నాడు చివరికి.

'మీ యిష్టం' అని మరో అభ్యర్థిని ఇంటర్వ్యూకు పిలిపించాడు హెడ్మాస్టర్.

కల్యాణి తెచ్చిన కాఫీ అందుకుంటూ జరిగిందంతా వివరించాడు మౌళి,

ఏది సత్యం?...

'ఏం చెయ్యమంటావ్?,' అన్నాడు దిగాలుగా—ఏమనగలదు? అతనికి ఉద్యోగం ఇష్టంలేదని అర్థమవుతోనే ఉంది.

'పోనిస్తురూ! ఇంతోటి ఉద్యోగమూ పోతే పోయింది మూడేళ్లకు 'కాంట్రక్టు' రాసియ్యాలంటే కష్టంకదూ! ఏమో! ఈలోగా లెక్చరర్ ఉద్యోగమే దొరుకుతుందేమో?' అంది—

మౌళిముఖం వికసించింది—

పదిరూపాయలు కూడా ఖర్చయిపోయాయి. కల్యాణి వంటిమీది నగలొక్కొక్కటీ బజారు చేరుకుని రూపాయల రూపంలో తిరిగొచ్చి హరించుకుపోతున్నాయి. సంవత్సరం తిరిగింది. మౌళికుద్యోగం దొరకలేదు కల్యాణిమెళ్లో మంగళసూత్రాలు మాత్రం మిగిలాయి.

తనేం తిన్నా మౌళికిమాత్రం ఏలోపమూ చెయ్యలేదు కల్యాణి. ఉద్యోగం వచ్చినా రాకపోయినా ఇంటర్వ్యూలకు వెళ్లి రావటానికి బోలెడు ఖర్చవుతోంది. కల్యాణి వంటిమీది నగలు మాయమవటం గమనించే వరకూ డబ్బంతా ఖర్చయి పోయిందని మౌళికి తెలియదు. విపరీతంగా బాధపడ్డాడు. ఆ హైస్కూల్ ఉద్యోగమయినా వప్పుకోవలసిందని పశ్చాత్తాప పడ్డాడు ఇప్పుడా హైస్కూళ్లలోనూ ఖాళీలు లేవు—

ఇంట్లో వరుకులు నిండుకున్నాయి. అమ్మేందుకేదీ కనిపించలేదు కల్యాణికీ. చివరకు తన మంచి చీరలొక్కొక్కటీ తీసి సెకండ్‌హాండ్ బట్టల మార్కెట్‌లో సగం ధర కమ్మి తనొక నాలుగు కట్‌పీసెస్ చీరలు కొనుక్కుని కొన్నాళ్లు గడిపింది — చిన్న సూట్‌కేస్‌తో రావటం వల్ల కొంచెం చీరలే తెచ్చుకోగలిగింది— అవీ అయిపోయాయి.

కూర కలుపుకుని 'సాంబారు' అన్నాడు మౌళి. కల్యాణి కదలలేదు. తలవంచుకు నిలబడింది. మౌళి కర్థమయింది.

'పోనీలే! పెరుగు — మజ్జిగ —' అన్నాడు—

చారుగిన్నె ముందు పెట్టి కల్యాణి వెక్కి వెక్కి ఏడ్చేసింది. ఆమెనెలా ఓదార్చాలో అర్థం కాలేదు మౌళికి—

మరో రెండురోజులు గడిచాయి.

ఉదయం ఎనిమిదయినా కల్యాణి కాఫీ ఇవ్వలేదు

'కల్యాణీ! తల పగిలిపోతోంది. కాఫీ!' అన్నాడు మౌళి—

మూర్తీభవించిన శోకదేవతలా కల్యాణి మౌళిముందు నిలబడింది—

'పాపిష్టిదాన్ని మౌళీ! ఒట్టి పాపిష్టిదాన్ని. ఏమియ్యగలను మీకు?'

ఏడుస్తూ అతని వళ్లో వాలిపోయింది.

మౌళికి కూడా కళ్లలో నీళ్లు తిరిగాయి—

'పాపిష్టితనం నీది కాదు. నాది. ఆ గర్భశ్రీమంతురాలివి. ఇన్నికష్టాలు తెచ్చిపెట్టాను'

'లేదు లేదు మౌళీ! ఇలా మీ వళ్లో తలపెట్టుకుంటే నాకే కష్టమూ తెలియటం లేదు. కానీ మీరు కాఫీకూడా లేకుండా ఇలా ఉండటం సహించలేకుండా ఉన్నాను. మీ రేమీ అనుకోనంటే ఒక మాట!

'నీ మాటలకు అనుకోవట మేమిటి? చెప్పు?'

'ఇక్కడి గర్ల్స్ హైస్కూల్లో సైన్స్‌టీచర్ ఉద్యోగం ఖాళీఉంది— ప్రయత్నిస్తే దొరుకుతుందేమో? చేరిపోనా'

మౌళి దీర్ఘంగా నిట్టూర్చాడు—

'ఒకనాడు నీ సంపదమీద ఆధారపడనని దంభాలు పలికాను. చివరికి నీ సంపాదనే నాకు దిక్కవుతోంది—'

'అదిగో! మీ రలా అంటారనే ఇన్నాళ్లూ ప్రయత్నం కూడా చెయ్యలేదు. కానీ మీ రిలా చాలీచాలని తిండితో శుష్కించిపోవటం చూడలేక పోతున్నాను—'

'శుష్కించి పోతున్నది నేనా? ఒక్కసారి అద్దంలో చూసుకో! నీ చెక్కిళ్లెంత లోతుకు పోయాయో, నీ శరీరం ఎంత చిక్కిపోయిందో అర్థమవుతుంది — వెనుకటి లావణ్యమంతా నాశనమయింది. నామీది నీ ప్రేమను ప్రసరిస్తూ కళ్లు మాత్రం మెరుస్తున్నాయి. ఇలా కొన్నాళ్లుంటే నిన్ను హత్య చేసినవాడి నవుతానేమో? వెంటనే ఉద్యోగంలో చేరు. సందేహించకు మనసారా చెపుతున్నాను.'

(ఇంకా ఉంది)

మేషం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారాంతంలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు కలుగుతాయి. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు—సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

వృషభం: ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం: కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ పడినా, ప్రయోజనం ఉండదు. ఉద్యోగంలో యెవరిని విశేషంగా నమ్మడం తగదు. వారం మధ్యలో అనుకూలపరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది బంధుమిత్రులను కల్సుకొంటారు.

కర్కాటకం ఫలితంమాట యెలాగఉన్నా, ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో ఆకస్మికంగా చికాకులు కలుగుతాయి. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

సింహం. వ్యాపారంలో సాటివారితో పోటీ పెరుగుతుంది. ఇతరుల మీద ఆధారపడి యే వ్యవహారము ప్రారంభించడం తగదు. ప్రయోజనం గల పరిచయాలు వారంమధ్యలో యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో చికాకులు కలుగుతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కన్య వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల. మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. నూతన

వారఫలం

14-3-1969 శుక్రవారం మొదలు

20-3-1969 గురువారం వరకు

వ్యవహారాలు శ్రమ మీద ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభిస్తాయి. సాటివారి వాదప్రతివాదాలు తగవు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు—దైవ క్కార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

ధనుస్సు: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో మిత్రులకు సహాయం చేస్తారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. అనుకూలవార్తలను వింటారు

మకరం మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించ గలదు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సు కొంటారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కుంభం: ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించ గలరు.

మీనం: వృత్తిలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి వారం మధ్యలో ఆకస్మికంగా చికాకులకు గురి కాగలరు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది

—మహేష్

అయ్యలారా! ఒక చిన్న విజ్ఞప్తి.. ఆ విసిరే ఉప్పుడు ఒక్క కాలి చెప్పు మాత్రమే కాకుండా రెండో కాలిది కూడా విసరగలరని ప్రార్థన





జానక్యాః కమలాం మలాంజలి పుటేయాః పద్మరాగాయితాః ......

ఆ ఆణిముత్యాల మెరుపులేమో గాని, నరుల నోముల పంట సీతారాముల జంటకు చైత్రమాసపు మండు టెండలబాటే మధ్యాహ్నం ముహూర్తాన [illegible] ప్రతియేటా వేస్తున్న కల్యాణాన్ని చూడ్డానికి చేరిన చిన్న పెద్దలందరి మొఖాలమీద చెమటలు మటుకు స్వచ్ఛమైన ముత్యాల్లా మెరుస్తున్నాయి. ముత్తయిదువుల మనస్సులాంటి తెలుపుకు తిరిగిన తలకట్టు తోపాటు చేతి పట్టు జారిన చంకలో పిల్లాణ్ణి ఎగదోసుకుంటూ అనుకుంది మనస్సులోనేగదా అవి సుందరమ్మగారు—

"ఏమిటో వాళ్ళకు రోజులకు పెళ్ళిళ్ళవుతున్నాయి గాని మా రాచిన్న మొఖానికవటంలేదు." ఆ అనుకోవ డం మనస్సులోనే అయినా ఒళ్ళోనూరుసుకుంటూ అంటిపెట్టుకొని కూర్చుండి వట్టివేళ్ళ విసనికర్రతో విసురుకుంటున్న కామాక్షమ్మ మనసుకు కూడా ఆ ఆలోచనే పాకి పక్కవాళ్ళు విన్నా పరవాలేదన్న ధోరణిలో—

"ఏం సుందరమ్మ పిన్నీ, ఈ జేష్ఠ వైశాఖాల్లోనైనా పెద్దకూతురి పెళ్ళి చేస్తావా? లేకపోతే అప్పడాలు వడియాలు యెండే ఎండలు లేవని వూరుకుంటావా?" అన్నది. ఇట్లాంటి యిరకాటపు ప్రశ్నలకి జవాబు చెప్పనివ్వని ఆండాళమ్మగారు ఎటో చూస్తూ సుందరమ్మకి బదులుగా కామాక్షమ్మకి సమాధానం చెప్పింది. "సుందరమ్మ వదిన చేతిలో పనైతే అల్లుడికి అరిచేతిలో అటుకులు వేయించి పెట్టేది అవిడ మాత్రం యేం చేస్తుంది.? తిప్పే వాళ్ళను తిప్పుతూనే వుంటాయి. ఒక్కటే మొగ్గక పోయే"—అని. "చూడు మీనాక్షమ్మా! ఆ మంట పంపక్క మన పాత హెడ్మాష్టరు గారి పక్కనున్న కుర్రాడెవర్నో ఇంగ్లీషు మాష్టారుగా తీసుకొచ్చారట. ఆ చంటి సన్నాసేం చెబుతాడమ్మా యింగిలీషు? పైగా పెద్ద కలాసులుకిట!"— ఆశ్చర్యంగా అతనివైపు చూస్తూనే అంది ఆండాళమ్మ. సమాధానం చెప్పకుండానే మీనాక్షమ్మ "ఆండాళమ్మ గారు! కొంచెం అక్షింతలు అందుకోండి. ఈ పిల్లె వరో నన్ను అటుయిటు బెసకనివ్వటం లేదు" అన్నది. పక్కనేవున్న మునసబు గారి కూతురు చివాల్న లేచి పిల్లాడేడుస్తున్నందువల్ల బైటికొస్తున్న మొగుడు దగ్గర పిల్లాడ్నందుకునేందుకు వంగింది.

అక్షింతలు పంచిపెట్టే చిన్న పూజారిమీద దాదాపు కలయబడ్డంత పనిచేసి ఆండాళమ్మగారు అతను పెట్టినవికాక మంరో గుప్పెడు లాక్కుని సగం మీనాక్షమ్మ చేతుల్లో పోసి మిగిలినవి సుందరమ్మ పక్క వదిగి కూర్చున్న ఉమ చేతుల్లో పోస్తూ "మనసారా దణ్ణం పెట్టుకొని చల్లవే పిల్లా. ఆ సీతారాముల దయవల్లైనా మళ్ళీ నీ తలమీంచి యిలాగే తలంబ్రాలు దొర్లుతాయి."

"ఏంటో. నిక్షేపంలాంటి కనుముక్కుతీరు. ఆ అమ్మతల్లి వల్ల అక్కడో మచ్చ అక్కడో మచ్చ వస్తేమటుకేం. అయినా అనుకోటమేగాని ఆ మూడు ముళ్ళు పడ్డాక మటుకు యిలా వస్తే పెళ్ళాన్ని వెళ్ళగొట్టుకుంటున్నారా? ఆ ఆలోచనతే లేవమ్మా ఈకాలపు పిల్లలకి.." అంటూ హెడ్మాష్టరి పక్కనున్న చిన్నసన్నాసివైపు రెప్ప వాల్చకుండా చూసింది వీడేం యింగిలీషు చెబుతాడాన్న సందేహం తీర్చుకోడానికి.

తన్ని గురించి మాట్లాడిన తర్వాత తను మాట్లాడబోతే బావుండదని ఉమ ఆండాళమ్మతో "కుదిరివస్తే ముందు చెల్లాయి పెళ్ళి చేసేస్తా మనుకుంటున్నామండి" అన్నది చిటికిన వేలితో చెమటను చిటకరిస్తూ. పదిమందిలోను కంట తడి పెట్టుకుంటోందనుకుందోయేమో సుంద రమ్మ "రావే ఉమ్మా! పదిమందిలో ప్రసాదం మవదాకా వచ్చేట్లు లేదు. చద్దన్నాం వేళ

పోయారు యింటేర్లిపిది. వడ్డాయిగా అక్షింతలు. తొక్కిడిగా వుంది ఇహపోదాంరా" అంటూ "వస్తాం వదినా" అని చెప్పింది మీనాక్షమ్మతో. చంటి సన్నాసిని చూస్తున్న ఆండాళమ్మ, పానకం పడపప్పుదాకా వుండవు సుందరమ్మా లని ప్రశ్నించింది "లేదండీ. ఇంట్లో చిన్నదాన్నొది లొచ్చాను. పెంకి ఘటమూ నేను రావటానికి ఎన్ని వరాలు కోరిందో! ఒక్కతేవుంది. వస్తానండి" అంటూ ఉమని మనుష్యుల్లోంచి తప్పిస్తు బయటకు నడిచింది సుందరమ్మ.

వాళ్ళు వెళ్ళంగానే మీనాక్షమ్మ బుజంమీద విసనకర్రతో పొడుస్తూ "ఈ పెద్దదాని పెళ్ళైతే గాని సూర్యుణ్ణి చూడనియ్యదనుకుంటా చిన్నదాన్ని" అన్నది మంటపం పక్కనున్న చంటి సన్నాసిని కన్నార్పకుండా చూస్తూనే.

"కష్టంలేండి. అన్నీ సవ్యంగావుండి దోసెళ్ళతో రూపాయలు గుమ్మరిస్తు వుంటేనే ఆడపిల్లలు అవతలకి వెళ్ళటం జరగటం లేదు. ఇహ ఆ ఉమ తల్లి ఆ సుందరమ్మకి గుండెల మీద కుంపటే. దీనికోసం ఆ చిన్నదాన్ని ఎండగట్టున్నారు కూడు నీళ్ళు లేకుండా. ఏమిటో సుందరమ్మ పిచ్చిగాని వయసొచ్చిన పిల్ల పోషణ తగ్గిస్తే పోయందిటమ్మా పొలపొంగు మెరుగు. పైగా చిన్నదాన్ని చూసిన వాళ్ళు పెద్దదాన్ని ....." అని ఏదో చెప్పేలోపల ముందున్న షావుకారు పిచ్చయ్య భార్య రత్తమ్మ కొంచెం జరగటంతో ఆ చిన్న సన్నాసి కనబడక పోవటంతో "రత్తమ్మా! అలా అటు యిటు జరుగుతూ కూర్చుంటె వెనకవాళ్ళకు ఎట్లా కనవడుతుంది కల్యాణం?" అన్నది ఆండాళమ్మ కొంచెం విసుగ్గా. "నీ నోరు మాట్లాడుతూనే వుందిగా ఆండాళమ్మగారు దానికి యేం అడ్డం లేదుగా" అన్నది రత్తమ్మ మరింత విసురుగా.

వెనక్కి తిరిగి—"వందలకి వందలు చందాలిచ్చి వందిళ్ళేపించి కల్యాణాలు మేం చేపించటం, యీ జనమంతా సూట్టానికి కూడా యీల్లేకుండా జేరి వూరి గ్రాసులన్ని ఏకరువు లెట్టటం. చూశావా వదినా వాయం" అని పక్కనున్న మరో షావుకారు భార్యతో అనటంతో ఆమె యీమె మెళ్ళో చెయ్యి పెట్టి చంద్రహారం బిళ్ల చేత్తోనే తూకం వేస్తూ, "ఏం వదినా! సొంతం మూడూ పెట్టించుకున్నావు. మరి మోటుగా లేదూ బిళ్ళ. నిరుడి కల్యాణానికి లేదనుకుంటానే....." ఇలా సాగుతోంది సంభాషణ.

రోడ్డెంబట నడుస్తున్న సుందరమ్మకు ఆ చెవులోంచి యీ చెవులోకి వస్తున్న గాడ్పుకన్నా, కరిగి కాళ్ళకంటుకుంటున్న తారు సెగల కన్నా, ఉమకి సంబంధం కుదరదన్న ఆవేదన మెదడును ఉడికిస్తోంది. ఎండ కామె కొంగుతీసి తలమీద కప్పుకోటం చూసి తల్లి ఎండ వేడికి తట్టుకోలేక పోతోందనుకొని "అమ్మా! ఈ వడగాలి ముదిరితే ముసలీ ముతకా పోతారు కదమ్మా?" అని అడిగింది

"ఎందుకు పోరూ? ఎవరికీ బరువు లేనివాళ్ళు ఎన్ని విధాలుగానో పోతారు" అన్నది సుందరమ్మ. ఉమకనిపించిందేమిటోగాని వచ్చింది మటుకు కన్నీరే. అసలే ఆలోచన లెక్కడోవుంది నడవడంతోబాటు గుడ్ల నిండ నీరు చేరడంతో ఎదురుగా వున్న రాయిని తన్ని తూలి ముందుకు పడబోయి నిలదొక్కుకొని నడవటం మొదలెట్టింది. "ఆ వున్న అంశకుతోడు కళ్ళు నెత్తిమీద పెట్టుకు నడవటం కూడా ఎందుకు? దోవ చూసుకొని మరీ నడు" అని మందలించింది సుందరమ్మ. మనస్సు ఎక్కడున్నా శరీరాన్ని మాత్రం కాళ్ల పుణ్యమా అని యింటికి చేరేసారు తల్లీకూతుళ్ళిద్దరు.

వాకిట్లో ఎదురుగా నిలబడ్డాడు సుందరమ్మ తమ్ముడు చిదానందం. అప్పగార్ని చూడంగానే సింహద్వారం దగ్గర విప్పిన కాలిజోళ్ళు చూపించాడు హాల్లో మగవాళ్లు వున్న విషయం గ్రహించి ప్రక్క సందు దారిలోంచి వెనకవేపు వెళ్ళింది సుందరమ్మ. వెనక వెళుతున్న మేనకోడలుకు తువ్వాలు అందించాడు చెమట తుడుచుకోమన్నట్లుగా చిదానందం.

ఉమ అందుకుంటు సైగ చేసింది "ఎవరని?" చిదానందం తన రెండు చేతులు క్రింద నించి మెడ వైపుకు ఎత్తి పెళ్ళి వాళ్ళని సైగ చేశాడు. ఉమ దిగులుగా లోనికి వెళ్ళింది త్వరగా అడుగులు వేసుకొంటు.

ఉమ ఉసూరు మంటు సరాసరి దొడ్లోకి వెళ్ళి కాళ్ళ మీద చెంబెడు నీళ్ళు పోసుకొని ఆ తడిచేత్తో మొఖం తుడుచుకుంటు పరధ్యాన్నంగా పక్కవున్న స్నానాల గది వంక చూసింది. చెల్లెలు తలదువ్వి జెడ నిండా పువ్వులు తురిమి మొఖం తోముకుంటూ కనబడింది. వడమటింట్లో వరుగులెడుతున్న తల్లి హడావుడి చూసి తీరా తనదాలస్యం అవుతుందేమోనని భయంతో తను తయారవ సాగింది

సుందరమ్మగారు వంటింట్లో అలమారా ముందు నుంచొని డబ్బా వంచుతూ "మణుగు లడ్డు కట్టిస్తే మూడు మిగిలాయి. వీటితో సంబంధం కుదరకపోతే యిహ దీని గతి యింతే." అంటూ పళ్ళాల్లో పెళ్ళివారికి ఫలహారాలు సర్దింది. సీత సిల్కు లంగా జార్జెట్ వోణి వేసుకొని ఆమె దగ్గరగా నుంచుంది సీతను చూసి "మామయ్యను పిలు తల్లీ." అంది. మాటల్లోనే చిదానందం వచ్చి అప్పగారి వంక చూశాడు. ఆ చూపులో ఒక కంట్లో సందేహం, మరో కంట్లో ప్రశ్న కన్పించాయి. అర్థంలేని కోపం వచ్చింది ఆ అమాయకపు మూగ జీవం మీద. కసురుకోకపోయినా కఠినంగా "మరే యివి బయట పెళ్ళి వారికిచ్చి ఆ మారమ్మారిని తగలపడమను" అంది. మాట తెలామారావు మొఖంలో కూడా ఏమీ కనపడనీయకుండా మూడు పళ్ళాలు మోసుకెళ్ళాడు చిదానందం.

"అయిపోయిందమ్మా" అంటూ వుమ సిల్కు చీర సర్దుకుంటు వచ్చింది కూతుర్నోమారు ఎగాదిగా చూసి, సీత భుజంమీద చెయ్యేసి "యిప్పుడు నిన్నూ నన్నూ ఎవరూ చూట్టం లేదుగాని కాస్త కాఫీ కలిపి వాళ్ళకి పంపించు" అంటూ సుందరమ్మ సీతను నడిపించుకెళ్ళింది. రెండడుగులు వేసి వెనక్కి తిరిగి "ఆ వచ్చినవాళ్ళు వెళ్ళేవరకు యిక్కడే వుండమ్మా!" అని మరీచెప్పిపోయింది

వెళ్లిన అమ్మవంక చూస్తూనే కుంపటి దగ్గర కూలబడింది ఉమ. అలవాటు చొప్పున తనని ముందు చూపిస్తారనుకొని తయారైంది తను. తనంతట తను తయారవ్వటం తప్పేమోవచ్చు. కాని అన్నది ఉమతల్లే అవడంతో తనకి బాధనిపించింది. తన బాధల్లా తలిదండ్రులకి బెడదగా వున్నదనే. తనెవరికీ నచ్చటం లేదు. సీత కెవ్వరూ నచ్చడం లేదు. ఫలితం ఒక్కటే. ఎవరూ కన్నెచెర వదలి పోవడంలా.

మనిషి అలికిడై ప్రక్కకి చూస్తే ఒళ్ళంతా కళ్ళు చేసుకొని వోదారుస్తున్నాడు చిదానందం. కలిపిన కాఫీ కప్పుల్లో పోసి ఒక్కొక్కటే అతనికందించింది ఆఖరికప్పులోకి ఆమెకు తెలియకుండానే కన్నీరు బొట్టు జారింది. కప్పులు తీసుకెళ్ళిన చిదానందం కొంచెం సేపాగి తిరిగివచ్చి ఎంతో సంతోషంగా సౌంజ్ఞ చేశాడు— పెళ్ళివాళ్ళొప్పుకొన్నారని. తన సంతోషాన్ని తృప్తిగా మామయ్యతో పంచుకుంటు "నీ నోటినిండా పంచదార పొయ్యా మామయ్యా. ఎంత చల్లని వార్త చెప్పావ్" అంటూ కాఫీ గ్లాసందించింది. గ్లాసందుకుంటూ కళ్ళల్లో నీరొత్తుకున్నాడు చిదానందం.

తరువాత వివరాలు మనకి అనవసరంగాని సీత పెళ్ళి నిశ్చయం అయింది ముహూర్తంనాడు ఇసుకేస్తే రాలని చుట్టాలొచ్చిదిగారు. అందరు అన్నిరకాలుగా మెచ్చుకుంటున్నారు సుందరమ్మ దంపతుల్ని. లాంఛనప్రాయంగా కొందరు పెద్దదాని బ్రతుకు గురించి రెండు మొసలి కన్నీళ్ళు కార్చిపోరు వున్నారు. అదీ అనవసరం అనుకున్న పొదుపర్లు మానుకొన్నారు. వరపూజకందరు తరలి వెళ్ళారు. ఉమ చెల్లెలి ఒంటిమీదెవ్వర్ని చెయ్యి వెయ్యనివ్వటం లేదు. కదిలేచాలు కాలు కంది పోతుందేమో నన్నట్లు ముస్తాబంతా తానే చేస్తోంది.

అన్నీ సవ్యంగా జరిగిపోతున్నాయి. మంగళస్నానాలయినాయి. సుందరమ్మ దంపతులు పీటలమీద కూర్చున్నారు. పురోహితులు మంత్రాలు ఝూడించి చదువుతున్నారు. చిదానందం తీరుబడి లేకుండా తిరుగుతున్నాడు ఎవరికి యేది కావాలన్నా నిముషాల్లో అమరుస్తున్నాడు కట్టిన పంచె క్రొత్తదై బుట్టలాగా కాళ్ళకు అడ్డంబడుతున్నా లెక్కచెయ్యటం లేదు. అప్పటిదాకా ఎరగనివారు యింటి పాలేరేమోనని అనుకున్నారు. పనులన్ని మాట రాకుండా తనే చూసుకుంటున్నాడు. మధ్య మధ్య మేనకోడళ్ళని కళ్ళతో పలకరిస్తున్నాడు.

ఎవరో పెద్ద ముత్తైదువ సీత వడ్డాణం గురించి పేచీ పెడ్తోందని సుందరమ్మ చెవిలో చెప్పింది సుందరమ్మ చివాల్నలేచి గదిలోకి వెళ్లింది. కూతురు సీతను కిటికీ దగ్గరకు తీసుకెళ్ళి ఏహో చెప్పి బ్రతిమాలింది. సీత మొహంలో మార్పు వచ్చింది గడ్డం పుచ్చుకొని తనవైపు త్రిప్పుకొని కళ్ళలోకి సూటిగా చూస్తూ బ్రతిమాలుతన్నది సుందరమ్మ సీత మాత్రం నేలచూపులు చూస్తోంది. తల్లి ముఖంలోకి సీత నిర్లిప్తతతో చూసింది.

తల్లి కళ్ళనీళ్ళు తుడుస్తూ అంగీకరించింది. తను దగ్గరకు తీసుకొని నడినెత్తిమీద ముద్దు పెట్టుకొన్నది పసిపాపలాగా. తమలపాకులు పుచ్చుకొని చిదానందం కనపడ్డాడు. తమ్ముణ్ణి పిలిచి చెవిలో ఏదో చెప్పింది

సుందరమ్మ చెప్పేటప్పుడు చిదానందం నుదుటిమీద ఒక్కొక్క ముడి సాఫీ అవుతోంది. చెప్పి ముగించంగానే కదల్టానికి వీల్లేకుండా కాళ్ళమీద సాష్టాంగ దణ్ణం పెడుతున్నాడు. అలాగే ఉండనిస్తే కన్నీళ్లతో కాళ్లు కడిగే వాడేమోగాని సుందరమ్మగారు చటుక్కు తమ్ముడి తలనిమిరి తప్పించుకు పోయింది. ... కుంటూ చిదానందం మేనకోడళ్ళనిద్దరినీ ... గానుకున్నాడెందుకో

పెండ్లి కుమారుణ్ణి మార్చి కూర్చోపెట్టి మంత్రాలు ఝూడించి చదువుతున్నారు పురోహితులు. తెరసల్లా పట్టమన్నారు. పట్టారు "పెళ్లికుమార్తెని తీసుకురారా" అని గది గుమ్మంలో నిలబడ్డ చిదానందాన్ని కేకేశాడు సుందరమ్మ భర్త. చిదానందం లోపలకి వెళ్ళి మేనకోడల్ని గంపలో తీసుకొచ్చి ఆమె లేచి కూర్చునే అవసరం లేకుండానే నేర్పుగా పీటలమీదికి దింపాడు. "ఒరేయ్ చిదానందం!" అని అరిచాడు సుందరమ్మ భర్త. సుందరమ్మ భర్తతోడమీద పొడిచి గుడ్లురిమి చూసింది. పాపం ఆ గృహస్థునోట మాటరాక ఆశ్చర్యం మొఖంలోకి చూస్తూండిపోయాడు. సుందరమ్మకూడా కళ్ళతో తను తల్లినని, తన బాధలు బాధ్యతలు తనవున్నాయని, తను చేసే పని యొక్క పర్యవసానం ఫలితం తనదేనని చెప్పింది. ఏమో ఆయన బుర్రకు పట్టటంలేదు. మనిషి గాభరాగా కదిలిపోతున్నాడు. గజగజ కంపించిపోతున్నాడు. పెళ్ళిపీటలమీద అమాయకంగా కూర్చున్న ఉమ తల నిమరలేకపోయాడు కనిపెంచిన తండ్రి!

సప్తపది

కథ క్రమంగా ముందుకు సాగిపోతోంది. ఆ ఘట్టం రాంగానే పెళ్ళి కొడుకు తరపు వాళ్ళు పెళ్ళి కొడుకు చేతిలో జీలకర్ర బెల్లం పెట్టారు. పెళ్ళికొడుకు చేయి తెరసల్లా క్రిందుగా అవతలి పక్కకి జాపాడు. రెండు పక్కల పురోహితులు మంత్రాలు ముమ్మరంగా చదువుతున్నారు. అతని చెయ్యి జీలకర్ర బెల్లం పెట్టేందుకు పెళ్ళికూతురు శిరస్సుపైకి లేచింది.

అంతే!

"ఆగరా సత్యం!" అన్న కేక పురోహితుల మంత్రాల్ని మంగళ వాద్యపు హోరుని చీల్చుకుంటు వినబడింది. సత్యం చెయ్యి గాలిలోనే నిలిచిపోయింది. ఆ కేకేసిన పెద్దమనిషి వైపు చూశాడతడు ప్రశ్నార్థకంగా.

"మోసం..... దగా..... చిన్నపిల్లని చూపించి పెద్ద పిల్లని కూర్చోబెట్టారు. మాకీపెళ్ళి వద్దూ పెటాకులూ వద్దు. లేవరా సత్యం." అని రొప్పుతూ రంకె లేస్తున్నాడు ఆ పెళ్ళిపెద్ద.

సుందరమ్మ చివాల్నలేచి నుంచొని బతిమాలుతున్నట్లుగా "అయ్యొయ్యో! మా మాగ మొక్కు చేసిన పన్నాయనా. ఈ దద్దమ్మ మతిమాలినవాడు అన్నయ్యగారు. నేను సరిగ్గా గమనించలేదు మీరు మరోలా అనుకోకండి" అంటూ ఉమ జబ్బ పుచ్చుకునిలేపి "ఇంకా పెళ్ళి తక్కువ నీ మొహానికి. ఇంకా సిగ్గు లేక కూర్చున్నవే సిగ్గు లేక. లోపలకి తగలడు" అంటూ బరబర యీడ్చుకుపోయి సీతను కూర్చోబెట్టి "తంటు జరపండి ముహూర్తం దాటుతోందని" తొందర పెట్టింది సుందరమ్మ.


జరిగిన దానికి నలుగురూ నాల్గురకాలుగా అనుకుంటున్నారు. సుందరమ్మగారు మాత్రం కూరల కొట్లో ఏడుస్తూ కుప్పకూలిన ఉమతో "నేను మటుకు ఏం చెయ్యను? చెయ్యాల్సిన ఒక అఘాయిత్యం తెగించి చేసేశాను. నీకా యోగ్యత లేదు. మూడుముళ్ళూ పడే రాత దేవుడు నీకియ్యలా. ఏడవబోకు. ఏడవడానికి చాలా రోజులున్నాయి. బ్రతుకంతా ఏడుస్తు ఒకళ్ళకెదురుగా ఒకళ్ళు తిరగాల్సిందే. ఈ రెండ్రోజులు బయటకు రాకే" అని తలుపు దగ్గరకేసి వెళ్ళబోయే సుందరమ్మకు తమ్ముడు చిదానందం కనపడ్డాడు. "ఇక్కడేం తారట్లాడుతావు గాని విడిదిలోకి వెళ్ళి విసనికర్రలు వెళ్ళాయేమో చూడు" అని పురమాయించి వెళ్ళింది.

ఉమకి తల్లిమాటలన్నదీ లేదు. తనకు పెళ్ళి తప్పించేందుకు తల్లి చేసిన సాహసానికి తృప్తి లేదు. మనస్సేలేదు. ఆలోచన అంతకంటే లేదు. ఒళ్లు తెలియటం లేదు. తెలుస్తున్నదల్లా కళ్ళవెంబడి నీరు కారటం మటుకే. చిదానందం వచ్చాడు. కొత్తరీయంతో మేనకోడలు కన్పిస్తాడు. కానీ కళ్ళు తెరచి యిదేమీ గమనించలేని స్థితిలో ఉంది ఉమ. ఒకచెయ్యి తన చెక్కిళ్ళను తాకి లాలనగా ఆప్యాయంగా అనురాగంతో అనునయిస్తున్న అనుభూతే లేదు. గది బయట సుందరమ్మ కంఠం వినబడగానే విడిదిలోకి పరుగెత్తాడు చిదానందం హడావుడిగా.

వెళ్తున్న చిదానందంకి మంగళసూత్రం కట్టున్న పెళ్ళికొడుకు, జెడపత్తి పట్టుకున్న ఒక ముత్తైదువు కనబడ్డారు. బావ కన్పించనే లేదు. చిదానందంకి "ఆగు" అని పొలికేక పెట్టి పెళ్ళాపిన పెద్దమనిషి దానికి వడ్డ శ్రమను తీర్చుకుంటూ కనబడ్డాడు.

ఆయనకో విసనికర్ర యిచ్చి వెళ్ళిపోయాడు మొఖం కూడా చూడకుండా చిదానందం. విసనికర్రందుకొని విసురుకుంటూ విసుగ్గా చూశాడు విసవిసా వెళుతున్న చిదానందంవంక. హాలుదాటి గది తలుపు తోసి లోనికడుగేయబోయాడు చిదానందం. చటుక్కున వెనక్కి తగ్గాడుకూడా. హాల్లో ఎవరో పెళ్లి ఏడుపుతో తలుపు తీసిన శబ్దంకూడా వినబడకుండా ఎవరో దంపతులు ఏదో లోకంలో వున్న దృశ్యం చిదానందాన్ని కలిచి వేసింది. అందులో ఆమెకు సుమారు తనకన్నా రెట్టింపు వయస్సు వుండి వుంటుంది. ఉమ యిలా ప్రవర్తిస్తే ... సుఖపడాలని ఉమకు ఆశలెలా వుండాలి? వాటికి రూపు కల్గేదెలా? ఎప్పుడు? అతని ఆలోచనలన్నీ యిలా వున్నాయి.

చిదానందం అలా ఎంతసేపు కూర్చున్నాడో గాని పెళ్ళి వారందరు భోజనాలు పూర్తిచేసి బెలబెల లాడుతూ మాట్లాడుకుంటున్నారు దాంతో యీ లోకంలోబడి పెళ్ళింటివేపు వెళ్లాడు. పెళ్ళింట్లో దూరపు బంధువులు భోజనాలు చేసి భుక్తాయాసం తీర్చుకుంటూ దొర్లుతున్నారు. దగ్గర బంధువులు పందిట్లో వంటవాళ్ళ వడ్డనలో భోంచేస్తున్నారు. సరాసరి కూరల గదిలోకి వెళ్ళాడు చిదానందం. తనవెళ్ళేటప్పుడు ఎలావుందో యిప్పుడు అలా వున్నది



ఆకర్షణీయమయిన యీ బహుమతులు గెలవండి!
అనోలియం "నినాదం పోటీ"లో పాల్గొనండి!

ఈ పోటీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడులకు మాత్రమే పరిమితము.

రు. 1500 గెలవండి

నేడే పాల్గొనండి-ఇది ఎంతో సులభం

మొదటి బహుమతి : 750 రెండవ బహుమతి : 500
మూడవ బహుమతి : 250

ఎలా పాల్గొనటం : మీరు చేయవలసిందల్లా యీ కూపన్‌లో వున్న వాక్యాన్ని పూర్తిచేయటమే, "అనోలియం అత్యుత్తమమైనది ఎందుకంటే ______" 35 మాటలకు మించకుండా. రెండు వాక్యాలలో వ్రాయవచ్చును.


నిబంధనలు : 1. ప్రవేశ రుసుం ఏమీలేదు. కాని, ప్రతి ఎంట్రీతోనూ అనోలియం కొన్న బిల్లును డీలరువద్ద నుండి తీసుకొని జతపరచాలి. 2. బహుమతి సంపకంలో పోటీ వచ్చినప్పుడు, బహుమతి మొత్తాన్ని విజేతలకు సమానంగా పంచటం జరుగుతుంది. 3. న్యాయ నిర్ణేతల నిర్ణయాలే తుది నిర్ణయాలు. 4. మధ్యలో పోయిన ఎంట్రీలకు లేదా ఆలస్యంగా అందిన ఎంట్రీలకు పోటీ నిర్వాహకులు బాధ్యులుకారు. ఈ విషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరప వీల్లేదు. 5. మూడు బహుమతుల విజేతల పేర్లను, ప్రస్తుతం అనోలియం ప్రకటనలు వచ్చే స్థానిక పత్రికల్లో 1969, జూన్ నెల రెండవవారంలో ప్రకటించబడును. 6. ఎంట్రీ ఫారాలను "అనోలియం పోటీ" అని వ్రాసిన కవర్లలో పెట్టి ముఖ్యమైన డీలర్లవద్దనున్న కలెక్షన్ పెట్టెలో వేయాలి. లేదా అమృతాంజనం లిమిటెడ్, 249 ఏ. డిమెల్లో రోడ్, ఫోర్ట్. బొంబాయి-1. అమృతాంజనం లిమిటెడ్. మద్రాసు-4 అమృతాంజనం లిమిటెడ్. 3-6-106/1 హిమాయత్ నగర్. హైదరాబాదు-29. చిరునామాల్లో ఏ ఒకదానికయినా పంపాలి.

ముగింపు తేదీ 31 మే 69

అనోలియం అత్యుత్తమమైనది, ఎందుకంటే...

____
____
____

పేరు ______________ డీలరు పేరు ______________
చిరునామా ______________ అడ్రసు ______________
____



అనోలియం కోల్డ్ రబ్

జలుబులను నివారించే మరో దివ్యమైన శక్తి
ఇలాంటి మరే యితర ఔషధంకన్నా ఎంతో ప్రయోజనకరమైనది

శీఘ్రవిముక్తి

చర్మంలోకి త్వరగా, లోతుగాను ఇంకి వెనువెంటనే పనిచేయ నారంభించి బాధ కరమైన ప్రాంతాలకు శీఘ్రవిముక్తి కలిగిస్తుంది.

అంటదు

బట్టలను మరకపర్చదు. అంటదు. ఏమయినా గిన్నులుకాచే. అది వెనువెంటనే మాయం అవుతుంది.

మరిమెత్తనిది

ఏలాంటి బాధ కలిగించకుండా, మరి మెత్తని చర్మానికి హాని కలిగించకుండా పని చేస్తుంది. అందుకని, పసిపిల్లలకు నిరాటంకంగా వాడవచ్చును.

నేడే ఒక టిన్ను కొనండి

అమృతాంజనం లిమిటెడ్‌వారి ఉత్పత్తి

డా॥ బి. పి. పాల్

భారత వ్యవసాయ పరిశోధన సమితి (ఐ. సి. ఎ. ఆర్) డైరెక్టర్— జనరల్ డా. బి. పి. పాల్, జీవోత్పత్తి శాస్త్రంలోను (జనెటిక్స్), గోధుమ, బంగాళాదుంప, పొగాకు పంటలలో మేలు రకాలను సృష్టించడం లోను మంచి పేరు ప్రఖ్యాతులు కలవారు. ముఖ్యంగా వీరు సృష్టించిన గోధుమ రకాలు గోధుమ పంట చరిత్రలో మైలు రాలు వంటివి. వాటికి సహజంగా వచ్చే తెగుళ్లను ఎదుర్కోవడంలో అపారమైన నిరోధకశక్తి కలవి. వీరు సాధించిన విజయాలని గుర్తించి యిటీవల జపాన్ అకాడమీవారు ఈయన్ని గౌరవ సభ్యులుగా ఎన్నుకున్నారు.

డా. పాల్ 1906 లో పంజాబ్‌లో పుట్టారు. విద్యాభ్యాసం మొదట్లో బర్మాలో జరిగింది. తర్వాత కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ప్రఖ్యాతశాస్త్రవేత్తలు సర్ రొలండ్ భిఫ్ఫెన్, సర్ ఫ్రాంక్ ఎంగిల్‌డో అనే వారి వద్ద పరిశోధనలు జరిపి పి. హెచ్. డి. సంపాయించారు.

1950 నుంచి 1965 వరకు భారత వ్యవసాయ పరిశోధన సంస్థకి (కొత్తఢిల్లీ) డైరెక్టర్‌గా వున్నారు. ఆ టైములో ఆ సంస్థ సర్వతోముఖంగా అభివృద్ధి చెందింది. 1950 లో 6 సెక్షన్‌లు మాత్రం వుండేవి. 1965 కి 17 డివిజన్లు తయారయాయి. అంతే గాకుండా డా. పాల్ కృషి మూలంగా పరిశోధనా ఫలితాలను రైతులకి అందుబాటులోకి తేవడానికి అనేక కార్యక్రమాలు అమలులోకి వచ్చాయి. వారు సృష్టించిన గోధుమ రకాలు మన దేశంలో అన్ని చోట్ల వాడుకలో వున్నాయి.

వీరి గ్రంధాలు, వ్యాసాలు 150 కి పైనే వుంటాయి. డా. పాల్‌కి గులాబీలు పెంపకంలో ఆసక్తి ఎక్కువ. వీరి దగ్గిర 500 గులాబీ రకా లున్నాయి. "భారతదేశంలో గులాబీలు" అనే గ్రంథాన్ని కూడా ప్రచురించారు.



1944 లో భారత ప్రభుత్వం చైనా పంపిన వ్యవసాయ కమీషన్‌లో డా. పాల్ సభ్యులు. 1949 లో ఆస్ట్రేలియా దర్శించిన భారత ప్రతినిధి వర్గంలో సభ్యులు. 1954 లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ వృక్ష శాస్త్ర కాంగ్రెస్‌కి వెళ్ళిన భారత ప్రతినిధి వర్గానికి నాయకులు. రెండు సంవత్సరాల క్రితం అమెరికాలో పర్యటించి అక్కడి వ్యవసాయ పద్ధతుల్ని పరిశీలించారు. క్రిందటి ఆగష్టులో జపాన్‌లో జరిగిన 12 వ అంతర్జాతీయ జీవోత్పత్తి శాస్త్ర మహాసభకి ఉపాధ్యక్షులుగా పని చేసారు. ఫిలిప్పైన్స్ లోని అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ ధర్మకర్తల సంఘంలో సభ్యులు. యింకా ఈయనకి అనేక సన్మానాలు లభించాయి. ఈ సంవత్సరం "పద్మభూషణ" కూడా వచ్చింది.

ఇండియన్ సొసైటీ ఆఫ్ జనెటిక్స్‌ను స్థాపించడానికి వీరు మూల పురుషులు. ఆ సంస్థవారు ప్రచురించే పత్రికకి మొదటి నుంచి ఈయనే సంపాదకులు.

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి

సప్తపది

ఉమ. చిదానందం అనుమానంగా, ఆదుర్దాగా ఆమెని చూశాడు. శ్వాస చూశాడు. తృప్తిగా నిట్టూర్చాడు. పురోహితులు పెట్టిన పళ్లెం గది మూలగ పెట్టివుంది. అతని దృష్టి అందులో వస్తువుల మీద పడింది.

అక్షింతలు..... కొబ్బరిచిప్పలు......వక్కలు... తమలపాకులు......ఖర్జూరపు కాయలు...... పసుపుకొమ్ములు. అక్కడాగింది చిదానందం చూపు. ఏదో గుర్తుకు తెచ్చుకొన్నాడు. అక్కయ్య మంగళసూత్రం విరిగిపోతే కంసాలిదగ్గర్నించి వచ్చే లోపల పసుపుదారానికి పసుపు కొమ్ము కట్టుకొని మెడలో వేసుకొన్నది. దాచినదారం పోగులు పోసి పెద్దదైన కత్తితో బాగా వూరిన కొమ్మొక్కటి ఏరి ముడివేసి మేనకోడలు మెడలో కట్టాడు.

ఒకటి.... రెండు.....మూడు.... మనసులో లెక్క పెట్టుకొంటూ.

ఉమని చూశాడు.

ఆకళ్ళల్లో బిలుగు వెలుగులో ఆమె ముఖంలో మచ్చలేవీ అతనికి కనపడటంలా.

చిదానందం చేత్తో చెక్కిళ్ల తాకపోయాడు. మళ్ళీ ఎందుకో వెనక్కి తగ్గాడు. తలుపు దగ్గరకు వేసి బయటకు వెళ్ళాడు.

ఉమ పడుకొని ఉండగానే అమ్మలక్కలు రణగొణధ్వనితో కూరల గదిలోకి వచ్చారు. అందులో ఒకామె తల్లిని "సుందరమ్మ నిన్ను మొత్తానికి అసాధ్యురాలే. పెద్దదాని పెళ్ళోను పెంటించింది మూడుముళ్ళు" అని వెటకారంగా అన్నది. సుందరమ్మ "ఆగండి. మీా నవ్వులా మీారూను. దాని బతుకే వేళాకోళమై పోయింది. ఏమే వుమా! ఎవడిచేత కట్టించుకొన్నావే ఆ పసుపు కొమ్ము? అంటితో అయిపోయిందను కొన్నారా సంబరం. ఫో ఫో ఆ మోహం కడుక్కొని ఆకొమ్మవతల పారెయ్" అని రుసరుస వెళ్లింది ఉమ నీరసంగా తల్లి వెనక నడుస్తూ మెడలో తడిమి చూసుకొన్నది, మెడలోని పసుపుతాళి.

ఎవరు ఎప్పుడు కట్టింది తనకి తెలియదు. తెలియనక్కర్లేదేమో గూడా. మనస్సంతా అయోమయంగా వుంది. దొడ్లోకి నూతి దగ్గరకు వెళ్ళింది. తల్లి చెప్పినట్లు మోహమే కాదు. ఒళ్ళంతా అసలు ఒళ్లేమిటి ప్రతుకంతా కడగటానికి కావాల్సినంత నీరుంది బావిలో. ఒకకాలు ఎత్తినూతితో వేసి రెండోకాలు కూడా ఎత్తబోయింది. ఎక్కడి నుంచి వచ్చాడో చిదానందం రెక్కలు కట్టుకొని వచ్చివాలాడు. రెండు భుజాలు పుచ్చుకొని క్రిందకి దింపాడు. ఆమె నిరాకరించినా దొడ్లోవున్న పాత పూరింట్లోకి నడిపించుకెళ్ళాడు, ఉమ జీవితం మీాద తన అధికారం వున్నట్లు.


వనికిరాక పారెయ్యలేక పూరింట్లో వేర్చిన మంచం మీాద కూర్చోబెట్టాడు. చిదానందం పక్కనున్న పాతనాగలి దుంపమీాద కూర్చున్నాడు. పసుపు కొమ్ము చూపించాడు. నేనే కట్టానని చెంప్ప

వేశాడు. కళ్ళల్లోకి కళ్ళతో చూసి గతాన్ని మరిచి పొమ్మని, తనమోడు జీవితానికి నా మాగస్నేహం చిరకాలం వుంటుందని చెప్పాడు చిదానందం. ఉమకై సానుభూతి, మమకారం మేనమామతో పెరిగి ఈ రూపు తీసుకున్నాయనుకుంది. ఉమకు సంతోషంలో కాళ్ళమీద పడాలో కౌగిలించుకోవాలో తెలియక తలపుల బరువాపలేక తల అతని భుజం మీద వాల్చింది. ఇన్నాళ్ళికి అలాంటి ఆసరా దొరకడంతో కళ్ళుకూడా మూతబడ్డాయి. చిదానందం చేతివ్రేళ్ళ స్పర్శతో ఉమ శరీరమంతా రక్తమై పోతోంది.

ఆ తన్మయతలో, ఆ ఉద్రిక్తతలో ఆ అనుభూతిలో తెలిసీతెలియని స్థితిలో ఎంతసేపున్నారో గాని, సుందరమ్మగారి కంచుకంఠం "ఒసేయ్ వుమ్మా! ఒరేయ్ ముంగోడా!" అని పిలవగానే యిద్దరూ లేచి విడివిడిగా నుంచున్నారు. నోరూ వాయి లేని వాడవని దిక్కులేని లక్కుపక్షివని చేరదీసి ముద్దపెడితే ఒట్టచ్చిబత్తు కొట్టదిస్తుంటే నువు చేసే వుపకారం యిదిట్రా! ఇలా ఎన్నాళ్ళబట్టి సాగిస్తున్నారు? ఈ రాతకితోడు దానవేదైనా అయితే నేనో మీ బావ ఏ నుయ్యో గొయ్యో చూసుకోవాల్సిందే. బయటకు నడు ఒక్క క్షణం వుండొద్దు" అని సుందరమ్మ చడామడా తిట్టిపోయడంతో చిదానందం కన్నీరు కారుస్తూ బయటకు నడచివెళ్ళిపోయాడు ఉమ ముఖం చూడకుండా వెళ్ళింది సుందరమ్మ.

చెరువు గట్టున వెళుతున్న చిదానందాన్ని వెనక్కి పిలిచాయి వూళ్ళో కేకలు బొబ్బలూ. వెనక్కి చూశాడు. అప్పగారింట్లో మంటలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అంతే గాల్లో తేలి పొగల్లో వాలాడు. ఇంటిల్లిపాది దొడ్లో వున్నారు వూరిజనం కడవపోత పోస్తున్నారు. మంటలు నడికొప్పు కెక్కాయి. సెగలు పొగలు జనాన్ని దరిదాపులకి రానివ్వడంలేదు. తలమీద నీళ్ళు గుమ్మరించుకొని ఒక్క ఉదుట్న తాపుమీద పడ్డాడు. లోపల గడియ వేసుంది. జనాన్ని కొత్తింటి దాకా నెట్టి వాళ్ళ నీళ్ళు గుమ్మరించుకొని ఎరుగువ వెళ్ళి తలుపును భుజంతో గుద్దాడు. కాని తనక్కావల్సింది కావల్సిన స్థితిలో లేదు. ఉమ శరీరం కాలి బొగ్గై వుంది. ఆ ముద్దనే చేతులమీద వేసుకొన్నాడు జనం వద్దకు చేరుద్దామనుకున్నాడు తన ఉమని! అగ్నిహోత్రుడు హాహాకారంతో సాగిస్తున్నాడు విలయతాండవం ఉమలో వూపిరి వుంది చిదానందంలో ఆశ వుంది. సెగని వేడిని లెక్క చెయ్యకుండా నడుస్తున్నాడు.

మూడు .... నాలుగు...... ఐదడుగులు వేశాడు ఆరడుగులు వేశాడు. ఏడడుగు పూర్తి చేశాడు. అంతే. వెయ్యి నాలుకలతో విరుచుకు పడింది ఎడ కొప్పుమీద దూలం యిరువురిమీద కాలుతూనే దాని బరువుతో జీవితపు బరువు తేలికైంది. దాని వేడిలో వారి శ్వాసల వేడి వెలవెలబోయి మానేసింది. ఉమా చిదానందంల జీవితాల్లో సంతోషప్రదంగా జరపాల్సిన సప్తపదయాత్ర ఆ విధంగా ముగిసింది ..



ఆడదిక్కు!

కె. రామలక్ష్మి

ఇంట్లో ఇల్లాలు కులాసాగా తిరుగుతున్నంతకాలం ఏ గొడవా లేదు. ఆవిడగారికి ఏ మక్కో పట్టేసి మంచం ఎక్కినప్పుడో గాని ఆవిడగారు లేనిలోటు తెలిసిరాదు. అందుకే ఆడవాళ్లు అంటూనే ఉంటారు 'నే ఉండగా నా విలువ తెలియద'ని! ఇంట్లో అడుగెడుతూనే ఎదిగిన పిల్లలుంటే 'అమ్మేది' అంటూవస్తాడు మగవాడు. 'పడుకుంది' నాన్నారూ అంటూ చిన్నారి కూచి దీర్ఘాలు తీసేసరికే సగం నీరసం ముంచుకు వస్తుంది. ఆత్రంగా లోపలికి పరిగెత్తి 'ఏమిటీ ఒంట్లో బాగాలేదా?' అని అడగక్కరలేకుండానే ఆవిడగారిది ఆస్పత్రి కేసని తేల్చుకుని హడావిడిపడతారు. 'అమ్మలూ, నానిగా అమ్మని ఆస్పత్రిలో పెట్టాలి' అంటాడు. 'ఏం ఎందుకూ?' అన్న నానిగాడి ప్రశ్నతో ప్రారంభం అవుతుందా మగప్రాణి సమస్య. 'అమ్మ ఎపిండిక్సు పణుగుతోందా?' తెలుసుకోవాలని చిన్నారి అమ్మలు గొడవ.

'లేదు తల్లీ, అది అరుస్తూంది అందుకే అర్జెంటు' అంటూ టాక్సీ పిలిపించేస్తాడు. 'మీ అమ్మగారు వచ్చేదాకా ఏం బెంగపెట్టుకోకు నేను సెలవు పెడతామలే' అంటారు. దాంతో మరీ బెంగ నిండుతుంది గుండెల్లో. 'అప్పుడే ఏం ఫరవాలేదేమో' అన్న ఆడదిక్కుపై అనుమానం అణగదొక్కి ఆస్పత్రిలో 'ఎమర్జెంసీ'గా తీసుకెళ్లి పడేస్తారు. థియేటరులోకి తీసుకెళ్లేముందు కూడా వార్నింగులు ఉన్నాంది ఇల్లాలు—'ముఖ్యమైనవి [illegible] కొండి. తరవాత చూసుకోవచ్చు' అంటుంది.

'నీకెందుకు బెంగ? నిశ్చింతగా ఉండు. నువ్వు వచ్చేసరికి ఇల్లు అద్దంలాగా ఉంచుతాం! సరేనా?' అంటూనే 'నువ్వు త్వరగా వచ్చేయాలి సుమా?' అంటాడు... ఒళ్లు తెలిసినంతసేపే బెంగ. మైకంలో పడ్డాక ఏబాధా తెలియదు. ఆడవాళ్లకి కొద్ది గంటలే అనుకుంటాను—స్వర్గ సుఖం అనేది. తెలిసివచ్చిన దగ్గరనుంచి మళ్లీ అన్నిరకాల బెంగలూ ప్రారంభం అయిపోతాయి కదా? ఇంట్లో ఏమైపోతున్నారోనని బెంగ. అన్నం సరిగ్గా ఉండుకున్నారా? అందరికీ బట్టలున్నాయా? రేషను తెచ్చారో లేదో? పాలవాడసలే మామూ డబ్బులడుగుతాడు, కొంపతీసి యిచ్చేస్తారో ఏమిటో—వాడికి అడ్వాన్సు యిచ్చి బ్రతకలేం ... అనుకుంటూ ఏ కాంప్లికేషన్లూ లేకుండా ఎప్పుడు యింటికి వెడతామా? అని క్షణాలు యుగాలుగా గడుపుతూంటుంది యిల్లాలు.

ఇంట్లో స్వేచ్ఛ లభించినందుకు అంతా చాలా హుషారుగా ఉంటారు. ఇష్టమొచ్చినట్టు అన్నీ చేసుకోవచ్చు. నానిగాడు దొంగ స్నానం చేసినా కనిపెట్టే వాళ్లుండరు ... వంటావార్పూ అతి సులువుగా చేసుకుంటున్నా ఏదో ఖాళీగా తోస్తుంది వాళ్లకి. చిన్నారి అమ్మలు సుపో ఆరిందాలాగా కాఫీ కాచి నాన్నారి కందించిన క్షణంలో అమ్మ జ్ఞాపకం [illegible]





అప్పుడు. 'అమ్మకి సర్దై పోతుంది కదూ నాన్నా ?' అంటుంది ఆత్రంగా. 'ఏం ఫరవాలేదమ్మా మీరంతా స్కూలనుంచి వచ్చాక వెళ్ళి చూసి వస్తాంగా' అంటూ ధైర్యం చెప్తాడు. పిల్లలు స్కూలుకి వెళ్ళాక, రాయవలసిన ఉత్తరాలు రాాక, ఏమిటోగా ఉండిపోతుంది...

ఇల్లెంత సద్దినా అడవిలాగే ఉంటుంది ...రోజూ పక్కింటాయిన ఉతుకుతూనే ఉంటాడుగా ? ఓపూట మనం చేసిచూద్దాం అనుకుంటాడు. మాసిన బట్టలమీదకి దాడి వెళ్ళి అన్నీ సోపునీళ్ళలో తడిపేస్తాడు. తీరా దిగాక ఎంతసేపు ఉతుకుతున్నా ఎర్ర నీళ్ళు రావడం ఆశ్చర్యంలో ముంచెత్తుతుంది... పోనీ అని ఎలాగో పిడిచి ఆరవేసి మధ్యాహ్నంగా ఆస్పత్రి చేరుకుంటాడు, భార్యని చూసి ధైర్యం తెచ్చుకుందుకు ఆయనగారిని చూడగనే చిరునవ్వులు చిందిస్తుంది నర్సు. 'బాగున్నారండీ, మరేం ఫరవాలేదు' అని ముందే ధైర్యం చెప్తుంది.

పాలిపోయి నీరసంగా మంచంలో ఉన్న భార్యని చూసి 'ఎలా ఉంది ?' అని అంత కంటే నీరసంగా అడుగుతాడు.

'బాగానే ఉంది వర్షం వచ్చేలా ఉంది కదూ ?' అంటుంది ఇల్లాలు ఉత్సాహంగా.

'చంపేశావు. బట్టలన్నీ ఆరుతున్నాయి ఎలా ?'

'ఎందుకు తడిపారీవేళ ?' ఆశ్చర్యంగా అడుగుతుంది.

'నువ్వేం బెంగపడకు యిలాంటి చిన్న విషయాలగురించి ... నే చూస్తాను గా' అంటాడు ధీమాగా. అంత నీరసంలోను నవ్వుతుంది ఇల్లాలు. 'నేను బాగానే ఉన్నానండి, మీరే ఏదో బెంగగా నీరసంగా ఉన్నారు. పిల్లలకేం లేదుకదా ?'

'అంతా బాగానే ఉన్నారోయ్. నీ తెల్ల చీరె' అంటూ నసుగుతాడు.

నవ్వకూడదు కనుక ముఖం పక్కకి తిప్పుకుంటుంది ఇల్లాలు...


చేసిన పాపం చెప్తే పోతుంది ... 'అన్నీ గొంర వర్ణంలో తేలాయి. ఫరవాలేదంటావా ?'

'చూద్దాం లెండి. మరేం బాధలేదు. రేపు సాయంత్రం అమ్మ వచ్చేదాకా ఊరుకోలేక పోయారా ?'

'అప్పుడదేం పెద్దపని అనిపించలేదు' కుట్లు కదలకుండా నవ్వడానికి ప్రయత్నిస్తుంది యిల్లాలు.

'నువ్వు ఎప్పుడొస్తావా ? అని ఉంది ఇల్లు. ఏ బెంగ పెట్టుకోకుండా త్వరగా కోలుకుని రా,' ఆప్యాయంగా చేయి నొక్కుతాడు.

'మీ గురించే నా బెంగ.' అంటుంది ఇల్లాలు. అప్పుడు అర్థమయినట్టు ఉంటుంది ఆవిడగారి బెంగ. (మళ్ళీ ఆవిడ మామూలు మనుషుల్లో పడితే మరిచి పోవచ్చు. అది వేరు.)





శిఖా వెంకటరమణి

జ రి గి న క థ

భవానీప్రసాద్ జడ్జిగారు రిటయిరయి విశ్రాంతి తీసుకుంటున్నారు పట్టుదల, స్వాభిమానం ఆయనకి పుట్టుకతో వచ్చాయి. ఆయన భార్య లలితాంబ. కుమార్తె సంధ్యకి భర్త చనిపోవడంతో పుట్టింట్లోనే వుంటున్నది. కొడుకు భవానీ శంకరం అతని భార్య దుర్గ. దుర్గకి చాలా కాలం వరకు సంతానం కలగలేదు భవానీశంకరం డాక్టరీ చదువుకున్న గోవిందని మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. దుర్గ కొడుకును కని కళ్ళు మూస్తుంది. ఆ కుర్రాడిభారాన్ని గోవింద వహిస్తుంది. రమేష్ సాయంతో గోవింద డిస్పెన్సరీ ప్రారంభిస్తుంది. రమేష్ సంధ్యని పెళ్ళిచేసుకుంటానంటాడు.

7

బీచ్‌లో రాయివొకటి ఆసరాగా చూసుకుని నీటికి దూరంగా చుట్టూ స్పష్టంగా, ప్రశాంతంగా కనిపించేచోట కూర్చున్నాడు రమేష్. సముద్రపు కెరటాలు వువ్వెత్తుగా లేచి ఠక్కుమని పగిలిపోతున్నాయి. ఒక్కో కెరటం ముందుకువస్తూ మరో కెరటాన్ని తోసేస్తోంది. పిల్లలు సందడిగా తల్లుల చేతుల్లోంచి పరుగులు పెడుతూ ఆడుకుంటున్నారు భార్యాభర్తలు కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నారు. రమేష్ దృష్టి ఆగిన కారులోంచి దిగిన భవానీశంకరంపైన పడ్డది.

అతను మెల్లగా నడకని సాగించి రమేష్ దగ్గర ఆగేడు. పక్కనే కూర్చుని అన్నాడు: 'వూఁ యిప్పుడుచెప్పు యెందుకు పిలిచేవు?'

రమేష్ తలెత్తి భవానీశంకరం మొహంలోకి చూస్తూ 'నేనివాళ యిది తేల్చుకోవాలి భవానీ. మీ చెల్లెలు సంధ్య.. ఆ సంధ్యని నేను పెళ్ళిచేసుకుంటే యేం?' అని అడిగాడు.

భవానీ శంకరం స్వరం ప్రయత్నంగా నవ్వేడు: 'నువ్వు ఆవేశంగా మాట్లాడుతున్నావు రమేష్ యేదో త్యాగం చేయాలనే పిచ్చి ధ్యాసలో నిన్ను నువ్వు మరిచిపోతున్నావు. మగవాడికి 'యింత' సహనం వుండడం నాకు చిత్రంగా అనిపిస్తుంది' యింత అనేచోట నొక్కి మరీ అన్నాడు భవానీ శంకరం.

రమేష్ నిశ్చలంగా జవాబు చెప్పాడు; 'యిందులో త్యాగం యేమీలేదు నా బతుక్కి ఓ ఆడతోడు అవసరం. బాగున్న ప్రతివాళ్ళకీ సలక్షణంగా పెళ్ళిళ్ళు జరుగుతూనే వుంటాయి. కానీ సంధ్యలాంటి వాళ్ళకి ఆచారాలవో, యిష్టంలేకో మరి యెందు కైతేనేం శిక్ష విధింపబడి నిర్జీవంగా బతకాల్సిన ఖర్మ పడుతుంది. ఈ విషయాన్ని నేను అర్థం చేసుకున్నాను కదా. నా చదువుకి ఓ అర్థం వుండాలి. నేను చదివిన యీ చదువులో విజ్ఞానం కాకుండా విశాల దృక్పథం వుందని తెలుసుకున్నాను. నువ్వు నాకీ సహాయంచేయాలి'

'నాన్న వొప్పుకోరు?'

'యెందుకు?'

'ఆయనకి యిష్టంలేదు కనుక?'

'అదే యెందుకు యిష్టంలేదని?'

'అదేమో నాకెలా తెలుస్తుంది?'

'యేం యెందుకని తెలుసుకోలేదు?'

'భయంవేసి'

'భయం దేనికి?'

'ఆయనకి యిష్టంలేదని తెలిసి ప్రశ్న లేస్తే మండిపడతారు'

'ఆయన న్యాయవాదులు కదూ'

'అవును. అయితే యేం?'

'న్యాయాన్యాయాల విషయంలో పక్షపాతం వుండకూడదే మరి?'

'యిందులో పక్షపాతం యేముంది?'

'భార్య వుండగా నీ సుఖంకోసం పెళ్ళి చేసి యిప్పుడు కూతురి విషయంలో స్వార్థంగా ఆలోచించడంలో పక్షపాతం లేదంటావా?'

'ఇందులో నాన్నగారికి వొరిగేలాభం నాకు అర్థం కావడంలేదు.'

'పిల్లలు లేకపోతే ఆస్తి వారసులకి వెళ్ళిపోయినట్లే సంధ్య పెళ్ళిచేసుకుంటే...'

'ఛ! నువ్వు పొరబాటు పడుతున్నావు. ఆయన ప్రాకులాడేది పరువు–ప్రతిష్ఠలకి.'

'హాఁ పరువు. భార్యవుండగా మళ్ళీ పెళ్ళి చేసినప్పుడేమైపోయింది? అయినా నాకు తెలియకనే అడుగుతున్నాను సంధ్య గురించి నీకు సైతం ఆలోచించాలని తోచలేదా?'

'అది బాగానే వుంటోందికద'

'బాగా వుంటోందంటే నీ దృష్టిలో దాని అర్థం?'

'అదెప్పుడోగానీ విచారించదు.'

'నీకు ఒక్కగా నొక్కచెల్లెలు సంధ్య. ఆపిల్ల జీవితంలో మళ్ళా కళకళలాడుతూ తిరిగేట్లు చేయాలనిపించలేదు భవానీ?'

'మొదు రమేష్ యివాళ నువ్వు యింగ్లీషు చదువులు వంట బట్టించుకుని ఆచారాల్ని తలక్రిందులు చేస్తానంటే అదేం స్వల్పవిషయం కాదు.'

రమేష్ దీర్ఘంగా నిట్టూర్పు విడిచేడు. 'ఆడపిల్లల్ని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి భవానీ. వాళ్ళఖర్మ అని వదిలేయడం న్యాయంకాదు. భార్యాభర్తలు కలిసి నడిచివెదుతూంటే వాళ్ళమనసులు కలుక్కు మనకూడదు. గతించిన జ్ఞాపకాలతో శిధిలం అయిపోకూడదు వాళ్ళ జీవితాలు. బ్రహ్మచర్యం కఠినంగా అవలంబించేట్లు చేసేందుకు మనమూ రక్తం వున్న మనుషులమే కదోయ్'

'సంధ్యని నాన్నగారు యెవరితోనూ మాట్లాడ నివ్వరు. అందుకే సాధారణంగా మాయింటికి నాస్నేహితులు యెవరూరారు. ఒకవేళ వొచ్చినా నాన్నగారు వేయి కళ్ళతో వాళ్ళకి కాపేసి వుంచుతారు.'

'సంధ్య సినిమాకికూడా వెళ్ళదా ?'

'సినిమా ! అదెలా వుంటుందోకూడా మరిచిపోయింది అది'

భవానీశంకరం రెండు చేతులూ చటుక్కున అందుకున్నాడు రమేష్: 'నన్ను అర్థంచేసుకో భవానీ. ఆస్తి పాస్తుల వ్యామోహంలేదు నాకు. చందు శాసించింది. దాని ఆత్మ తృప్తికోసం నేను మరో ప్రాణి జీవితానికి సుఖాన్నివ్వాలనుకుంటున్నాను. నీ సహకారం కొంతైనా వుంటే నా కోరిక నెరవేరుతుంది భవానీ. కాదనకు.'

భవానీశంకరం అయోమయావస్థలో పడిపోయేడు. యిటు ప్రాణానికి ప్రాణం అయిపోయి విశ్వాసంగా మనసులో నిలిచిపోయిన స్నేహితుడు. అటు రక్తాన్ని పంచుకు పుట్టిన చెల్లెలు. సత్సంప్రదాయాలూ, సదాచారాలూ పెట్టనిగోడల్లా కనిపిస్తున్నాయి. చెల్లెలు దీనాతి దీనంగా అన్నకళ్ళల్లోంచి గుండెల్లోకి జారిపోతూ, 'నా బ్రతుకు యింతేనా భగవాన్,' అంటూ ప్రశ్న వేస్తుంది. అతను లేచి నిలుచున్నాడు: 'నువ్వేమైనా అనుకో రమేష్. నా ప్రాణానికిది జీవన్మరణ సమస్యలా వుంది. నువ్వేయీ ప్రోబ్లమ్ సాల్వ్ చేసుకో.' భవానీ శంకరం అడుగులో అడుగువేసి కదులుతూంటే అతనిగుండెల్లో బాధ స్పష్టంగా



కళ్ళకు అతికినట్లుగా కనిపిస్తోంది రమేష్ తల వాల్చేశాడు.

* * *

రమేష్ తలచిన కోరిక వేళా విశేషం అన్నట్లుగా ఒకానొక శుభముహూర్తాన జడ్జీగారు భార్యాసమేతంగా తీర్థయాత్రలకి ప్రయాణం కట్టేరు. భవానీశంకరం గుండెల్లో రాయిపడింది. తండ్రితో అన్నాడు శాంతంగా: 'మీరు యిప్పుడే వెళ్ళాలా నాన్నగారూ. యింకా ముందు ముందు చూసే సమయం వున్నదికదా,' అని.

జడ్జీగారు కొడుకు మొహంలోకి ఆప్యాయంగా చూశారు. 'ప్రొద్దు పడమరకి వాలిపోతోంది. వెలుగు వుండగానే పనులు చక్కబెట్టుకోవడం మంచిది భవానీ. యేమో యేం చెప్పగలం? రేపటిమీద నమ్మకం తక్కువైపోతోంది. అందుకే యీ ప్రయాణం తప్పించుకో దలచుకో లేదు భవానీ.'

భవానీశంకరం చూపులు దూరంగా నిలుచున్న చెల్లెలిమీదికి వెళ్ళాయి: 'మీరు రావడం మూడు నెలలు పడుతుందనుకుంటాను. సంధ్యనికూడా వెంటబెట్టుకుని వెడితే మంచిదేమో అనిపిస్తోంది'

జడ్జీగారు ఖులాసాగా నవ్వేరు: 'సంధ్య కూడా యెందుకురా? పిల్లలు గోవిందని యేడిపిస్తారు. వుండనివ్వు దాన్ని. ఈసారి నువ్వన్నట్లు మళ్ళీ ఆ భగవంతుడినిచూసే అదృష్టం కలిపివస్తే సంధ్యని తప్పకుండా తీసుకువెడతాం.'

భవానీశంకరం చూచాయగా నైనా చెప్పలేక పోయాడు తండ్రితో. తన పైనే పూర్తిగా దోషాన్ని మోపేసే అవకాశం కలిపించుకో కూడదనుకున్నాడు. కానీ సాధ్యం కాలేదు.

జడ్జీగారి ప్రయాణంలో యెటువంటి మార్పూరాలేదు. ఆయన భార్యతోటి తీర్థయాత్రలకి బయలుదేరారు రమేష్ యెదురు చూసిన ఘడియలు దగ్గరపడ్డాయి. సాయంకాలం భవానీ శంకరం, గోవిందా హాస్పిటల్లోవుండగానే కావాలని పనిపెట్టుకుని మరీ వచ్చేడు రమేష్. హాల్లో సంధ్య పిల్లలమధ్య కూర్చుని కబుర్లు చెబుతోంది. రమేష్ రావడం గమనించలేదు. హాలు గుమ్మంలో అడుగుపెట్టి తన రాకను గుర్తుచేస్తూ గుమ్మంమీద బొటనవ్రేలితో శబ్దంచేయగానే తలెత్తింది సంధ్య. ఖంగారుగా లేచి నిలుచుని కదిలి వెళ్ళబోయింది. రమేష్ లోపలికివస్తూ 'అన్నయ్య కోసం రాలేదు,' అన్నాడు

వెడుతున్న సంధ్య తలెత్తి అతని మొహంలోకి క్షణం చూసింది. 'మీరు...' ఆపైన మాట్లాడలేదు.

'నేను మీకోసం వచ్చేను. మీతో మాట్లాడాలని వచ్చేను'

సంధ్య కళ్ళు బెదిరిపోయాయి 'మీరు నాకోసం వచ్చేరా... అన్నయ్యకి తెలుస్తే... అయినా మీకు నాతో యేంపని' సంధ్య గొంతులో కఠినత్వం కనిపిస్తోంది. రమేష్ శాంతంగా అన్నాడు 'మీకోసం వచ్చేను. యేదో ఒకరోజు మీకోసం ఇలా వస్తానని భవానికి తెలుసు. ఒకసారి అలా కూర్చోండి.'

సంధ్య గుమ్మంలో నిలుచునే అన్నది. 'క్షమించండి మీతో నాకేం పనో అర్థం కావడంలేదు. యింట్లో యెవరూ లేరు.'

రమేష్ ఎంతో మృదులంగా అన్నాడు. 'మీరు యిలా ఒక్కసారివచ్చి కూర్చోండి. నామాట విన్నాక మీ అభిప్రాయం చెప్పేసి వెళ్ళిపోండి. నననిగా బలవంతంగా మీచేత యేపనీ చేయించేందుకు రాలేదు.'

సంధ్య అతనికి యెదురుగావచ్చి దూరంగా నిలుచుంది 'చెప్పండి!' అంటూ.


రమేష్ తలెత్తి చాలా నెమ్మదిగా చెప్పడం ప్రారంభించేడు! నేను మిగురించి కొత్తగా విన్నాను. అప్పటినుంచీ నాకు మీపట్ల ప్రత్యేకం సానుభూతి యేర్పడింది మీరు 'రవి'ని గురించి యెరుగంని భవాని నాతో యెన్నోసార్లు అన్నాడు. అదైనా ఆ విషయం నేను అడిగిన తరువాతేవచ్చింది ప్రశక్తిలోకి మీకు మళ్ళీ పెళ్ళి చేయమని భవానిని నేను అడిగేను. అందుకతను నాన్నగారి సంగతి చెప్పేడు. మీరు...మీరు మళ్ళీ పెళ్ళిచేసుకుంటేయేం?'

సంధ్య ఈ విషయం పదిమందినోళ్ళల్లో పదిరకాలుగా యిదివరకే విన్నది. అందుకే అప్రతిభురాలైపోలేదు, స్థాణువై పోలేదు. అతి సామాన్యవిషయాన్ని వింటున్నదానిలా అతనివైపు చూసింది.

'మీరు మళ్ళీ పెళ్ళి యెందుకు చేసుకో కూడదు?'

'యెవర్ని? మిమ్మల్నా?' సంధ్య అతన్ని సూటిగా ప్రశ్నవేసింది. సంధ్య దృష్టిలో ప్రపంచంలో ప్రతివాళ్ళూ సలహాయిచ్చేందుకే కానీ ఆచరణలో పెట్టేందుకుకాదని తెలుసు. ఆ ధైర్యంతోనే మొండిగా ప్రశ్నకి యెదురు ప్రశ్నవేసి నిలుచుండి పోయింది.

రమేష్ కళ్ళు క్షణంలో ఆనందాన్ని ఫులుముకున్నాయి. అతను యింతత్వరగా తన ప్రశ్నకి జవాబు వస్తుందని అనుకో లేదు సంధ్య అతనికి గజందూరంలో నిలుచుని వున్నది. చనువుగా చేతిని అందుకున్నాడు రమేష్. అతనికి యేనుగు



తొక్కినంత ధైర్యం వచ్చింది. 'నిజమే సంధ్యా నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను. ఒట్టు, ప్రమాణ పూర్తిగా చెబుతున్నాను. ఈ విషయంలో మీ అన్నయ్యతో పోరా పోరి పోట్లాడేసరికి అలసిపోయాను. ఈ సంగతి మొదట్లో నీతోనే సంప్రదించి కనుక్కోవలసింది.' అతను సర్వం మరిచి పోయి చాలా సన్నిహితంగా మాట్లాడు తున్నాడు. సంధ్య బిత్తరపోయింది. అతని చేతిలోంచి చేతిని బలవంతంగా విడిపించు కునే ప్రయత్నంచేసి విఫలురాలైంది. రమేష్ వుద్రేకంతో చెప్పుకు పోతున్నాడు నీలాంటి వాళ్ళపట్ల నాకు జాలివుంది. మీమనసుని అర్థం చేసుకోగలిగే శక్తి నాకు వుంది. కారణం లేకపోలేదు; సంధ్యా! చంద్రముఖి అంటే నాకెంత ప్రేమ వున్నదని. నేను చెప్పలేను. నీలో చందుని చూశేను. నిన్ను చేసుకుంటే చంద్రముఖి ఆత్మకి శాంతి లభిస్తుంది.'

సంధ్య రెప్పవేయకుండా అతనివైపు చూస్తోంది. కళ్ళల్లోంచి కారే కన్నీటి బిందువులు ఒకటొకటిగా రాలి చెంపలమీద పడుతున్నాయి. అతని అంతరంగంలో చంద్రముఖి నీడలు కదులుతున్నాయి. వేప చెట్టుక్రింద గుజ్జనగూళ్ళు ఆడేరోజు నుంచీ, క్రమంగా చెట్టుకు చుట్టుకు పోయినలతలా చంద్రముఖి బాల్యం అతన్ని అంటిపెట్టుకు పోయింది. విధిలిఖితాన్ని తప్పించ లేనట్టుగానే మధ్యలో దార్లు వేరయ్యేయి. బొట్టు చెరుపుకుని పుట్టి నింటికి చేరుకున్న చంద్రముఖిలో అభి మానం రెండింతలు పెరిగి బలవంతాన చావుకి దోహదం చేసింది. ఆతరువాత శాశ్వతంగా దూరం అయిపోయింది.

'నేను వేళాకోళం చేయడంలేదు సంధ్యా మీరు నన్ను పెళ్ళిచేసుకోండి. మీ జీవితాన్ని పువ్వుల్లో పెట్టి పూజిస్తానని చెప్పను కానీ మామూలుగా భర్త తన భార్యపట్ల చూపే ఆప్యాయతనీ అనురాగాన్నీ నేను మీకు పంచియిస్తాను. వింటున్నారా'

సంధ్య యేడుస్తోంది నిశ్శబ్దంగా. తనపట్ల అదృష్టం ఊహా రూపంలో వచ్చి గొడుగు పడుతున్నదంటే ఆవిడకే ఆశ్చర్యంగావుంది. 'రవి'...అతని ముఖా న్నైనా తను యెరుగదనిపిస్తోంది ఈ క్షణంలో. సంధ్యకి భవిష్యత్ కటిక చీకటిలా కనిపించేది గంటక్రితంవరకూ. రమేష్ చెప్పేమాటలు వింటూంటే మనసు తేలికగా మారిపోయి గాలిలోకి తేలిపోతోంది. అతను గమనించేడు. సంధ్యని రెండు చేతుల్తో చుట్టేసి గుండెలకి అదుము కున్నాడు అంతులేని ప్రేమతో. అతని విశాల వక్షస్థలంమీద వాలిపోయేక వుప్పె నలా పొంగుకు వచ్చేసింది దుఃఖం. అక్కడే తలని ఆన్చి బావురుమంది. రమేష్ అర్థం చేసుకున్నాడు. నిశ్శబ్దంగా వుండిపోయేడు.

పదినిమిషాల తరువాత సంధ్య తెప్పరిల్లి సిగ్గుపడింది. శరీరంలో నరాలు క్రమంగా స్వాధీనం తప్పి పరవళ్ళు తొక్కుతూ విజృంభిస్తున్నాయి. అతని గుండెల్లోకి వాలి పోయిన క్షణంలో వొంట్లో వెచ్చని విద్యుత్తుకిరణాలు ప్రసారం అవుతున్నట్లూ వాటికిదూరంగా పారిపోవాలనే మనసుకి

అడకత్తెరలో మనిషి

ముద్దుగా చెప్పలేనిస్థితిలో విన్నట్లు గ్రహించి దూరంగా తొలగి నిలుచుంది.

అతను నెమ్మదిగా అడిగాడు: 'చెప్పు సంధ్యా నీకు నేనంటే యిష్టమేనా?'

సంధ్య కనురెప్పలు పైకియెత్తి నిశ్చలంగా తదేకంగా అతని మొహంలోకి చూసింది. పురుషస్పర్శ యెరుగని సంధ్య తెగించినదానిలా అన్నది: 'మిమ్మల్ని పెళ్లి చేసుకుంటాను' అని.

రమేష్ వొచ్చినపని నెరవేరింది. అతను మనసులోనే భగవంతుడికి అంజలి ఘటించేడు. వడివడిగా అడుగులు ముందుకు వేసుకుంటూ బయటికి నడిచేడు.

* * *

నెల తిరగకముందే సంధ్యని రిజిష్టర్ వివాహం చేసుకున్నాడు రమేష్. భవానీశంకరం కుప్పలా కూలిపోయేడు. గోవింద అతనికి దగ్గరగావచ్చి భుజంమీద చేయివేసి 'మీరిలా కుంగిపోవడం యేమీ బాగులేదు. కొంచెం ధైర్యం తెచ్చుకోండి. అసలీ విషయం మనకి చూచాయగా ముందే తెలుసునుకద' అన్నది వోదార్పుగా.

భవానీ శంకరం మొహం యెరుపు రంగుకి మారిపోయింది. కళ్లు అగ్నిగోళాల్ని ధిక్కరిస్తున్నాయి. అతను ఆవేశంతో కళ వెళవడి పోతున్నాడు. అతనికడుపులో రకరకాల భయాలు అతనిలో ప్రమేయం పెట్టుకోకుండా విజృంభించి అతన్ని దిగంతాలకి తోసేస్తున్నాయి: 'నీకు తెలీదు గోవిందా నాన్నగారు యెన్నిమాటలంటారు. నేనేకావాలని ఆయన్ని యాత్రకు పంపినట్టు బాధపడరూ? యిప్పుడు యేం చేయను? పోనీ సంధ్యనిఒప్పించి యింటికి తీసుకువచ్చేస్తే బాగుంటుందేమో'

'అంటే మీ వుద్దేశ్యం?'

'ఈవిషయం నలుగురికీ తెలియక ముందే గుట్టు చప్పుడుగా సంధ్యని యింటికి తెచ్చుకుందాం'

గోవింద చిత్రంగా నవ్వింది: 'యెంత తమాషాగా మాట్లాడుతున్నారు? తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. వాళ్లిద్దరూ భార్యాభర్తలు. మనం వాళ్లని వేరుచేయడం... అదంత మంచిపనికాదు. సంధ్య తప్పేమీ చేయలేదు. కులాచారాల్ని కూలగొట్టేం అనే బాధలో మీరు యేదీ ఆలోచించడం లేదు. నీతిగా ఈ జీవితం గడపాలనే నిర్ణయంతో సంధ్య అతన్ని చేసుకోవడంలో తప్పేమీ లేదు. అయినా మీకు తెలియదా బ్రతుకంతా యిలాగే వొంటరిగా గడిపేయడంలో యెంత బాధ అనుభవించాలో!'

భవానీశంకరం ఆ మాటలకి చల్లబడి పోలేదు. అతనిహృదయం కుతకుత లాడుతోంది. శరీరంలోంచి ఆవిర్లు సెగలు పొగలుగామారి పైకి వస్తున్నాయి: 'లేదు గోవిందా యిలా జరిగేందుకు వీలులేదు. నీకేం తెలుసు ఈ కుటుంబాన్ని గురించి. మాతాత...'

మధ్యలో కల్పించుకున్నది గోవింద: 'అందరూ జమీందార్లే కాదనను. కానీ మీరే యిలా కృంగిపోయి సంధ్యనిగురించి అంటూంటే రేపు మామగారు వస్తారు. ఆయన మిమ్మల్నే దోషిగా నిలబెట్టి అంటారు. అప్పుడేం చేస్తారు?


భవానీశంకరం వీధిలోకి వెళ్లిపోయేడు. అతను వెళ్లిపోవడం చూస్తూ మోటార్ సైకిల్ శబ్దం వినిపించింది. సందుదాటి మెయిన్‌రోడ్‌మీద సంధ్యకోసం ప్రత్యేకం కొత్తగా కట్టించిన ఆ యింటి వాకిలి ముందు సైకిల్ ఆపేడు. అన్నగారి మోటార్ సైకిల్ శబ్దంవిని సంధ్య మేడ మీదినుంచిచూసి రెండేసి మెట్లుదాటేస్తూ వచ్చేసి హాల్లో అడుగుపెట్టిన భవానీ శంకరాన్ని వాటేసుకుని బావురుమంది. చెల్లెలి తలమీద చేయివేసి నిశ్శబ్దంగా వుండిపోయేడు భవానీశంకరం. అతను వచ్చిన పనే మరిచిపోయేడు.

'నా మీద నీకు కోపం వచ్చింది కదూ అన్నయ్యా. నేను యింత తెగిస్తానని అనుకోలేదు నువ్వు. నాబాధ నీకు అర్థం కాదన్నయ్యా,' సంధ్య వెక్కిళ్లమధ్య చిన్నగా అంటోంది.

భవానీ శంకరంలో అణగారిన అభిజాత్యం తలెత్తింది. అతను చెల్లెల్ని గజం దూరంలో నిలబెట్టి సాధ్యం అయినంత గట్టిగా అన్నాడు గొంతు పెగిలించుకుని: 'వంశ ప్రతిష్ఠలు మంటగలిపి యిలాంటి పని చేసేందుకు నీకు సిగ్గెలా లేక పోయింది? నాన్నగారు లేని సమయం చూసుకుని వాడు డాక్టరని మురిసిపోయి వచ్చేశావా? యిప్పటికైనా మించిపోయింది లేదు సంధ్యా. నలుగురికీ యీ విషయం తెలియకముందే జాగ్రత్తపడడం మంచిది. నువ్వు వచ్చేసేయి మనింటికి. నీకు యేటు వంటికష్టం రాకుండా చూసే బాధ్యత నాది.'

'అన్నయ్యా!' సంధ్య తెల్లబోయింది.

'రమేష్ని పెళ్లిచేసుకో లేదనుకో. వచ్చేసేయి సంధ్యా. నాన్నగారు తిరిగి రాకముందే యింటికి వచ్చేయి,' అతను నిగ్రహించుకున్నా ఆగలేదు దుఃఖం. వైధవ్యంతో యింటచేరిన చెల్లెలు యింతపని చేస్తుందని అతను వూహామాత్రంగా నైనా



ఆలోచించలేదు. నిత్య అగ్నిహోత్రంతో, నియమనిష్ఠలతో, సదాచారాలతో తన తండ్రి విలదీసి ప్రశ్నిస్తున్నట్టుగా కని పించేసరికి నిలువెల్లా వణికి పోయేడు చేసిన తప్పిదం కప్పివుచ్చాలని మరోసారి ప్రయత్నం చేస్తూ అడిగేడు. 'నన్ను అర్థం చేసుకో సంధ్యా. ఫలానా డాక్టరుగారి చెల్లెలు మళ్ళీ పెళ్ళిచేసుకుంది అని నలుగురూ అంటే నాలిక తెగిపోతుంది. నాన్నగారు యింత ప్రతిష్ఠలు సంపాదించుకున్నారు. ఈ వయసులో ఆయన్ని కష్టపెట్టడం న్యాయమేనా సంధ్యా. రమేష్ నిన్నగాక మొన్న పరిచయం అయిన మనిషి. వాడి కోసం కుటుంబాన్ని నవ్వులపాలుచేస్తావా? మనం వెళ్ళిపోదాం రా సంధ్యా.'

సంధ్య నిబ్బరంగా జవాబు చెప్పింది. 'నేను రాలేనన్నయ్యా. నన్ను క్షమించు.'

భవానీ శంకరం యెంత దాచుకుందాం అనుకున్నా కోపం కట్టలు తెంచుకుని వచ్చేసింది. ఒకటి గుర్తుపెట్టుకో సంధ్యా. నాన్న యీ విషయంలో నేనే దోషి నని నలుగురిలో నన్ను మాటలంటారు. మనం అన్నాచెల్లెళ్ళం అని యింక మరిచిపోతే యిద్దరికీ మంచిదే — నువ్వు అక్కడికి అమ్మనో, కాశీనో చూచేందుకు వచ్చే ప్రయత్నం చేయకు. యిప్పుడే నేను మర్యాదగా రావద్దని అంటున్నాను. వెడుతున్నాను.'

సంధ్య నివ్వెరపోయి చూస్తూండి పోయింది. భవానీ శంకరం వెనక్కి తిరిగి చూడకుండా వచ్చినంత వేగంగానూ వెళ్ళి పోయేడు. రమేష్వచ్చి లాలనగా సంధ్యని గుండెల్లోకి తీసుకున్నా యీ లోకంలోకి రావడానికి చాలాసేపు పట్టింది సంధ్యకి.

* * *

సంధ్య పెళ్ళి యిలా జరుగుతుందని కలలోకూడా అనుకోని జడ్జిగారి నెత్తిన పిడుగులుపడ్డాయి ఈ వార్త వినగానే. ఆయన ఆ తాకిడినుంచి కోలుకోలేని పరి స్థితిలో కంఠం విప్పి చిందులుత్రొక్కేరు. ఆయనలో చెలరేగే తుఫానులకి యెదురుగా గోవింద, భవానీ శంకరం యెర అయి పోయేరు.

'అసలు నువ్వురా' యిలా చేసింది నువ్వు. దీనికి కారణం నువ్వే చెల్లెల్ని అదుపులో పెట్టుకోలేకపోయేవా? అది మళ్ళీ పెళ్ళి చేసుకుని కుటుంబానికి యెంత అప్రతిష్ఠ తీసుకువచ్చిందో నీ మనసుకి తోచడం లేదుట్రా? పైగా వచ్చినుగా పెళ్ళాంతో డిస్పెన్సరీ తెరచి వాడిని చేరదీసి చివరికి... యిదంతా నువ్వు ముందే గీసుకున్న ప్లాను. చదువులు చదివేం అని యిద్దరూ వాళ్ళకి వాళ్ళు తోడుదొంగలై సంస్కరణ పేరిట వుద్ధరించాలనుకున్నారు!'

'నాన్నగారూ' భవానీ శంకరం తెల్ల బోయి చూశేడు.

'తప్పంతా నాదేరా. విక్టోరియాంటి దుర్గకి చూస్తూచూస్తూ అన్యాయం చేశాను. ఆ వుసురు వూరికేపోదు. అది...యెందుకింత తెగించిందంటావు. నాకుతెలుసునురా మీరంతా యేదో గూడుపుఠాణి చేశారు. ముసలాడిని కదా అని అడగగానే యాత్రలకి పంపినట్టు నాటకం ఆడించేవు. నీకు నిజంగా ఈ సంగతి తెలీదూ...;' ఆయన వుచ్ఛ్వాస నిశ్వాసాల్లో భవానీశంకరం మసిగా మారి పోతున్నాడు. వంచినతల యెత్తకుండా తండ్రివేసే చివాట్లను భరించాడు.


'యివాళ అదో నేనో యిద్దరిలో ఒకళ్ళకే బ్రతుకురాసి వేసివుంది' ఆయన అడుగులు వేస్తూంటే గోవింద గది వీధి ద్వారంవైపు నిలబడిపోయి ఆయన్నే సూటిగా చూస్తూ అన్నది:' మీరువెళ్ళి సంధ్యనిచంపే అధికా రాలులేవు. కొంచెం గతం గుర్తుకు తెచ్చు కోండి. సంధ్య నికృష్టపుపనేమి చేయలేదు. దర్జాగావెళ్ళి నలుగురిలో పెళ్ళిచేసుకుంది. అనవసరంగా ఆ పిల్లని పదిమందిలోకీ యీడ్చి నవ్వులపాలు చేయకండి. చేతనైతే మీరు చదువుకున్నవారు; తండ్రిగా యేదైనా సహాయం చేయండి. కాని...కాని'

కోడె త్రాచుని చూసి వెనక్కి అడుగు వేసినట్టు ఆయన గోవింద అన్న ఒక్క మాటకి వెనుకంజ వేశారు. తల చేత్తోపట్టు కుని అలవంతంగా దుఃఖాన్ని లోపలికి వంపేస్తూ హాలులోంచి గదిలోకి వెళ్ళి పోయేరు.

* * *

కాశీ పసి మనసులో సంధ్యలేని లోటు కొట్టవచ్చినట్లుగా కనిపిస్తోంది. మేడమీద నుంచి క్రిందకీ, అక్కడినుంచి వీధిలోకీ వంటయింటివైపూ వాడికాళ్ళు పదేపదే వెడుతూంటాయి. ముద్దుగా బొద్దుగావుండే కాశీ కొద్దిరోజుల్లోనే చిక్కి సగం అయి పోయేడు. రాత్రికాగానే వాడికి లీలగా విని పించే కంఠం తాలూకు ఆలాపన వినిపించక పోగానే పిచ్చివాడిలా పడకగది ద్వారంముందు కూర్చుంటాడు. యింట్లో అందరి మొహా ల్లోకి చూస్తూ యెన్నోప్రశ్నలు వేయా లను కుంటాడు. వాడిలేత హృదయంలో ఆభావాలు వ్యక్తం చేసేంతశక్తి లేకుండా పోయింది. రాత్రి భోజనాలుచేశాక తల్లి తమ్ముడికి అక్షరాలు దిద్దిస్తూ చెల్లెల్ని వాళ్ళో పడుకోబెట్టుకుంటూంటే దగ్గ రగా వెళ్ళి ఆవిడ మెడచుట్టూ చేతులు వేశాడు. గోవింద ఆప్యాయంగా వాడిమొహం లోకి చూసింది.

'అమ్మా సంధ్యఅత్త యేదీ?'



గోవింద కంఠం మధ్యలోనే దాచుకుంది బాధని. నెమ్మదిగా వాడిని రెండుచేతుల్తో ముందుకు లాక్కుని యెదురుగా కూర్చోబెట్టుకుని ముద్దుపెట్టుకుని, 'వస్తుంది. మామయ్య తీసుకువెళ్ళాడు. యిన్ని రోజులైతే మనింటికివస్తుంది.' అంది వేళ్ళు రెండు పైకి లేవనెత్తి వాడికి అర్థం అయేట్లుగా.

'మావయ్యా! యెక్కడుంటాడు?', కాళిమనసు కొంచెం కుదుటపడింది. సంధ్య అనే అత్త యెక్కడో యిక్కడికి దగ్గర్లోనే వున్నది అని వినగానే వాడి గొంతులోంచి ఒకదానివెనుక మరో ప్రశ్న బయలుదేరింది. అన్నిటికీ వోపికగా జవాబు చెప్పింది గోవింద. దుర్గాప్రసాద్ అన్న పక్కగా కూర్చుని భుజంమీద చేయివేసి 'ఒరేయ్ అన్నయ్యా నువ్వు అత్త అంటున్నావని అమ్మా వాళ్ళా నిన్ను రానుకోమనడంలేదు చూడు,' అన్నాడు అమాయకంగా.

పదేళ్ళ పిల్లల్లో వుండే కుతూహలం యిద్దరినీ తరిమితరిమి కొడుతోంది— అంతేకాదు. సాయంకాలం స్కూలునించి కారులో వస్తూంటే కాళి సంధ్యని చూశేడు.

అడకత్తెరలో మనిషి

డ్రైవరు కారు ఆపలేదు. తను గోలవేద్దాం అనుకున్నా చూస్తూండగానే సంధ్య దూరం అయిపోయింది. సంధ్య పక్కన అతను స్కూటర్‌మీద కూర్చోబెట్టుకుని తీసుకు వెడుతున్నాడు. తల్లివైపు తిరిగి అన్నాడు. 'సాయంత్రం అమ్మా, సంధ్య అత్త యెటో వెడుతోంది'

గోవింద పిల్లలవైపు తిరిగింది ఆసక్తిగా: 'సంధ్యని చూశేవా నువ్వు యెక్కడ? యెప్పుడూ.'

భవానీశంకరం మాటలోనే వచ్చేశాడు. గోవింద ఆ ప్రశక్తి అక్కడికి ఆపేసింది పిల్లల్ని పైకి తీసుకువెడుతూ.

* * *

ఒంటరిగా కూర్చున్న సంధ్య మెదడులో ఆలోచనలు మూక వుమ్మడిగా బయలుదేరి మనిషిని పిచ్చిదాన్ని చేస్తున్నాయి. తన వొడిలో పెరిగిన అన్నపిల్లల్ని చూడాలని మనసు పీకుతోంది. పూర్తిగా ఆయింటితో సంబంధ బాంధవ్యాలు తెగిపోయాయనే తలపు రాగానే అయోమయంగా శూన్యంలోకి బిక్కమొహం వేసుకుని చూస్తుంది.

యింటినిండా సంపదా, రమేష్ హృదయం నిండిన అనురాగం సంధ్యకి యేమాత్రం ప్రశాంతిని యివ్వడంలేదు. దిగులుగా యేదో పోగొట్టుకున్న దానిలా తిరిగే భార్యనిచూడగానే రమేష్ అడిగాడు: 'జరిగిందానికి నువ్వు విచారిస్తున్నావా సంధ్యా నావల్ల నీకేదైనా కష్టం కలిగితే చెప్పు యెందుకలా వున్నావు?'


సంధ్య రెప్పలు పైకెత్తి భర్త మొహంలోకి చూసింది. అతని హృదయంలో రగిలే బాధను స్పష్టంగా వ్యక్తం చేస్తోంది వివర్ణం అయిపోయిన అతని ముఖమండలం.

'లేదు మీరు నన్నేమీ అనలేదు. కాళినీ వాళ్ళనీ చూడాలనివుంది. కానీ యెలా? నాన్నగారు వచ్చివుంటారు. అన్నయ్యని యేదైనా అని వుంటారు. ఒక్కసారి మన యింటికి వెళ్లివస్తే యేమౌతుందండీ అంత నిర్దయగా నన్ను వెళ్ళిపొమ్మంటారా'

రమేష్ నవ్వేడు. 'పిచ్చిదానివి నువ్వు. నీమీద యింకా మమకారాలు వుంటాయనుకుంటున్నావా. అంతదూరం వెళ్ళి నువ్వు వాళ్ళచేత గెంటించుకువి వస్తావా. ఒద్దు సంధ్యా—అక్కడికి వెళ్ళి వాళ్ళచేత...'

సంధ్య దిగులుగా చూసింది అతనివైపు. 'మీకు తెలీదు. యిప్పుడు నేనే అక్కడ వుంటే వదినా, అమ్మ యెంత అపురూపంగా చూసుకునేవారో...యింకా నామీద కక్షతో వుంటారంటారా. యిప్పుడు నేను అక్కడికి వెడితే అమ్మ సంతోషించదూ. వదిన యెంత ఆనందిస్తుంది.'

సంధ్య అమాయకత్వానికి నవ్వొచ్చింది రమేష్‌కి. అతను దగ్గరగావచ్చి ఆవిడ భుజంమీద చెయ్యివేసి ఆప్యాయంగా స్వరాన్ని పూర్తిగా తగ్గించేసి అన్నాడు. 'సత్సంప్రదాయాల మధ్య నాన్నగారు కొట్టుకుపోయే మనిషి. విదేశాల చదువుని ఆకళించుకున్నారేగాని అజ్ఞానంలో సంస్కారం అంటూ పాశ్చాత్యుల వదలి తుల్ని జీర్ణించుకున్న ఈ సమాజాన్ని ఆయన అభినందించలేకపోతున్నారు. పాత ఆచారాల్ని విశ్వసించిన వ్యక్తి ఆయన. అది ఆయన తప్పిదం కాదు సంధ్యా నిద్రపోతున్న మనిషిని హఠాత్తుగా లేవగొట్టడం అనేది మంచి విషయం కాదు. నువ్వు కవ్వింపించి ఆయన్ని బాధపెడతావా'



"యేమండి," సంధ్య విభ్రాంతపోయి చూసింది భర్త: 'మీరు కూడా నాన్నగారిని సమర్థిస్తున్నారా?'

రమేష్ కాస్సేపు యేది మాట్లాడాలో అర్థంకానివాడిలా ఆగిపోయేడు. భార్యని ప్రేమగా గుండెలకి హత్తుకున్నాడు: 'మనం చేసింది మంచిపనే అని కొందరు సమర్థిస్తే నూటికి నభైనికిపైన మన విషయాన్ని అపార్థం చేసుకునే మనుషులే వుంటారు సంధ్యా. వాళ్ళని కాదనలేం. ప్రగతి ముందుకు సాగుతున్నదని సోషల్ మూవింగ్ పేరిట యెన్నెన్ని అభూయిత్యాల్ని చూడడంలేదు. హైందవస్త్రీకి భర్త తప్ప పరపురుషుడిని చూసే అధికారం లేదనేవారు పూర్వీకులు. నన్ను ప్రశ్నిస్తే ఆరోజులే బావున్నాయి. ఇప్పుడు చూడు కాలం యెంత అసహ్యంగా మారిపోయిందో'

సంధ్య తలెత్తి అతని కళ్ళల్లోకి చూసింది ఆశ్చర్యపోతూ.

'నేనేనా ఈ శిక్షర్హిస్తున్నది అనుకుంటున్నావు కదూ. ఈమధ్య నాకళ్ళతో నేను కొన్ని సంఘటనలు చూశాక ప్రపంచం మీద చాలా విరక్తి కలుగుతోంది సంధ్యా'

'మొన్నీమధ్య హాస్పటల్లో ఓ చిత్రమైన సంఘటన జరిగింది. నేను యిన్నాళ్ళా యెంతో గౌరవిస్తూ, ఆరాధిస్తూ తల్లిలా చూస్తూ ఆవిడ నీడకు కూడా యెంతో పవిత్రతని అంటగట్టేను. అలా చేయడం నాదే పొరబాటు. యింత వయసు వచ్చి భర్త వుండగా ఛ...తలుచుకుంటే నాకీ అసహ్యం వేస్తోంది.'

సంధ్య తలవాల్చేసింది. తండ్రీ, తల్లీ వదినా, అన్నా వరుసగా కళ్ళముందు కదులుతూంటే రమేష్ చెప్పేమాటలేవీ చెవికెక్కడంలేదు.' 'యేమైనాసరే ఒక్కసారి మాయింటికి వెళ్ళివద్దాం వస్తానండి. అమ్మా నాన్నా తిట్టినా ఫరవాలేదు ఒక్కసారి, ఒకేసారి వెడతాను' సంధ్య పట్టుదలగా అంది. అప్పటికే బిందువులాలైన సంధ్య కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లాయి.

మీకు అర్థంకాదు నాబాధ అప్పుడు వదిన కడుపుతో వున్నప్పుడు మాయింట్లో యెన్ని వేడుకలు జరిగేయని. దుర్గ వదినే వున్నట్లైతే నాన్నగారితో పేచీపడి నాకోసం వచ్చి వుండేది. నిలుచున్నా, కూర్చున్నా, వాడి నా కళ్ళముందు కదులుతున్నాడు. వాడిని చూడాలనే కోరికని బలవంతంగా అదుముకున్నాను యిన్నాళ్ళూ. మీరు కార్లో బయటకూర్చుని వుండండి నేను క్షణంలో వస్తాను.'


రమేష్ చిత్రంగా చూశాడు భార్యవైపు 'నీకు నేను కావాలని ఈ విషయం గుర్తుచేయడంలేదు. పుట్టినిల్లు అయినా ఆనాడు భర్తనికాదని మమకారాన్ని చంపుకోలేక వెళ్ళిన...'

'పతి అభిమానం పాశ్యం దంటారు. అవునా?' సంధ్య మధ్యలో తుంచేసింది భర్తమాటల్ని: 'ఈస్థితిలో కలిగే కోరికలకి అర్థం పర్థం వుండదు. నేను మా యింటికి వెళ్ళాలి: అమ్మనీ, వదిన్నీ అన్నయ్యనీ నాన్నగార్నీ పిల్లల్నీ ఒక్కసారి చూడాలి. మెడపట్టుకుని గెంటివేస్తారంటారా ?'

'హుఁ' రమేష్ జాలిపడ్డాడు: 'వాళ్ళు గెంటివేసినా బాగానే వుంటుంది సంధ్యా కానీ అభిమానంగల ఆడపిల్లకి, అంతకు మించిన పనిచేయడం వాళ్ళకి బాగాతెలుసు. సరే... నీ యిష్టం. నిన్ను అనవసరంగా భయపెట్టడం నాకు యిష్టంలేదు కానీ ఒక్కమాట. యిప్పుడు అంటే అడుగు ముందుకు వేసి తల్లినీ తండ్రినీ చూడాలని యెంత ఆశపడుతున్నావో, యెంత గుండె నిబ్బరాన్ని దాచి పెట్టుకున్నావో అంతే ధైర్యంతో అక్కడి పర్యవసానాన్ని యెదుర్కోవాలి...అర్థం అయిందను కుంటాను'

సంధ్య తలవూపింది.

(ఇంకా ఉంది)





చేతిలోని గీతలు

అప్పాజీ

శాయిబాబావీధి చివరి పెద్ద ఇల్లు పావయ్యశాస్త్రులుగారిది. గణితశాస్త్రంలో అందెవేసిన హస్తం కనుక ఆ చుట్టు ప్రక్కల పిల్లలంతా శాస్త్రులగారింటి చుట్టూచేరి లెక్కలు చెప్పించుకుని నెల కింతని ముట్ట చెపుతుండేవారు. ఇచ్చి తంగా ఇంత ఇస్తేనేకాని వీల్లేదనే రకం కాదు పావయ్యగారు. ఎవరితాహతుకు తగ్గట్టు వారిస్తే అదే చాలు ననుకునే బాపతు. శాస్త్రిగారి భార్య కామేశ్వరమ్మ. ఉత్తమురాలు—సర్వకాల సర్వావస్థలయందు భగవద్భక్తి. భర్తకు పరిచర్యలు—ఇంటిలో చేరిన పిల్లలను తన పిల్లలుగా భావించి చూడటము—అంతటి కరుణామయి కామేశ్వ రమ్మలో ఏదో నిరాశాభావం ఎప్పుడూ కను పిస్తూనే వుంటుంది. అంత వయసొచ్చినా తనకడుపున ఒక్కకాయ కాయలేదే అనే చింతన. భగవంతుని అనుగ్రహానికి పాత్రు రాలను కాలేక పోయాననే బాధ పడుతూనే వుంటుంది. ఉదయమూ సాయంత్రమూ తన ఇంటిలో లెక్కలు చెప్పించుకునేందుకు చేరిన పిల్లల్ని తన పిల్లలుగానే భావించు కుని తృప్తిపడుతుండేది. వాళ్లకు దాహానికి నీళ్లివ్వటములోను అమ్మా నాన్నా బాగు న్నారా బాబూ అని అడగటములోను అక్కయ్యకు పురుడొచ్చిందా బాబూ, అని అడగటములోను. నాన్నకు బాగులేదన్నావు ఇప్పుడు నయమేకదూ అని కుశల ప్రశ్నలు వేయటములోనూ ఎంతో ఆత్మీయానందం పొందేది.

'పిల్లల పరీక్షలైపోయాయి-ఇవాళతో సరి—రేపటినుంచి కొన్నాళ్లు రారు కామేశ్వరీ.'

ఎడారిలో ఏదిక్కూలేక ఒంటరిగా విడువ బడ్డ అనాథశిశువులా ఏడుపుముఖంపెట్టింది. అది భర్త గ్రహించాడు.

'సాయంత్రం పిల్లలందరూ ఇక్కడే భోంచేస్తారు. బియ్యం దంపటము పప్పు రుబ్బటము ఇట్లాంటివి నరసమ్మకు అప్ప చెప్పు—మనపనంటే కళ్లకద్దుకుని చేస్తుంది.'

'అలాగే నండీ!' అంది. తన పెళ్లి రోజున భోజనాలు, అక్కకూతురు బాలసారె వాటి విందులు గుర్తుకు తెచ్చుకుని పసి పిల్లలా నవ్వుకుంది. అందరు పిల్లలకూ ఆప్యాయంగా వడ్డించటము, అదికావాలిది కావాలని అడిగించుకోవటము ఇట్లాంటి దృశ్యాల్ని తలంచుకుంటూ సాయంత్రానికి కావలసిన సామాన్లను ఓప్రక్కగా తీసి నరసమ్మను పిలిచింది.

నరసమ్మ ఆవులకూ గేదెలకూ కుడితి పెడుతోంది. వాటిమీద అక్కడక్కడ వాలుతూన్న జోరీగలను అతి చాకచక్యంగా చరిచి చంపుతోంది. తడిగడ్డితో అక్క డక్క డంటుకున్న పేడను మట్టిని ఊడ బెరుకుతోంది. మళ్లీ నరసమ్మ అన్న పిలుపువిని శాస్త్రులగారి మేడమీదికి తలెత్తి చూసింది.

'నిన్నే నరసమ్మా పిలుస్తున్నాను' అని సుప్రభాతంలాంటి నవ్వునవ్వింది కామేశ్వ రమ్మ.

'ఆపని అయేక ఓమారిలా రావాలి'

'అలాగేనండీ!' అంది నరసమ్మ. కామేశ్వ రమ్మ గారి దగ్గరగా కూర్చుని కబుర్లు చెప్పటమంటే మహాసరదా నరసమ్మకు. అందుకని ఇంటిపనంతా పనిమనిషి సీతమ్మ

కప్పుచెప్పి బట్టలు మార్చుకుని వెళ్ళింది.

'రానరసమ్మా రా! పిలవగానే మాట కొట్టేయకుండా వచ్చావు. ఇంటిపనంతా అయిందా?

'మా యజమానిపనోళ్ళ కెళ్ళాడండీ—తెల్లోరే వొండికేరేజి కట్టాను. సీతమ్మ ఆవులపనీ గేదెలపనీ చూసుకుంటాది. అందుకనే తమరు పిలవంగానే ఒచ్చేసినాను'

'ఏంలేదు నరసమ్మా! అయ్యగారి దగ్గరకు లెక్కలు నేర్చుకుందుకు వస్తున్న పిల్లలు పరీక్షలైపోవటంచేత రేపట్నుండీ రారు. అందుకని ఇవాళ సాయంత్రం వాళ్ళందరకూ ఇక్కడే భోజనమని అయ్యగారూ నేనూ కూడబలుక్కున్నాము'

'అయ్యగోరిమాట అమ్మగోరి మాట ఒకటేనమ్మా!'

'మరి నీయజమానిమాట నీమాటో?

నరసమ్మ ఏమీఅనలేదు. జాలిగాక్రింది వేలనుచూస్తూ బొటనవ్రేలితో నిష్ప్రహగా రాస్తోంది. అందులో ఏదో బాధుంది. అప్పుడు కాకపోయినా ఎప్పుడైనా అడిగి తెలిసికోవాలనుకుంది కామేరమ్మ.

'బియ్యం కాస్త చేసిపెట్టి పప్పు రుబ్బిచ్చావంటే చాలు—అన్నిపనులూ త్వర త్వరగా కానిస్తాను'

'అలాగేనమ్మా! మీ పనంటే కళ్ళకద్దుకుసేస్తాను' అని బియ్యంచేసింది. పప్పు రుబ్బింది. పెరటిలోని కనకాంబరాలనుతీసి మాలగాకట్టి చిన్నికృష్ణుని విగ్రహానికి వేసింది.

'వెన్నకృష్ణుడెంత ముద్దుగా వున్నాడో చూడు నరసమ్మా!'

నరసమ్మ కామేశ్వరమ్మవైపు చిన్న కృష్ణునివైపు చూసింది. మాతృమూర్తులం కాలేకపోయామే అన్న మూగబాధ ఇరువురిలోనూ గోచరించింది.

'నాకు లేకపోయినా నీవైనా ఆ అదృష్టానికి నోచుకో నరసమ్మా!' అని దీవించింది కామేశ్వరమ్మ. ఆ దీవెనను తృప్తిగా అందుకుని నరసమ్మ మేడదిగి ఇంటికి వెళ్ళింది. కామేశ్వరమ్మ మధ్యాహ్నం మూడుగంటలకు వంట కార్యక్రమంలో పడ్డది. గారెలు, పాయసం, అన్నం, పప్పు పులుసు, కూరచేసింది. చీర మార్చుకుని చిన్నికృష్ణుని చెంతనున్న పూలమాలను జడముడిలో పెట్టుకుని మడత కుర్చీమీద నడుంవాల్చి భర్తకోసరం పిల్లలకోసరము ఎదురుచూపులు చూస్తోంది. భర్తకన్న ముందు గోపీఅన్న కుర్రాడు వచ్చాడు. అమ్మగారూ అని పిలిచిన గోపీని 'లోనికి రాబాబూ' అని పిలిచింది.

'మాష్టరుగారు రాలేదండీ?'

'వచ్చే వేళయింది బాబూ! అలా కుర్చీమీద కూర్చో!... పాఠాలన్నీ బాగా చదివావు కదూ! ప్రశ్న పత్రాల్ని అర్థం చేసుకుని మరీ రాశావుకదూ! తప్పక పాసవుతావు బాబూ!'

'అంతా భగవంతునిదయ అమ్మగారూ! దీనికి తోడు అయ్యగారి అభిమానమూ దీవెనలూ వుండనే వున్నాయి—అవే మాకు శ్రీరామరక్ష.'

ఎంతో ముచ్చటగా వున్న గోపీని తనివితీర చూస్తోంది.

'పరీక్షలైపోయింతర్వాత ఇక్కడే వుంటారా? లేక ఏదైనా వూరు సెలవుల్లో వెళతారా అమ్మగారూ!'

'ఇక్కడే వుంటాం బాబూ!'

'మా నాన్నగారు సెలవుల్లో కూడ అయ్యగారి దగ్గర లెక్కలు ఇంగ్లీషు అన్నీ నేర్చుకోమన్నారండీ! డబ్బంతా ముందుగానే ఇచ్చేస్తానన్నారు.'

కామేశ్వరమ్మ సంతోషాని కంతులేదు.

'నిజంగా సెలవుల్లోకూడ రెండు పూటలూ వస్తుంటావుకదు బాబూ! నిజంగానేకదూ?' అని గోపీని హృదయానికద్దుకుంది. 'మీరు రెండు పూటలూ వస్తున్నారు— ఇల్లెంతో సందడిగావుంది. రేపటినుండీ రారేమో అని మనసులో ఒకటేదిగులు' గోపీ చెక్కిలిమీద కామేశ్వరమ్మ జాలిగా జారవిడిచిన కన్నీటి బిందువులు పడి తళతళ మెరుస్తున్నాయి. కాసేపటిలో తన అమాయకత్వానికి తానే సిగ్గుపడి కన్నీరు తుడుచుకుంది.

'బాబూ! గోపీ! నే ఏడ్చినట్టు ఎవరికీ చెప్పకు— అయ్యగారు వింటే మరీ బాధపడతారు. రా! పైని నిల్చుని తక్కిన పిల్లలు వస్తున్నారేమో చూద్దాం' అని డాబాకు ఆనివున్న వసారాలో వచ్చి నిల్చున్నారు. పిల్లలందరూ ప్రోగై తన ఇంటికి వస్తున్నారు. ముచ్చటముడి సవరించుకుంటున్న నరసమ్మను సహాయానికి రమ్మని కామేశ్వరమ్మ గొంతెత్తి పిలిచింది. వచ్చేస్తున్నా నన్నలుముట్టగా [illegible] పింది నరసమ్మ.

'సీతమ్మా! ఇంటిపనంతా చూసుకో! నేను శాస్తులగోరింటి కెళ్ళొస్తాను.' అని నరసమ్మ చకచకబట్ట మార్చుకుని మేడ ఎక్కింది. పిల్లలందరూ ఉత్సాహంగా మేడమీదికి వచ్చారు. రావటమే తడవు చేతికి అందుతున్న కొబ్బరి ఆకుల్ని తీసి చుట్టలుగాచుట్టి ఊదటం మొదలు పెట్టారు. కొందరు దొంగాటలాడుతున్నారు. కొందరు మంచినీళ్ళు కావాలని అడుగుతున్నారు.

'భోజనానికి ముందు అలా గెంటి మంచినీళ్ళు త్రాగితే ఏం భోంచేస్తారు బాబూ? కాసేపు కూర్చుని బాగా పాడే వాళ్ళెవరైనా వుంటే పాడండి!' అంది కామేశ్వరమ్మ. ఆవిడట్లా అడక్కపోతే పాడేవారేమోగాని అడగ్గానే ఎవరూ పాడుతామని సాహసించి ముందుకు రాలేక పోయారు: ఇంతలో పాపయ్య శాస్త్రులు గారు మేడమెట్లెక్కి వచ్చారు. పిల్లలందరూ వినయంగా లేచి నిల్చున్నారు. అప్పుడే కొబ్బరాకులమీదుగా వస్తున్న చంద్రుణ్ణి, ఎదురుగా అందరు పిల్లల తల్లిగా ఎంతో హుందాగా నిల్చున్న భార్య కామేశ్వరమ్మను చూశారు. శాస్త్రిగారి మనసు ఆనందంతో నిండిపోయింది. పిల్లలవెనుక నక్కి ముసిముసి నవ్వులు నవ్వుతోంది నరసమ్మ.

'నరసమ్మా! నువ్వుకూడ పిల్లల వడ్డన దగ్గర సహాయంచేయి. త్వరగా అన్నిపనులూ తెముల్చుకోవచ్చు'

పిల్లలందరూ కుండీదగ్గర కాళ్ళు చేతులు కడుక్కున్నారు. చల్లని వెన్నెలమధ్య పార్వతీ పరమేశ్వరులవంటి దంపతుల ఆదరణ మధ్య ఆ పిల్లలందరూ భోజనం చేశారు. తుడవటము విస్తళ్ళు ఎత్తటము మున్నగు పనుల్ని నరసమ్మ చురుకుగా కానిచ్చింది. రెండు కేరేజ్ లనిండా అన్నమదీ పట్టుకుని మేడదిగి ఇంటికి వెళ్ళింది. భర్తనూ సీతమ్మనూ ఒకేచోట చూసిన నరసమ్మ తనకండ్లను తాను నమ్మలేక పోయింది. తానేదో అగాధంలో దిగజారి పోతున్నానని భయపడింది. భర్త పరాయి పొత్తయి తన మనుగడకేదో తీరని విఘాతం కలుగుతుందని అదరిపోయింది. మెల్లగా పిలిపి దగ్గు దగ్గింది. మల్లయ్యా, సీతమ్మ

చేతిలోని గీతలు

అదిరిపోయి చెరోప్రక్కకూ తప్పుకున్నారు. లోనికి కేరేజీలను తీసుకెళ్ళి పెట్టింది. ఇద్దర్నీ తినమనిచెప్పి 'అమ్మగారు నన్నక్కడే తినమన్నారు. ఎల్లాస్తాను— తొరగారానా? కాసేపాలిసం చేసీదా?' అంది.

మల్లయ్య ఏమీ అనలేకపోయాడు. కాలు కాలినపిల్లిలా ఇటునటు తిరగటం మొదలు పెట్టాడు. నరసమ్మ మళ్ళీ కామేశ్వరమ్మ గారి మేడమీదికి బయలుదేరింది.

'జడుపెందుకూ! నామీద మనుసయిందని సెప్పు! జడిస్తే జడుపే! నరసమ్మకు భయపడి నన్నన్నేయం సెయ్యకు మల్లయ్య మావా!' అని గట్టిగా కౌగిలించుకుంది. ఆ కౌగిలిలో కరగిపోయిన మల్లయ్య నరసమ్మకు దొరికిపోయాంకదా అన్నభయంతో సీతమ్మను ముద్దు పెట్టుకున్నాడు.

నరసమ్మ దిగులుగా మేడమీదికి వచ్చింది. మునుపటి ఉత్సాహం లేదు. ఏదో పోగొట్టుకున్నదానిలా వుంది.

'ఏం నరసమ్మా! అన్నం తిన్నావా? మల్లయ్యకూ సీతమ్మకూ పెట్టావా? వెంటనే తిరిగొచ్చావేం? ఇంతసేపూ ఇక్కడే వుండిపోయావని కోప్పడ్డాడా మల్లయ్య? నాకేమైనా సహాయం చేశావని విసుక్కున్నాడా!' ప్రశ్నలవర్షం కురిపించింది కామేశ్వరమ్మ ఏమిలేదన్నట్టు అడ్డంగా తలూపింది. కండ్లవరకూ వస్తున్న ఏడుపుని బలవంతంగా ఆపుకుంటోంది. త్వరగా చేయి కడుక్కొని కామేశ్వరమ్మ 'నరసమ్మా! అలా చేయికడుక్కొని కూర్చో! ఇంతో అంతో భోంచేసి మరీ వెళ్ళాలి. ఇందరం భోంచేశామా? నువ్వాకల్తో వుండటం నాకిష్టంలేదు. తర్వాత అన్ని విషయాలూ మాట్లాడుకుందామ'ని బలవంతంగా భోజనం పెట్టింది.

నరసమ్మ బాధతో గుటకలువేస్తూ నాలుగు మెతుకులు మ్రింగింది. అప్పటికే ఆలస్యం కావటంచేత తర్వాత మాట్లాడుకోవచ్చునని నరసమ్మను పంపించింది కామేశ్వరమ్మ. డాబాకు ముందుగానున్న వరండాలో శాస్త్రులుగారు భంగవంతుని కీర్తిస్తూ శ్లోకాలు చదువుకుంటున్నారు. భార్య తాంబూలం తీసుకువెళ్ళిచ్చింది. అందుకుంటూ శాస్త్రులుగారు 'నరసమ్మ విచారంగావుంది. దానిక్కారణం వాళ్ళింట్లో ఏదో గొడవల్లే వుంటాయి. అవి తెలుసుకుని మనం తీర్చేదేమీలేదు. రెక్కించి అడిగి దానిమనసు కష్టపెట్టటంకన్న ఊరుకోవటమంత ఉత్తమం లేదు. మనం చేసేదంతా ఒకటేవుంది. వాళ్ళు సుఖంగా ఏ కలతలూ లేకుండా నాలుగు కాలాలపాటు బ్రతకాలని భగవంతుడ్ని ప్రార్థించటమే మన పని' అన్నారు.

కామేశ్వరమ్మ ఏమీ అనలేదు. భర్త ఏం చెప్పినా తూచి చెప్తారు. అందుకని ఆయన మాట అక్షరాలా పాటించి తీరుతుంది...

నరసమ్మ కామేశ్వరమ్మ గారింటికి వస్తూ పోతూనే వుంది. కాని మునుపటి ఉత్సాహం లేదు. కామేశ్వరమ్మగారడిగితే తనబాధ చెప్పుకుందామని నరసమ్మ ఎప్పటికప్పుడే అనుకుని, అడగందెందుకని వూరుకుంటోంది. అడుగుదామనుకుని భర్తమాట జవదాటలేకపోతోంది కామేశ్వరమ్మ.

పక్షంరోజులు మెల్లగా జారిపోయాయి. ఆదివారం కావటంచేత మల్లయ్య ఇంటి దగ్గరే వున్నాడు. నరసమ్మ ముఖం తప్పించుకుని మల్లయ్య సీతమ్మ తిరుగుతున్నారు. నరసమ్మ కాస్త దూరమవగానే వాళ్ళిద్దరి హృదయాలు దగ్గరవుతున్నాయి.

కామేశ్వరమ్మ వంట చేస్తోంది. శాస్త్రిగారు గోపీకి లెక్కలు ఇంగ్లీషు చెపుతున్నారు. ఇంతలో మల్లయ్య మేడమీదికి కత్తి పట్టుకువచ్చి శాస్త్రిగారికి నమస్కారం చేశాడు.

'రా, మల్లయ్యా రా! కొబ్బరికాయలు తీసెయ్యటానికేనా? డాబా గట్టుమీది నుంచి సుళువుగా ఎక్కి తీసెయ్య వచ్చును కుంటాను ఏదైనా నీ వీలు చూసుకుని మరీ ఎక్కు' అన్నారు.

'ఇది మొదటి తూరా బాబూ నాకు? ఎన్నిసార్లు తియ్యలేదు? గోడకు దెబ్బతగలకుండా కాయలు దించేస్తా!'

మల్లయ్య కాయలు తీసేపనిలో వున్నాడు. శాస్త్రిగారు గోపీచేతిని తదేకదృష్టితో చూశారు.

'గోపీ! లెక్కలు తక్కిన పాఠాలు చక్కగా చదవవోయ్! నీ చేతిలోని గీతలు బ్రహ్మాండంగా వున్నాయి...పెద్ద ఇంజనీరు వౌతావు.'

గోపీకి తిరిగి ఏం చెప్పాలో తెలీక



తన బట్టలు తడిసిపోయినా అతనికి ఏమి చింత లేదు

మీరు 'టెరీన్'తో కుట్టిన బట్టలను ధరిస్తే వర్షము మరియు చెమట వలన మీ బట్టలు ముడతలుపడిపోతాయి అన్న చింత మీకు వుండదు. ఇవి ముడతలు పడకుండా త్వరగా ఆరిపోతాయి. వీటిని ఇంటి దగ్గర సులభంగా, త్వరగా వుతుక్కోవచ్చును. ఇస్త్రీ అక్కరలేకుండా వీటిని సంవత్సరముల తరబడి ధరించవచ్చును. చాకలి ఖర్చులు వుండవు. పొదుపుతనంతో, దర్జా అయిన దుస్తులను ధరించుకొనుటకు అందరు ఎంచుకొనే బట్ట, 'టెరీన్'! ఇది గళ్లు మరియు చారలు గల వివిధ డిజైన్‌లలో మరియు అందమైన 'ప్లెయిన్' రంగులలో లభిస్తోంది.

TERENE

కెమికల్స్ అండ్ ఫైబర్స్ ఆఫ్ ఇండియా వారిచే చేయబడును.)
'టెరీన్' అనే పేరు పోలియెస్టర్ ఫైబర్ యొక్క
రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు.

HTA.CAFI-7919A

విడియవడుతూ కామేశ్వరమ్మగారి వైపు చూశాడు.

'తప్పక పెద్దవాడ వౌతావు నాయనా! అయ్యగారు చెప్పినట్టు బాగా చదువుకో వాలి— మంచి ఉద్యోగం చెయ్యాలి... తెలిసిందా?' అన్నారు కామేశ్వరమ్మగారు.

కాయలు తీస్తున్న మల్లయ్య కత్తి మార్చుకుంటూ తన చేతిలోని గీతల్ని చూసుకున్నాడు ఆ గీతల్లోని రహస్యాన్ని శాస్త్రిగారిద్వారా తెలిసికోవాలనుకున్నాడు. కాయలు దించటమైంది.

'గోపకి ఒక సీళ్ళకొబ్బరి చెక్కియ్యవోయ్!'

'ఒకటేటి బాబూ! మూడు — మీ ముగ్గురికీ మూడు' అని చకచక మూడు కాయలు చెక్కి అక్కడ పెట్టాడు.

'నీ వంతుకి ఆరుకాయలు తీసికోవోయ్! మూడు ముదురుకాయలు చెక్కి ఇవాళ ఆదివారంగా, త్రినాథవ్రతం చెయ్యి — తక్కిన సీళ్ళకాయల్ని మీరు ముగ్గురూ తీసికొండి.'

త్రినాథుల పేరు చెప్పగానే మల్లయ్య రెండుచేతులూ ఎత్తి దండం పెట్టాడు. మళ్ళీ తానడగాలనుకున్న చేతిలోని గీతలు గుర్తుకు వచ్చాయి.

'బాబూ! సిన్న మనివి.'

'అడుగు మల్లన్నా! అడుగు నా దగ్గర మొహమాటం దేనికి?'

'సిన్నబాబు సెయ్యిసూసి సెప్పినారే! నా సేతిలోని గీతలుసూసి జరగబోయేది సెప్పండి.'

'ఓ! అదా?...ఇలా వచ్చికూర్చో!'

మల్లయ్య కూర్చున్నాడు. రెండు చేతుల్నీ పరీక్షించి చూశారు. ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ భార్యవైపు దీనంగా చూశారు. అంత బలమైన మనిషి మల్లయ్యకు కంపన పుట్టింది. నుదుటిమీద చెమటబిందువు లప్పటికప్పుడే పుట్టుకొచ్చాయి

'నామీద నీకు నమ్మకముందా మల్లయ్యా?'

'సర్వం తెలిసినోళ్ళు తమరు సెప్పింది అచ్చరాలా జరుగుతాది— నా నౌకిరీ వూడిపోవల్సింది గదటండీ! పదిపేజీల దరకాస్తు రాసిచ్చింది తమరే కదటండీ! నాకు మూడుపూట్లూ జరిగిపోతున్నా, నరసమ్మకూ నాకూ రెండ్రోజుల కొకతూర్నైనా పిలిసి ఏదో పెసాదం పెడతం(డ్రు గదటండీ! ఇదంతా తమరి మంచి గాదటండీ?'

దీర్ఘంగా శ్వాస విడిచారు శాస్త్రిగారు.

'ఇలాంటి విషయాలు అందరకూ తెలియటం మంచిదిగాదు — నేనూ మా ఆవిడకు చెప్పను. నువ్వుకూడ ఇంట్లో చెప్పకూడదు...సరేనా?' అన్నారు నెమ్మదిగా.

'సరే బాబూ! దేవుడుసాక్షి'

'అలా ప్రక్కగదిలోనికి రా!' అని మల్లయ్యను తీసుకువెళ్ళారు. ఏ దుర్వార్త చెపుతారో అని మల్లయ్య వేయిదేవుళ్ళకు మ్రొక్కుతున్నాడు. మల్లయ్య భుజంమీద చేయివేశారు శాస్త్రిగారు. చెప్పదలచిందేదో దాచకుండా చెప్పండి బాబూ, అన్నట్టు దీనంగా ముఖం పెట్టాడు.

'మల్లయ్యా! ఎలా చెప్పాలో అర్థం కావటంలేదు. కాని చెప్పాలి. ఏం చేస్తాం? విధి లిఖితము—ఎవరేం చేస్తారు? చిలకా గోరింకల్లా వున్నారు మీరు. సంవత్సరం తిరక్కుండానే నరసమ్మ చనిపోతుందనే భయం నీ చేతిలోని రేఖలు చూడగానే కలిగింది మల్లయ్యా!'

మల్లయ్య అదిరిపోయాడు. చిన్నకుర్రాడిలా ఏడుపుముఖం పెట్టాడు.

'నా చేతిలో చేయిపెట్టి నాకు బాస చెయ్యాలి.'

మల్లయ్య శాస్త్రిగారి చేతిలో చేయి వేశాడు.

'ఎన్నాళ్ళున్నా ఎవరికైనా చావు తప్పదు మల్లయ్యా! ఆ రోజుమాత్రం ఎవ్వరూ తప్పించుకోలేరు. రాజులు సామాన్యులు పేదవారు అందరూ ఆఖరుకు మట్టిలో కలిసిపోవలసిన వాళ్ళే.'

మల్లయ్య వింటున్నాడు.

'కాకిలాగ చిరకాలం బ్రతికేకన్న ఒక్క సంవత్సరంపాటు చాలు స్వర్గలోకంలాంటి బ్రతుకు—తర్వాత చచ్చినా పరవాలేదు ... అయినా ఈ రేఖలు చూడు మల్లయ్యా! తల్లి గర్భవతి అయితే తల్లి ప్రమాదం నుంచి తప్పుకుంటుందని చెపుతున్నాయి. అయితే అయింది. లేకపోతే లేదు. కాని చనిపోయే ఈ స్వల్పకాలంలో నరసమ్మను అత్యంత ప్రేమతో చూడు. తర్వాత మీ ఇద్దరి అదృష్టమూను.'

మల్లయ్యచేతిలో బాబు ఆడుకుంటున్న దృశ్యం కనుపించింది. తల్లినయ్యాననే మాడు అన్న హుందాతోను సహజ గర్వంతోనూ నరసమ్మ కనుపించింది. తన ఇంటిని ఆనందోత్సాహంతో ముంచెత్తే బాబును తలంచుకున్న కొద్దీ మల్లయ్య శరీరం గగుర్పొడిచింది.

'అలాగే బాబూ!' అని శాస్త్రిగారి చేతిని గట్టిగా పట్టుకున్నాడు మల్లయ్య.

'నీ శరీరపు ప్రతి అణువులోనూ ప్రేమ ప్రజ్వరిల్లుతోంది మల్లయ్యా! ... చూడు — ఆ ఎదురుగావున్న వెంకటేశ్వరునికి దండంపెట్టు' అన్నారు.



ఇద్దరూ భక్తి పారవశ్యంతో వందనం చేశారు.

ఎక్కడో గుడిగంటలు మ్రోగినట్టుయుంది.

విజయం తథ్యమన్న అచంచల ధైర్యంతో వచ్చిన కొబ్బరి బోండాలను భుజాన వేసుకుని మల్లయ్య మేడదిగి క్రిందికి పోతున్నాడు. మేడమీదినుంచి శాస్త్రిగారు కామేశ్వరమ్మ చూస్తున్నారు.

వెళుతూనే నరసమ్మను పిలిచాడు ఆప్యాయంగా మల్లయ్య. లోన రగులుతున్న కోపంతో మల్లయ్యవైపు చుర చుర చూసుకుంటూ వచ్చింది. మల్లయ్య వెన్నెల లాంటి నవ్వు నవ్వి దగ్గరకు పిలిచాడు. ఇటు నటు చూసి నరసమ్మ దగ్గరకు వెళ్లింది.

'నీళ్లకొబ్బరి బోండాలు పంతులుగో ఇచ్చినాడు' అంటూ కత్తితో పైని చెక్కి త్రాగమంటూ ఇచ్చాడు.

'ముందు నువ్వు తాగు'

'అలాగే! నువ్వుకూడ తాగు'

'మనిద్దరికే?...సీతమ్మకో?' అంది నరసమ్మ.

'మనిద్దరిమధ్యదెందుకు? మనిద్దరం తాగాక దానికో కాయ తీసికెళ్లు'

మల్లయ్య నరసమ్మ ఒకరికొకరు ఓర చూపులు చూసుకుంటూ కాయల్లోని నీళ్లను త్రాగుతున్నారు. కొద్దిగా కానిచ్చి మల్లయ్య తన కాయను నరసమ్మకిచ్చి భార్య దగ్గరున్న కాయను తాను తీసికుని 'ఎంగిలైనసిన్నీళ్ళు— తాగొద్దు మావా!' అంటున్నా వినిపించుకోకుండా గడ గడ త్రాగాడు. మేడమీద బట్టలు ఆరవేసుకుంటున్న కామేశ్వరమ్మను చూసి నరసమ్మ దభీమని లోనకు జారుకుంది.

మల్లయ్య మిగిలిన నీళ్లకాయనుకోసి సీతమ్మను తీసికోమన్నాడు. మిగిలిన ముదురుకాయల్ని చెక్కి ఇంట్లో పెట్టాడు.

'సాయంత్రం త్రినాథ స్వాములవారి వ్రతం సేద్దాం — రామునాయుడు కొడుకుని పుస్తకం చదవటానికి పిలుద్దాం' అన్నాడు.

నరసమ్మకు అంతు చిక్కటము లేదు, భర్తలో కలిగిన ఈ హఠాత్పరిణామానికి గల కారణమేమిటా అని. అంతా భగవంతుని దయని లోన సంతోషిస్తోంది.

చేతిలోని గీతలు

గొడ్లచావిడిలో సీతమ్మ పని చేసుకుంటోంది.

లోన మల్లయ్యా నరసమ్మ వున్నారు. దగ్గరసా పిలిచి నరసమ్మను ముద్దుపెట్టుకుంటూ చేతిలోని గీతల్ని చూశాడు. శాస్త్రులుగారు చెప్పిన గీతలన్నీ వున్నాయి. తప్పక నరసమ్మ గర్భవతి ఔతుంది. దాని ప్రాణానికే అపాయమూ వుండదని నరసమ్మను మరోసారి ముద్దుపెట్టుకున్నాడు. నరసమ్మ సిగ్గుతో ముడుచుకుపోయింది.

సాయంత్రం త్వరగా వ్రతం కానిచ్చారు. భోజనంచేసి అలా పట్టణంలోనికి సర్కస్ చూట్టానికి బయలుదేరారు.

'సీతమ్మో!' అంది నరసమ్మ.

'ఎవురో ఒకరు ఇంటికాడుండాలి నరసమ్మా! లేకపోతే ఎపుడైనా కన్నమెయ్యగల్డు' అని తప్పించుకుని నరసమ్మతో బయలుదేరి వెళ్లాడు...

రోజులు త్వరితగతిని జారిపోతున్నాయి. వసంతకాలం వచ్చింది. చెట్లన్నీ పచ్చగా కనులపండువుగా కనుపిస్తున్నాయి. కోయిలమ్మలు కమ్మని పాటలు వినిపిస్తున్నాయి. శాస్త్రిగారు దీవెనలు కురిపిస్తున్నారు. కామేశ్వరమ్మ ఫలహారం పచ్చళ్లు ఆవకాయ పసందైన కూరలు చవి చూపిస్తున్నారు నరసమ్మ తాను తల్లిని కాబోతున్నాననే సహజమైన సిగ్గుతోనూ అదో రకమైన అమాయకత్వంతోనూ తిరుగుతోంది. మల్లయ్య ఆనందానికంతులేదు. తనలో తానే పాడుకుంటాడు నవ్వుకుంటాడు కోయిలమ్మ పాడగానే బాబే తనను పిలుస్తున్నట్టు ఉలికిపడతాడు.

భార్యనూ తన ప్రతిబింబమైన బాబున్న చోటునూ చూశాడు. సిగ్గులొలికే చిరునవ్వుకు గిల్లులుపడ్డ బుగ్గల్ని తనివితీర చూస్తూ మల్లయ్య "యీ రెండింటిలో ఒకేలు ముట్టుకో" అన్నాడు.

నరసమ్మ ముట్టుకుంది.

"ఛా! ఆడదానివి — ఆడపిల్ల కావాలంటావు — నాకు బాబు కావాలి— యీ యేలు బాబుది" అన్నాడు.

"ఉండు—శాస్త్రుల్ల గోర్నడిగొస్తాను. ఆబాబు సేతిలోని గీర లిట్టాగు సూస్తే సాలు ఏంపిల్లో పిల్లాడో సెప్పేస్తారు" అనుకుంటూ వెళ్లాడు.

"రా! మల్లయ్యా! రా! అట్టా కూర్చో— నరసమ్మకు ఏమైనా తినాలనుంటే చెప్పమను. అమ్మగారు చేసిపెడతారు.'

'యేరుగా సెప్పాలా బాబూ! రోజు అమ్మగోరూ ఏదో ఒక రుసి సూపిస్తానే వుండారు. అదిక్కడికి రాందే అమ్మగోరే కూసుపోదుగదటండీ!'

శాస్త్రిగారు నవ్వుకున్నారు.

మల్లయ్య కుడిచేతినీ ఎడమచేతినీ విప్పాడు. శాస్త్రులగారిదగ్గర పెట్టాడు.

"మగాడో ఆడపిల్లో నా సేతిలోని గీతల్ని సూసి సెప్పండి బాబూ!"

"నాకెట్లా తెలుస్తుంది మల్లయ్యా! నేనేం జ్యోతిష్కుడ్నా ఏం?"

"అట్టాగంటారేం బాబూ! పోయి నేడు అడగ్గానే నాసెయ్యి సూసి సెప్పినారు కదు బాబూ!...... ఒక్కచ్చరం పొల్లుపోకండా జరిగింది గదటండీ!"

శాస్త్రిగారు అదోలా ముఖం పెట్టారు.

"ఓ!—అల్లప్పుడు చెప్పిందా? అదంతా వూరికే సరదాగా చెప్పాను మల్లయ్యా!"

'సరదాకి సెప్పారా?'

"ఆఁ—సరదాకే! నరసమ్మను నువ్వగ్నిసాక్షిగా పెండ్లాడావు కదూ! ఎంతో అన్యోన్యంగా వుండవలసినవాళ్లు రోజురోజూనూ మీ ఇద్దరు విడిపోతున్నట్టు యీ మేడమీదినుంచి చూసి పసికట్టాను. సీతమ్మకు చేరువై నరసమ్మకు దూరమైపోతావని చిన్న సాకు చెప్పాను. దానివల్ల నీ ఇల్లు స్వర్గమైంది. లేకపోతే నువ్వీ పాటికి సీతమ్మ మైకంలో పడి నరసమ్మను ఏలుకునేవాడివి కాదు ఇట్లాంటి విషయాలు ఎన్నోచోట్ల జరుగుతుంటాయి. అందుకని నేను ఏ అంతస్థులోవుండనీ పొరుగువాడిగా నా ధర్మాన్ని నేను నిర్వర్తించాను" అన్నారు.

మల్లయ్య ఆనందానికంతులేదు

దీపావళి జ్యోతుల్లా కండ్లు మెరిశాయి!

తనకు చక్కనిమార్గం చూపిన శాస్త్రిగారి కాళ్లమీద సాష్టాంగపడాడు.

"సుపుత్ర ప్రాప్తిరస్తు" అని శాస్త్రిగారు, అప్పుడే వచ్చిన కామేశ్వరమ్మగారు మనసులో మల్లయ్యను నరసమ్మను దీవించారు. ●



'మూగనోము'లో నాగేశ్వరరావు, విజయనిర్మల.

చిత్రసమీక్ష:

మూగనోము

కథలో బలమున్నా లేకపోయినా నటీనటులు, సాంకేతిక నిపుణులు తలుచుకుంటే చిత్రాన్ని తప్పక విజయవంతం చెయ్యగలరని ఏ. వి. యమ్. ప్రొడక్షన్స్ వారి 'మూగనోము' చిత్రం నిరూపిస్తుంది.

నట చక్రవర్తి నాగేశ్వరరావు లేకపోతే 'మూగనోము' మూగనోయి వుండేది. హృదయాన్ని కదిలించగల సన్నివేశాలకి నాగేశ్వరరావు జీవం పోస్తారు. ఆయన అలాంటి సన్నివేశాల్లో నటిస్తున్నట్లు వుండదు. ప్రేక్షకుల్ని తనవారుగా చేసుకుని, పాత్ర తనదిగా భావింపజేసే అసమాన ప్రజ్ఞ ఆయనలో వున్నది. మూగనోములో 'వేణు' పాత్ర కూడా ఆయన నటజీవితంలో ఒక మైలురాయిగా అలరారుతుంది. గౌరిమీద ప్రేమను చంపుకోలేక త్రాగుడుకు అలవడినప్పుడు నాగేశ్వరరావు నటన అపూర్వమైనది. గౌరి తటస్థపడిన రెండు సన్నివేశాలకీ ఆయన నిండుప్రాణం పోశారు. ఇవే కథనానికి ఆయువుపట్టులైనాయి.

వేణు జమిందారు కొడుకు పేదరైతు కూతురు గౌరిని ప్రేమిస్తాడు. ఆమెని రహస్యంగా పెళ్లి చేసుకుంటాడు. బిజినెస్ వ్యవహారాలు చూడ్డానికి అతను సింగపూర్ వెళ్తాడు. కథకి కావలసినంత బలం చేకూరగానే తిరిగివస్తాడు! పరువూ ప్రతిష్ఠని పట్టుకు ప్రేలాడే జమిందారు గౌరిని వూరినించి పంపివేయడంతో, ఆమెమీద నిందలతో కథ మలుపు తిరుగుతుంది. ఆమె, మామగారికి వాగ్దానం చేస్తుంది. భర్త ఎవరో ప్రజలకు తెలియకుండా మూగనోము పడుతుంది. భర్త [illegible] స్థితికి కారణం చెప్పదు. మామగారే తన తప్పును తను తెలుసుకున్నప్పుడు కథ సుఖాంతంగా ముగుస్తుంది.

ఇందులో గౌరిగా జమునపాత్ర విశిష్టమైనది. అంతటి బరువైన పాత్రని ఆమె సహజ చాతుర్యంతో అవలీలగా నటించి జనాన్ని రంజింపజేయగల్గింది. జమిందారుగా యస్వీ రంగారావు నటన పాత్రతో చిత్రంగా ప్రకాశించింది. పేదరైతుగా నాగయ్య ప్రశంసనీయంగా నటించారు. పద్మనాభం, గీతాంజలి హాస్యంలో కొత్తదనం చూపించడంతో పాటు నేటి పట్నవాసిక వాతావరణంలోని కృత్రిమత్వాన్ని వేలెత్తిచూపడం జరిగింది. నూతన బాలతార బ్రహ్మాజీ నటన అందరి మనసును కదిలించేంత ముద్దుగావుంది.

డి. వి. నరసరాజు మాటలు భావగాంభీర్యంగాను, ప్రాంతీయతను ప్రస్ఫుటం చేసేవిగాను వున్నాయి. ఆర్. గోవర్ధనం సంగీతంలో 'ఈవేళ నాలో' దాశరథి పాట, ఆత్రేయ 'ఊరుమారినా...' ఉదాత్తభావముఉత్తమంగా భాసించాయి. 'సింహము — కుందేలు' రంగుల్లో కొసరాజు పిల్లల నృత్య నాటిక, విజయలలిత నృత్యము ప్రత్యేక ఆకర్షణగావుండగల ఈచిత్రానికి యోగానంద్ దర్శకుడు. నిర్మాతలు యస్ మురుగన్, కుమరన్, శరవణన్. —సితరాజు ●

సినిమా డైరీ

● చంద్రయు సూర్యనారాయణ నిర్వహణలో జె. ఎం. కృష్ణంరాజు, డి సి సుబ్రహ్మణ్యం నిర్మించదలచిన జానపద చిత్రానికి దాసం గోపాలకృష్ణ రచన చేస్తున్నారు. వీరు నిర్మించిన సంస్థకు విజయరాణి కంబైన్స్ అని పేరు పెట్టారు.

● దిగ్విజయ చిత్రానికి, భాస్కర్‌మూవీస్ చిత్రానికి హరిని ఎడిటరుగా నియమించారు.

● తారకరామా పిక్చర్స్ ఏర్పాటులో అవుట్‌డోర్ షూటింగు జరిపి మద్రాసు వాహిని, ఎ. వి. ఎం లో ఇన్‌డోర్ పన్నును పూర్తి చేసారు. పుండరీకాక్షయ్య నిర్మిస్తున్న యీ చిత్రంలో ఎన్. టి. ఆర్. ద్విపాత్రాభినయం చేస్తున్నారు. బి. ఎ. సుబ్బారావు డైరెక్టుచేసే యీ చిత్రం ఆంధ్రాలో రాయల్ ఫిలింస్ ద్వారా విడుదలౌతుంది.

● ఎ. వి. ఎం. నిర్మించనున్న మరో తెలుగుచిత్రంలో నటించడానికి నాగేశ్వరరావుఅంగీకరించారు.

● సారథి స్టుడియోస్ నిర్మించిన "ఆత్మీయులు" సాంఘిక చిత్రం నవయుగా ద్వారా ఆంధ్రాలో విడుదలౌతుంది. నాగేశ్వరరావు ముఖ్యపాత్రను ధరించిన యీ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకుడు. డి మధుసూదనరావు నిర్మాత.

● సి. నా. రె. వ్రాసిన "చల్లని గాలిలో" పాటను తాతినేని రామారావు, నాగేశ్వరరావు, వాణిశ్రీలపై "భలేరంగడు" చిత్రానికిగాను సారథిలో చిత్రీకరించారు. ఈ పాటను ఘంటసాల, సుశీల పాడారు.

సినిమా

[illegible] పాటలు - ముగించి వెళ్ళబోతుంటే, చలపతిరావు 'రండి, తిరుమల ప్రొడక్షన్స్ ఆఫీసుదాకా వెళ్ళొద్దాం' అని అంబాసిడర్‌ను స్టార్టు చేసాడు. పది నిమిషాల్లో ఆఫీసును చేరుకున్నాము. నేను వెళ్ళిన టైంకు దర్శకుడు రామచంద్ర రావు, నిర్మాత వి. ఎస్. సత్యనారాయణ స్క్రిప్టు తిరగేస్తున్నారు; నన్ను చూచి రండి, రండి అని ఆహ్వానించారు; 'ఏమిటిలా వచ్చారే' అని యిద్దరూ ఏకకంఠంతో అడిగారు. మీరు స్ట్రెయిట్ పిక్చర్ తీస్తున్నట్టు చలపతిరావు చెప్పగా, వివరాలను తెల్సుకుందామని వచ్చానన్నాను.

'మిడ్‌నైట్ సన్' అనేది మలయాళ చిత్రాన్ని తెలుగులో నిర్మించే హక్కులను కొన్నాము; గంపిసెట్టి అనేది కొత్త రచయితచే సంభాషణలను వ్రాయించాము; ముఖ్యపాత్రలను వాణిశ్రీ, కృష్ణ, రాజబాబు పోషించే యీ చిత్రానికి చలపతిరావు సంగీతాన్ని వినిపించడానికి అంగీకరించారు. వి. రామచంద్రరావు డైరెక్టుచేసే యీ చిత్రానికి వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రాహకుడు; షూటింగు మార్చి మధ్యలో ప్రారంభమవుతుంది' అని నిర్మాత సత్యనారాయణ వెల్లడించాడు థాంక్యూ, నేను వచ్చినపని అయిపోయిందిగ, యిక వెళ్ళొస్తాను అని తిరుమూర్తినగర్‌నుంచి చలపతి రావు కారులో వాళ్ళింటికి వచ్చాను.


*   *   *

'ఏమండీ, చలపతిరావుగారూ? మీ రస లేదయినా చిత్రానికి సంగీత సారధ్యం నిర్వహిస్తున్నారా, లేదా అనేది సందేహం చాలా మందికి యేర్పడివుంది. వాళ్ళకు మీరిచ్చే సమాధానం?' అని ప్రశ్నించాను. ఆయన గట్టిగా నవ్వి నెలకొక చిత్రానికి సంగీత దర్శకత్వం నిర్వహిస్తున్నానని ఇలా చెప్పాడు:

ఫిబ్రవరి—దిగ్విజయా ప్రొడక్షన్స్
మార్చి—తిరుమల ప్రొడక్షన్స్
ఏప్రిల్—టైగర్ ప్రొడక్షన్స్
మే—రవీంద్రా ఆర్టు పిక్చర్స్
జూన్—కళా జ్యోతి ఈ చిత్రాలన్నింటికి చలపతిరావు సంగీత నిర్దేశకుడిగ నియమింపబడ్డారు.

*   *   *

ప్రసాద్‌నుండి వాహినికివచ్చాను; వాహినిలో ఏ. ఎం. ప్రొడక్షన్స్‌వారి షూటింగు మాత్రమే ఆరోజు జరుగుతూ వుండింది;



సత్తెకాలపు సత్తెయ్యలో రాజశ్రీ.

ఆరోజు షూట్‌కాబడ్డ సన్నివేశాన్ని మీముందు వుంచుతున్నాను.

కె. ఆర్. విజయ, శోభన్‌లు ప్రేయసీ ప్రియులు. పరిస్థితుల ప్రాబల్యంవల్ల విజయ ప్రభాకరరెడ్డి ఎస్టేటులో టైపిస్టుగ పనిచేస్తుంటుంది. ప్రభాకర రెడ్డి మొదటిభార్య ఒక బిడ్డను ప్రసవించి పరమపదించింది; ఆపాప మరెవ్వరో కాదు—'పాపకోసం' ఫేం బేబిరాణియే. ఆపాపకు కె. ఆర్. విజయఅంటే ప్రాణం. ఒకరోజు ఆఫీసుకు వచ్చి తన నాన్న భుజం మీద ఒకచెయ్యి, విజయ భుజం మీద మరొకచెయ్యి వేస్తుంది—అదే సమయానికి శోభన్‌బాబు అక్కడికి వస్తాడు. ప్రభాకర రెడ్డికి, విజయకు అక్రమ సంబంధం వుందేమోనని అపోహ పడ్తాడు. కోపంగా విజయను కొట్టబోతాడు; కానీ యింటి గడపకు ఢీకొని క్రింద పడ్తాడు. విజయ, రాణి, ప్రభాకరరెడ్డి వాళ్ళకార్లో వెళ్ళి



'జగత్ కిలాడీలు'లో బాలకృష్ణ, బి. వి. రాధ.



'గండికోట రహస్యం'లో
రామారావు, జయలలిత.

పోతారు. ఈసన్నివేశం ఎ. ఎం. ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న మొదటిచిత్రంలో మీరు చూడగలరు. ఆదుర్తి నరసింహమూర్తి దర్శకత్వం నెరపుతున్న మొదటి చిత్రంకూడ యిదే. ఆనందమోహన్ నిర్మిస్తున్న యీ చిత్రంలోని ముఖ్యపాత్రలను శోభన్, కృష్ణ, ప్రభాకరరెడ్డి, విజయ, రాజశ్రీ, ధూళిపాళ, రాజబాబు, బాలకృష్ణ పోషిస్తున్నారు

*　　*　　*

ప్రముఖ హాస్యనటుడు పద్మనాభం ప్రతి సంవత్సరం యేదో కొత్తదనాన్ని చూపెట్టడానికి ప్రయత్నించి సఫలీకృతుడౌతాడు; ఇంతవరకు తెలుగు చిత్రాలను నిర్మిస్తున్న పద్మనాభం 1969 లో తమిళచిత్ర నిర్మాణానికి వుపక్రమించాడు. తెలుగులో విశేష ప్రజాదరణ పొందిన 'దేవత'ను తమిళంలో నిర్మించడానికి పూనుకున్నాడు. సావిత్రి దర్శకత్వంలో తయారయే యీ సాంఘికంలో పద్మనాభం ధరించిన పాత్రను నాగేష్, సావిత్రి, రామారావులు నిర్వహించిన భూమికలను కె. ఆర్. విజయ, జెమినీ గణేష్ ధరిస్తారట. తమిళ చిత్రంకు కూడ కోదండపాణే సంగీతాన్ని సమర్పిస్తారట.

*　　*　　*

ధూళిపాళకు యిద్దరు భార్యలు; మొదటి భార్య హేమలత కుమారుడే నందమూరి తారక రాముడు; నీతి, నిజాయితీ పెన్నిధిగా గొన్నవాడు; రెండవ భార్య ఛాయాదేవికి పుట్టినవాడే రామకృష్ణ. అంటే రామారావు, రామకృష్ణలు ఒక తండ్రి బిడ్డలన్న మాట; ముక్కామల, సత్యనారాయణ, త్యాగరాజులు కుట్రపన్ని రామకృష్ణను చంపేస్తారు; ఆ నేరాన్ని హేమలత, రామారావులపై మోపి అన్నెం పున్నెం యెరుగని ఆ అమాయకుల్ని న్యాయస్థానానికి రప్పిస్తారు; న్యాయాధిపతి ధూళిపాళ తన ధర్మపత్ని హేమలతను అనరాని మాటలతో అవమాన పరుస్తాడు; ఎన్. టి. ఆర్. ఒళ్లు కంపించిపోయింది; కోపం కట్టలు తెంచుకుని ప్రవహించ సాగింది; ప్రళయ రుద్రుడిలా సాక్షాత్కరించిన రామారావు సింహగర్జన చేసాడు; ఆ అరుపులకు సభ తల్లడిల్లిపోయింది; 'కట్' అన్నాడు విఠలాచార్య; ఈ వుత్కంఠను కల్గించే సన్నివేశం యెందులోదని అడగరేం? 'చిక్కడు — దొరకడు' చిత్రాన్ని మీకు చూపించిన లక్ష్మీనారాయణ కంబైన్స్ ప్రస్తుతం నిర్మిస్తున్న 'కదలడు—వదలడు' చిత్రంలో పై సన్నివేశాన్ని మీరు చూడగలరు; దుష్టత్రయం రామకృష్ణను చంపడానికి గల కారణమేమిటి? ఎన్. టి. ఆర్., హేమలతలపై మోపబడ్డ అభియోగం యేమయింది? ఎన్. టి. రామారావు తన తనయుడేనని ధూళిపాళ తెల్పుకుంటాడా? అనేడి ప్రశ్నలకు సమాధానం 'కదలడు — వదలడు' చెప్పాల్సిందే! వీటూరి రచన. టి. వి. రాజా సంగీతం; చక్కటి సెంటిమెంటుగల చిక్కటి కథను విఠలాచార్య తన చాకచక్యంతో ముక్కోటి ఆంధ్రులకు నచ్చేరీతిలో డైరెక్టు చేస్తున్నారు; రామస్వామి నిర్మిస్తున్న ఈ చిత్రంలో జయలలితకథానాయికగా నటిస్తూంది.

వాహినిలోని మరో ఫ్లోర్ లో దిగ్విజయ వారి 'అమ్మాయిలు — జాగ్రత్త' షూటింగు జరుగుతున్నట్టు తెలిసి సెట్లోకి వెళ్లాను; అది ఒక రంగస్థలం; అందులో అప్సరలాంటి అందాల యువతి తన అవయవ సోయగాన్ని నృత్య కళాభినయం ద్వారా ప్రస్ఫుట పరుస్తూంది; ఆమె 'మంచి కుటుంబం' చిత్రంలో నాగేశ్వరరావు కుమార్తెగా నటించిన



'చక్కటి చుక్క—టక్కరి దొంగ'లో విజయలలిత, విజయనిర్మల.

విజయశ్రీ. నృత్యంతోపాటు ఆమె పాడినపాట:

చిన్నదాని చూచి,
కనుసైగ చేసి
మనసంతా దోచి
మాయచేసె రెవరో—ఎవరో' — యీ పాటను దాశరథి వ్రాయగా, ఎస్ జానకి కమ్మగా ఆలాపించింది; తాతినేని చలపతిరావు సుమధుర సంగీతాన్ని విన్పించాడు. విజయనిర్మల, హరనాథ్ నాయక, నాయకులుగ నటిస్తున్న యీ చిత్రాన్ని జయశేఖర్ రత్నంలు నిర్మిస్తున్నారు. శోభనాద్రిరావు దర్శకత్వంలో తయారౌతున్న యీ చిత్రంయొక్క ఛాయాగ్రహణాన్ని ఎం. కె రాజు, ఆర్టును చలం, సంగీతాన్ని చలపతిరావు నిర్వహిస్తున్నారు.

* * *

ప్రముఖ నిర్దేశకుడు కె వి. రెడ్డి వద్ద శుశ్రూషచేసిన బాబూరావు, కళాదర్శకుడు ప్రభాకరరావు కలసి స్థాపించిన సంస్థయే విజేతా సంస్థ; రెండున్నర సంవత్సరాలక్రితం చిత్రనిర్మాణానికి ఉపక్రమించిన యీ సంస్థ అనుకోని అవాంతరాలకు గురికావడంవల్ల, షూటింగు కుంటుపడింది; కార్యదీక్షగల యీ యువకులు తమ కష్టనష్టాలను విశ్వశాంతి విశ్వేశ్వరరావుతో చెప్పుకోడం, ఆయన సహకార బలంతో షూటింగు మరలా ప్రారంభింపబడడం, పరిశ్రమలో నీళ్ళకుగల

సినివహా

మంచి, మర్యాదలను నిరూపిస్తుంది; వీరి షూటింగు శారదా స్టుడియోలో జరుగుతున్నట్టు విని వాహినినుండి, అక్కడికి వెళ్ళాను; నేను చూచిన షూటింగు వివరాలను మీకూ తెల్పుతున్నాను.

కాంచన, కృష్ణ భార్యా భర్తలు; వాళ్ళకు ఒక్కగానొక్క కుమార్తె పుట్టింది; ఆ పాప మీ అభిమాన బాలతార అయిన రోజా రమణియే; భార్యా భర్తల మధ్య యేర్పడ్డ తగాదా కారణంగా కృష్ణ తన కూతురు రోజాను తీసుకుని కాంచనకు చెప్పకుండా వెళ్ళిపోతాడు; కాంచన మనస్సు పరిపరి విధాలా ఆలోచించసాగింది; కారణం తెలియక సతమతమౌతూంది. తన ముద్దుల పాపను చూడాలని తహతహ లాడిపోతూంది; నిరాశ ఆవరించిన ఆమెకు ఒకరోజు ఉదయము రేడియోలో ప్రసారమయిన ఒకపాట కొస్త మనశ్శాంతిని కలిగించింది. ఆ పాటను రోజా తరచూ పాడుతూ వుండేది; అదేపాట రేడియోలో వచ్చేసరికి కాంచనకు నవవసంతం వచ్చినట్టయింది. ఆ పాట హైద్రాబాదు స్టేషన్నుండి ప్రసారం కాబడింది; ఆరోజు సాయంత్రం నాగయ్యను తోడు తీసికొని, హైద్రాబాదు చేరుకుంది. కృష్ణ ఆ వూర్లోనే వున్నట్టు తెలిసింది; కాంచన కృష్ణ వుంటున్న యింటికి వెళ్ళింది; లోపలకి పోగానే రోజారమణి

మీకు తెలుసా?

ప్రముఖ హిందీనటి మధుబాల గుండెజబ్బుతో చనిపోయింది. ఈమె ప్రముఖ నేపధ్యగాయకుడు, నటుడు కిశోర్‌కుమార్ భార్య.

ప్రముఖ నటి, స్టుడియో అధినేత కృష్ణవేణి 'కీలుగుర్రం' చిత్రాన్ని ఈస్టుమన్ కలర్‌లో నిర్మిస్తుందట

క్యారెక్టర్ నటి షావుకారు జానకికి మల్లెపూలన్నా, రోజా పుష్పమన్నా యిష్టమట.

అక్కినేని నాగేశ్వరరావు అమెరికా వెళ్ళినప్పుడు, ఆయన గౌరవార్థం యివ్వబడ్డ విందుల్లో మజ్జిగమాత్రమే త్రాగేవారట.


ఫోటో కన్పడింది. ఆనందాతిశయంలో 'పాపా' అని గట్టిగా అరిచింది. 'కట్' అన్నాడు దర్శకుడు బాబూరావు; కాంచన తన కుమార్తెను చూచిందా? రోజాను చూడడానికి కృష్ణ అనుమతించాడా? అనేది ప్రశ్నలకు విజేతా పిక్చర్స్ విడుదలే సమాధానం యివ్వాలి. జగ్గయ్య, కృష్ణ అన్నదమ్ములుగా నటిస్తున్న ఈ చిత్రానికి పినిసెట్టి సంభాషణలను, ఘంటసాల సంగీతాన్ని, ప్రభాకర్ కళను, బుల్‌బుల్లే కెమెరాను, భద్రయ్య మేకప్‌ను నిర్వహిస్తున్నారు; ఆంధ్రాలో జోతిపిక్చర్స్ ద్వారా విడుదలకానున్న యీ చిత్రంలో జగ్గయ్య, కృష్ణ, కాంచన, రాజనాల, నాగయ్య, రాజబాబు, అల్లు రామలింగయ్య, బాలకృష్ణ, రోజారమణి మరియు హరనాథ్ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

* * *

శారదాలో పని ముగించుకుని, ఎ. వి. ఎం. కు రాబోతుంటే, మేకప్ భద్రయ్య 'కాస్త ఆగండి, నేనూ వస్తాను' అనడంతో అక్కడే కుర్చీల్లో కూర్చున్నాం; 'పిక్చరు తీస్తున్నారట' అన్నాను; 'మీకెలా తెలిసింది?' అన్నాడు, 'దానికేంగానీ మీ చిత్ర వివరాలను మా పాఠకులకు తెల్పగలరా?' అని ప్రశ్నించాను. 'అంతకంటేనా', అని



'సప్తస్వరాలు'లో కాంతారావు, రాజశ్రీ.



తప్పక
చూడండి!
నటప్రపూర్ణ కాంతారావు సమర్పించు
హేమాఫిలిమ్స్ వారి
సప్తస్వరాలు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య సంగీతం: టి.వి.రాజు
ఆంధ్ర: జోతీపిక్చర్స్
నైజాం: బాలాజీపిక్చర్స్
సీడెడ్: జయలక్ష్మిపిక్చర్స్
మైసూర్: K.C.N. మూవీస్
JOTHEE

సినిమా

నాతో చెప్పిన తం శాలను మీకు తెలియచేస్తున్నాను.

భద్రయ్య, వరప్రసాదరావులు కలిసి ఒక పౌరాణిక చిత్రాన్ని నిర్మించడానికి పూనుకున్నారు. భద్రయ్య తన అభిప్రాయాన్ని నిర్మాత విశ్వేశ్వరరావుతో వెలడించాడు.

'నేనేం చెయ్యాలి?' అని విశ్వేశ్వరరావు అడిగారట; 'మీ సహాయ, సహకారాలుంటేనే గాని నా యత్నం ఫలప్రదంకాదు' అని భద్రయ్య అన్నాడట; 'నీలాంటి టెక్నిషియన్‌కు సహాయం చెయ్యడం నా ధర్మం' అని భద్రయ్యను ప్రోత్సహించాడట.

'ఆయన నాకు మార్గదర్శకుడు. నా జీవితానికి వెలుగుబాటను యేర్పరచనున్న విశ్వేశ్వరరావును జీవితాంతం మరువలేను' అన్నాడు

'మీ పిక్చర్‌లో నటించనున్న నటీ నటులెవరు? దర్శకుడెవరు?' అని ప్రశ్నించాను. శోభన్‌బాబు నాయకుడు. మొట్టమొదటి సారిగా ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. దేవిక, వాణిశ్రీ నాయికలు. ఇతర ముఖ్యపాత్రలను ప్రభాకరరెడ్డి, రాజబాబు, హేమలత, శ్రీరంజని ధరిస్తారు; మహారథి సంభాషణలను వ్రాస్తున్నాడు. సంగీతాన్ని కోదండపాణి, కెమరాను సత్యనారాయణ నిర్వహిస్తారు. దర్శకత్వాన్ని మాణిక్యాలరావుకు అప్పగించాను అన్నాడు.

* * *

మా సంభాషణ పూర్తయ్యేసరికి కారు వచ్చి ఆగింది. సరే వెళ్దాం రండి అని ఎ. వి. ఎం. కు దారితీసాడు భద్రయ్య. ఇద్దరం 'మదర్ యిండియా' సెట్లోకి వెళ్ళాము. దర్శకుడు తాపీ చాణక్య, నటుడు కృష్ణంరాజుతో 'షాటు'ను గూర్చి వివరించడాన్ని గుర్తించి వాళ్ళను డిస్టర్బ్ చెయ్యడం యిష్టంలేక అల్లంత దూరంలో వున్న శోభన్‌దగ్గరికి వెళ్ళాను; దీర్ఘాలోచన పరుడై వున్న శోభన్‌బాబు నన్ను చూడగానే యీ లోకంలోకి వచ్చాడు. 'కమాన్ శ్రీనివాస్, బహుకాల దర్శనం అన్నాడు: ఏమిటండీ విశేషాలు' అన్నాను. 'సెండో చిన్నప్పదేవర్ రెండు చిత్రాలకు బుక్‌చేసాడు. ఏప్రిల్‌నుండి కాల్‌షీట్లు యిచ్చాను' అన్నాడు; అది సరే, మీరుకొత్త యింట్లోకి యెప్పుడు వెళ్ళనున్నారు అని



'కదలడు—వదలడు'లో సత్యనారాయణ, రాజేశ్వరి.



'బొమ్మలు చెప్పిన కథ'లో గీతాంజలి.

ప్రశ్నించాను '1970 లో (సంక్రాంతి) గృహప్రవేశం చెయ్యాలనుకుంటున్నాను' అన్నాడు శోభన్‌తో వెళ్ళొస్తానని చెప్పి జమునదగ్గరికి వెళ్ళి 'నమస్కారమండీ, జమునగారూ, 'మూగనోము'లో, మీ నటన అద్భుతంగా వుంది నేను మూడుసార్లు యేడ్చేసాను' అన్నాను థ్యాంక్యూ అంది; ఆరోజు జమున మదర్ గెటప్‌లో వుండింది. నీలిరంగు చీర, అదే రంగు వెల్వెట్టు జాకెట్టు, నల్లటి వులన్ స్వెటర్ ధరించిన జమునకు అక్కడక్కడ నెరసిన తల వెంట్రుకలు, నెత్తిన పెట్టుకున్న కుంకుమ బొట్టు మాతృత్వాన్ని సహజంగా ప్రసాదించిందా అనిపించింది, ఆరోజు చాణక్య సైలెంట్ అండ్ క్లోజప్‌షాట్లనుమాత్రమే తీయడంవల్ల మీకు షూటింగు వివరాలను తెల్పలేక పోతున్నాను

* * *

వి. వి. ఎం. లో నేను చూచిన మరో చిత్రం యొక్క షూటింగు వివరాన్ని



'అన్నదమ్ములు'లో విజయనిర్మల.

మీకు తెల్పుతున్నాను.

విజయనిర్మలను చలం పెళ్లిచేసుకున్నా దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించలేకపోయాడు. తన యిల్లాలిని యెంత వేడుకున్నా ఆమె ససేమిరా కాదండి. యెవ్వరో ప్రేకంలో వున్న చలం వూరుకుంటాడా! ఏంచేసాడో తెలుసా? తప్ప త్రాగాడు; త్రాగి సానికొంపలోకి అడుగు పెట్టాడు; అక్కడ అతనికి విజయలలిత స్వాగతవాక్యం పల్కింది అతన్ని కవ్వించి తన బానిసను చేసుకోడానికి విశ్వప్రయత్నం చేసింది. తన ఆటపాటలతో అతన్ని అలరించింది. విజయలలిత అందానికి చలం దాసోహమన్నాడు. ఆమె ఆటకు తలూపాడు; ఆమె పాటకు తాళం వేసాడు. విజయలలిత పాడిన పాటను మీరూ తెల్సుకుంటారా? 'ఈ చెలి నీకోసమే' నవి తన సర్వస్వం అతనికి అంకితం చేసింది. ఈ పాటను దాశరథి వ్రాసాడు; సుశీల పాడింది; రాజేశ్వరరావు సంగీతాన్ని సమకూర్చాడు. ఈ పాటను దర్శకుడు సి. ఎస్. రావ్ జాలాజ ఫలింపకుగాని ఏ. వి. ఎం. స్టుడియోలో విజయలలితపై చిత్రీకరించాడు. విజయనిర్మల తనభర్తను



'కదలడు—వదలడు'లో రామారావు, జయలలిత



'శభాష్ సత్యం'లో విజయలలిత, రాజశ్రీ



'మమత'లో కృష్ణకుమారి, హరనాథ్

సినిమా

సంతోషపెట్టిందా ? తనభార్యతో చలం సంసారం సాగించాడా ? అనేడి ప్రశ్నలకు జవాబు రెండుమాసాల తర్వాత మీరే తెల్సుకుంటారు; టి. నరసింహారెడ్డి సమర్పించే యీ చిత్రాన్ని మునెయ్య, పి. కె. రామయ్య, హూస్సేన్లు నిర్మిస్తున్నారు; ఎస్. వి. రంగారావు కథానాయకుడిగా నటించే యీ చిత్రానికి బి. ఎల్. ఎన్. ఆచార్య సంభాషణలను, రాజేశ్వరరావు సంగీతాన్ని, సత్యం కెమెరాను, నిర్వహిస్తున్నారు.

* * *

ఎ. వి. ఎం. నుంచి వీనస్‌కి వెళ్ళి సెట్లోకి నడిచాను. ఆ సెట్టు గిడుతూరి సూర్యం చిత్రానికి సంబంధించినదని తెలిసింది, లోపలికి వెళ్ళాను; నేను వెళ్ళిన సమయానికే పూర్ణా కామరాజు క్లాప్ కొట్టడం జరిగింది; రష్యన్ వైస్‌కాన్సల్ జనరల్ కెమెరాను స్విచ్ ఆన్ చేసారు; విజయలలిత మగరాయుడి వేషంలో కెమెరా ముందు నిలబడింది. 'స్టార్టు' అన్నాడు సూర్యం; సుఖదేవ్ కెమెరాను కదిపాడు. 'కట్—ఓకే' అనడంతో ఆపూట షూటింగు పరిసమాప్త మయింది; ఏమిటండీ సూర్యంగారూ, విజయలలితను మగవాడ్ని చేసారేమిటి? అని ప్రశ్నించాను. 'అది ఒక పెద్ద కథ లెండి; మీకు కాస్త చెప్తాను' అని ప్రారంభించాడు. 'విజయలలిత క్షత్రియ కుల కాంత; మహారాజా కుమార్తె; కానీ మహారాజును కొందరు దుండగులు పదవి నుండి తొలగిస్తారు; విజయలలిత అడవుల్లో పెరుగుతుంది; దొంగలవద్ద పెరిగి పెద్దదవుతుంది; దొంగల రాణి అవుతుంది; ఇప్పటికి యింతే, మిగతాది తర్వాత చెప్తాను' అన్నాడు. ఈ చిత్రానికి 'పంచకళ్యాణి—దొంగలరాణి' అని పేరుపెట్టారు; రెంటాల గోపాలకృష్ణ అనేడి కొత్త రచయితచే సూర్యం సంభాషణలను వ్రాయించాడు; ఈ చిత్రంయొక్క కళాదర్శకత్వాన్ని బి. చలం; సంగీతాన్ని ఎ. ఎ. రాజ్, కూర్పును అంకిరెడ్డి నిర్వహిస్తున్నారు; ముఖ్యపాత్రలను కాంతారావు, త్యాగరాజు, విజయలలిత, మధుమతి, అర్జా జనార్దనరావు,

వసంతకుమార్, నిర్మల, మోతుకూరి సత్యం, అశోక్‌కుమార్, సురేష్ బాబు మరియు ఏడిద నాగేశ్వరరావు తీస్తున్నారు

* * *

అక్కడే రచయిత విశ్వప్రసాద్‌ను కలిసాను; ఏమిటండీ, మీ చిత్రనిర్మాణం యెప్పుడు? అని ప్రశ్నించాను 'ఏప్రిల్‌లో చేద్దా మనుకుంటున్నా, నాకథలు చాలా మంది తీసుకున్నారు,' అని—


'ఫల్గుణాపిక్చర్స్ నిర్మిస్తున్న జగత్కిలాడీలు చిత్రానికి కథ, సంభాషణలను వ్రాసాను, కేశినేని 'బంగారు కుటుంబం' చిత్రానికి కథ వ్రాసాను, 'మాయలాడి' చిత్రానికి కథ, మాటలు వ్రాయడానికి అంగీకరించాను నేను వ్రాసిన 'స్త్రీ'ని రామానాయుడుకు యిచ్చాను' అని ముగించాడు.

* * •

వీనస్‌నుండి విక్రంకు వెళ్ళాను, అక్కడ వికాష్ ప్రొడక్షన్స్‌వారి 'కన్నుల పండుగ' షూటింగు జరుగుతూ వుంది; ఆరోజు దర్శకుడు అనిసెట్టి చిత్రీకరించిన సన్నివేశాన్ని మీరుకూడ తెల్సుకోండి.

కె ఆర్ విజయ శ్రీమంతుల యింట్లోనే పుట్టింది; కాని విధి వక్రించి వారి కుటుంబం చితికిపోయింది. దానికి తోడు కె ఆర్. విజయను గుడ్డిదాన్ని చేసాడు భగవంతుడు. విజయ తన పినతల్లి సూర్యకాంతం పంచన చేరింది; ఆమె చేతుల్లో విజయ అనేక కష్టాలను అనుభవించింది; ఒకనాడు దైవికంగా శోభన్‌బాబుకు విజయ కల్సుకుంటుంది; అతని ఆదరాభిమానాలు లభించాయి; అది ప్రేమగా మారింది ఆ ప్రేమ పండి పరిణయందాకా వచ్చిందా? ఆమెకు తిరిగి చూపు వచ్చిందా? చితికిన ఆమె జీవితం మరలా చిగురించిందా? అనేడి ప్రశ్నలకు 'కన్నులపండుగ' సరయిన సమాధానం చెప్తుంది అనిసెట్టి రచన సాగించిన యీ చిత్రానికి హరిదాస్ ఛాయాగ్రహణాన్ని, ఎం బి శ్రీనివాస్ సంగీతాన్ని మోహన్ ఎడిటింగును నిర్వహించారు ఈ చిత్రంలోని ముఖ్యపాత్రలను విజయ, గీతాంజలి, శోభన్, గుమ్మడి, ప్రభాకరంరెడ్డి, చలం, శ్రీరంజని, నిర్మల, ఉదయలక్ష్మి పోషించారు.

—శ్రీనివాస్



'బొమ్మలు చెప్పిన కథ'లో గీతాంజలి, కృష్ణ.



'బందిపోటు దొంగలు'లో ఒక దృశ్యం.



'మనులోకన్న గూఢచారి'లో చలం, కృష్ణకుమారి

పుస్తకాలు

మయసభ

రచన: శ్రీ సుభా; నవజ్యోతి పబ్లికేషన్స్, 174 పేజీలు, వెల రూ 3—50

మయసభలో మొత్తం తొమ్మిది కథలున్నాయి "బొంబాయి స్త్రీలలో చాలామందికి వ్యభిచారమే ఒక వ్యాపారం" అన్న విషయం చెప్పడానికి యీ కథ రాయబడిందా అనిపిస్తుంది, మయసభ కథ చదివితే. నిజానికిదో పొడుపు కథ. బొంబాయి నాగరిక స్త్రీలను, వారి ఒంపు సొంపులను చూసిన ఓ సాంబమూర్తి గంగవెర్రులెత్తిపోతాడు. రెండు జడ అమ్మాయిని ప్రేమించి, ఆమె పెళ్ళికెప్పుకాదనీ, రాత్రికి వందరేటనీ స్నేహితుడు ద్వారా తెలుసుకుని ఆమెను కలుసుకోడానికి వెళ్తాడు. (!) ఆ ఇంట్లో ఆమె బదులు మరో యువతి కనుపించి, "ఆమె గది ఖాళీ చేసింది— మీరు నా గెస్ట్(!)గా వుండండి" అంటుంది సాంబమూర్తి విసవిసా వచ్చేస్తాడు. అనంతవిశ్వం (బొంబాయి)లో ఇక ఆమె దొరకదు కనుక యీ కథకు ముగింపే లేదు (ట.) 'ప్రేయసి—నీ పేరు రాక్షసి' కథలో తనని వీధిబడి రోజుల నుంచీ అభిమానిస్తూ ఆనక ప్రేమించిన శేషగిరిని శశిరేఖ చీదరించుకుంటూనే వుంటుంది అతనిది ధన గర్వం అనుకుంటుంది అతని సానుభూతి ఆమెలో అగ్నిని రాజేస్తుంటుంది. చివరికి రామారావు అనే వ్యక్తిని పెళ్ళి చేసుకుంది. రామారావూ శేషగిరి స్నేహితులు. అతనికి ఓఆపత్సమయంలో ధన సహాయం చేయబోతే "అతని సానుభూతి మనకొద్దు" అంటుంది శశిరేఖ. ఇంటికి వచ్చిన శేషగిరిని అవమానించి పంపిస్తుంది భర్త అతని సహాయం పొంది తీరుతానని చెప్పి వెళ్ళేసరికి, ఆవేశంతో ఆత్మహత్య చేసుకుంటుంది. నిజానికి యీ కథ చాలా మంచికథ ఇతివృత్తం ఒక నవలకు సరిపడే అర్హతున్నది చిన్న కథలో ముగించడం వల్ల పాత్రలకు సరియైన న్యాయం జరగనట్లనిపిస్తుంది.

మిగిలిన కథల్లోకూడా చాలా భాగం స్త్రీపాత్ర మీద నిలిచిన కథలే. ఒకకథలోని పాత్ర స్వభావం నీడ మరో కథ మీద లీలగా పడుతున్నట్లనిపిస్తుంది

ప్రచురణ కర్తలు ఒక పుస్తకానికి వేసిన ముఖచిత్రం మరో పుస్తకానికి కూడా వేయకుండా వుంటే మంచిది.

— పాలాక్షుడు

ఫలసేకరణ

"ఫలసేకరణ" విశ్వకవి రవీంద్రుని "ఫ్రూట్ గాదరింగ్"కితెలుగు: చలం, విశాలాంధ్రపబ్లిషింగ్ హవుస్, 116 పేజీలు, వెల: రు. 3—00.

మానవుడు పుట్టినది మొదలు దేనినో తెలియని దానికోసం ఆరాటపడతాడు. చివరికి కావలసినది ఏదో తెలియక, ఆరాటంతోనే యీ లోకాన్ని వదులుతాడు. తను ఆరాటపడేది దొరికినా, అదే తనకు కావలసినదని తెలియక దీనిని కాలదన్నుకుంటాడు. ఆవేశపడ్తాడు పశ్చాత్తాపం చెందుతాడు.

ఇదే ఫలసేకరణ.

బాటలున్న చోట నేను త్రోవతప్పుతాను, విశాల జలధిలో, వినీలాకాశంలో దారి చారలుండవు సరైన త్రోవన రాలేదని విజ్ఞులు నన్ను తిట్టి పొమ్మన్నారు సందేహిస్తూ వెనక్కు తిరిగాను. కానీ నువ్వు నా చేతిని గట్టిగా పట్టుకుని ఆపేశావు— చెవిటి రాత్రి నా ఆశల్ని నిరాకరించింది. దాని ధనాగారంలో నాకివ్వడానికేం లేకపోయింది. నేనెంతో ధన్యుణ్ణి—ఇంకా ఇంకా ఇంకా యిమ్మని అడుగుతో, చేతులెత్తి మళ్ళీ మళ్ళీ నీ ద్వారం ముందు నించున్నాను. ఒకప్పుడు కొంచెంగా ఒకప్పుడు అమితంగానూ ఇస్తూనే వున్నావు నువ్వు ఇంకా ఏమిస్తావోనని అంతులేని ఆశ నా హృదయాన్ని రాసుకుంది

ఇవి "ఫలసేకరణ"లో కొన్ని మచ్చు తునకలు.

విశ్వకవి రవీంద్రుని "ఫ్రూట్‌గాదరింగ్"కి ఈ "ఫలసేకరణ" తెలుగు. ఇందులో వోయీ ఇటుల చేయుము, అటుల చేయకుము అని శాసిస్తున్నట్టు గాక, తానే (రచయిత) ముక్తికోసం, భగవంతునికోసం ఆరాటపడుతున్నట్టుంది. చిన్నచిన్నవిగావున్న ఎనభై ఆరు విభాగాలలో చక్కనినీతి కథలున్నాయి. మనస్సును పట్టుకునే మాటలు చాలా వున్నాయి (గర్భం నుంచి విడివడ్డపుడే శిశువుకు మాతృ దర్శనమవుతుంది).

ఇవి గద్యరూపంలో గాక, పద్యరూపంలో వుంటే మనస్సుకు నచ్చిన విభాగాలు వాటంతటవే చదువరికి కంఠతా వచ్చేలా వుండేవి.

కాని ఇది "ఫ్రూట్‌గాదరింగ్"కి తెలుగు.

— భూపతి

పైరుగాలి కథల సంపుటి

రచన శ్రీ కలువకొలను సదానంద క్రౌన్ క్వైజు 114 పేజీలు. వెల రూ 2—25 ప్రతులకు · విశ్వప్రభ ప్రచురణలు, పాకాల, చిత్తూరు జిల్లా

ఇది పది చిన్నచిన్న భావాల సంపుటి. వీటినే కథలన్నారు, రచయిత లోగడ పత్రికలలో ప్రచురితమయిన ఈ కథలు ఇలా పుస్తకరూపంలో రావటం హర్షనీయం

రాముడ్ని ప్రేమించానని రాధ వెల్లడించడం— పైరుగాలి కథ రాధకు పైరుగాలి అంటే ఇష్టం కావటమే ఈ కథకీ పైరుగాలి పేరుకీ సంబంధం. ఎర్లెలో కుళ్ళు ఏకరు పెట్టి చివాట్లు తింటాడు—నిజలింగప్ప (ఉన్న మాట). కోడెదూడ మీది మమకారంతో పెళ్ళాన్ని దండిస్తాడు లక్ష్మయ్య— (పిల్లనగ్రోవి) అప్పు చేస్తే వచ్చే ముప్పు గ్రహించి కూడా అప్పులు చేస్తాడు సన్యాసిరావు 'అప్పిచ్చువాడు'లో

ఈ సంపుటిలో కథల దారి కథలదీ, శీర్షికల దారి శీర్షికలదీగా వుంది కావ్యధోరణిలో ఏ పేజీలో చూసినా ఏదో ఒక వర్ణన పాఠకులకు విసుగెత్తిస్తుంది.

'సూత్రధారి', 'చక్రం' కథల్లో మానవ మనస్తత్వాలు చక్కగా చిత్రింపబడ్డాయి. మొత్తం మీద ఈ కథలను కుదించి, మెరుగు పెట్టవలసిన అవసరం ఎంతయినా వుంది.

— శివకుమారి

స్వీకారం

రాంచీ ఆంధ్రసమితి 'ఆంధ్రవాణి' అనే సావనీర్‌ను ప్రచురించారు. ఇందులో సంస్థ కార్యకలాపాలు, కథలు, వ్యాసాలు వున్నాయి.


* * *

1968 అక్టోబరు 12, 13, 14 తేదీల్లో జరిగిన చిత్తూరుజిల్లా రచయితల మహాసభల విశేషాలను ఒక ప్రత్యేక సంచికగా వెలువరించారు. చక్కని ముఖ చిత్రంతో వెలువడిన ఈ సంచికలో విలువైన వ్యాసాలు ఉన్నాయి. వెల మూడు రూపాయిలు. ●

గ మ ని క

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ కింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

Editea, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


తప్పక చూడండి
A.S.R ఆంజనేయులు సమర్పించు
మాధవీ పిక్చర్స్
LAKSHMI
కథ,స్క్రీన్‌ప్లే,దర్శకత్వం: K.S ప్రకాశ రావు
నిర్మాతలు: J.సుబ్బారావు_G.రాజేంద్ర ప్రసాద్
ఆంధ్ర: లక్ష్మీ
సీడెడ్: జయలక్ష్మి++నైజాం: వాణీ++మైసూర్: సుధా